ఈనాడు
పశ్చిమ గోదావరి
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు



భీమవరం: ఈసీసీ కప్ - 2017 క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నాగనరసింహారావు, వేదికపై సాయిరాజు (తిరుమల విద్యా సంస్థలు), బ్రహ్మాజీ (నారాయణ విద్యా సంస్థలు), కేజీఆర్ఎల్ కళాశాల కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, కార్యదర్శి మెంటే మనోహర్, ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, శ్రీనివాసవర్మ (తిరుమల విద్యా సంస్థలు), వైస్ ప్రిన్సిపల్ మెంటే త్రినాథ్ (ఎడమ నుంచి కుడికి) - IIలో



8న ముఖ్యమంత్రి పర్యటన ఖరారు

పోలవరం ప్రాజెక్టు, తాళ్లపూడిలకు రాక

16లో

నేడు జిల్లాకు రానున్న మంత్రి లోకేష్

పాలకొల్లు, నరసాపురంలలో పర్యటన





అరకొర పనులతో రూపుమారిన జిన్నూరు కాలువ

గడిచిన పదేళ్లలో ఇలా

నిర్ణయం : గోదావరి డెల్టా ఆధునికీకరణ
ఎప్పుడు : 2008లో
పనుల అంచనా : రూ. 1300 కోట్లు
ఒప్పంద అనంతరం విలువ : రూ. 1150 కోట్లు
ముఖ్య కంపెనీలు : ప్రొగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్స్, ఐవీఆర్‌సీఎల్
దక్కించుకున్న పనుల విలువ : రూ. 360 కోట్లు
గడువు : మూడేళ్లు
చెబుతున్న కారణం : సమయం ఇవ్వలేదని
ఫలితం : పనులు అసంపూర్తి

- బాధ్యులపై చర్యల్లేవు
- అడిగే నాథుడు లేరు
- గుత్తేదారులకు వంతపాట

దశాబ్దం గడిచినా.. దశ తిరగలేదు!

డెల్టా ఆధునికీకరణ... గడిచిన పదేళ్లుగా రైతులకు కంటిమీద కునుకు రానివ్వకుండా చేస్తున్న అంశం. దీనిని వివిధ ప్యాకేజీలుగా విడగొట్టి, సాగదీసి చివరకు కొందరి వ్యక్తుల మధ్య మాత్రమే ఉన్న పనులను విభజించి చిన్నవిగా చేసి ఎంతోకొంత వాటిని పూర్తిచేయడంలో సఫలం అయ్యారు. అంతకుముందు ఈ సాగదీతకు కారణమైన గుత్తేదారులపై మాత్రం ఎటువంటి చర్యలుగాని, ఇతర రికవరీలు గాని లేవు. దీనివల్ల రూ. 1300 కోట్ల పనులు దశాబ్దం గడిచినా గుత్తేదారులు మారుతున్నారు తప్పితే జరుగుతున్న దాఖలాలు లేవు. ఈ రబీ పూర్తయ్యాక పనులు వేగంగా చేస్తారనే ఆశలు కూడా అటకెక్కినట్లు కనిపిస్తోంది.

ఈనాడు, ఏలూరు

గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులకు మూడేళ్లు గడువుగా నిర్ణయించినా అనుకున్న మేర జరగలేదు. దాదాపు అయిదేళ్లు గడిచిపోగా దీనికి వీరు చెబుతున్న కారణం తమకు అనుకున్న సమయం ఇవ్వలేదని. దీంతో వీరికి 2012లో దీర్ఘవిరామం ఇచ్చారు. నరసాపురం కాలువ కింద ఏకంగా ఒక పంటను రైతులు త్యాగం చేశారు. ఈ సమయంలో పని వేగంగా జరుగుతుందని భావించినా (మిగతా 7లో)



వివరాలు వెల్లడిస్తున్న హోమియో వైద్యులు జగదీశ్వరరావు

జన్మభూమి సభల్లో హోమియో మందుల పంపిణీ

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: ఆయుష్షు శాఖ ఆధ్వర్యంలో జన్మభూమి సభల వద్ద ప్రజలకు హోమియో మందులు పంపిణీ చేస్తున్నామని ఏలూరు హోమియో ఆసుపత్రి సీనియర్ వైద్యాధికారి టీవీఆర్ఎస్ఎన్ జగదీశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ఆయుష్షు ఆర్‌డీడీ కె.ప్రసాదరావు ఆదేశాల మేరకు జిల్లాలో భీమవరం, లక్ష్మణేశ్వరం, తడికలపూడి, ఏలూరు, కొయ్యలగూడెం, అర్ధవరం గ్రామాల్లో హోమియో వైద్యులు జన్మభూమి సభల్లో మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. శీతాకాలంలో ఉత్పన్నమయ్యే శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు హోమియో మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కలగంపూడిలో రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు

యలమంచిలి, న్యూస్‌టుడే: సంక్రాంతిని పురస్కరించుకొని యలమంచిలి మండలం కలగంపూడిలో స్థానిక యువత ఆధ్వర్యంలో ఈనెల 11నుంచి 14వరకు రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచి పొత్తూరి బుచ్చిరాజు తెలిపారు. ముదునూరి సత్యనారాయణరాజు స్మారక పోటీల్లో జిల్లాతోపాటు కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి తలపడటానికి క్రీడాకారులు వస్తున్నట్లు వెల్లడించారు. లీగ్‌పద్ధతిలో జరిగే టోర్నీలో రూ.2 లక్షలు నగదు బహుమతులను ప్రకటించారు. ఉత్తమక్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తారన్నారు.



వివరాలువెల్లడిస్తున్న కమిటీసభ్యులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవీ – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవీ – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్‌డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్‌డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్‌డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్లకూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

(జీ తెలుగు) **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

(మా) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

(GEMINI) **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

(HBO) **ఉదయం:** 06-00 ది నెక్స్ట్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, మధ్యాహ్నం: 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు: గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రాములు కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు: ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు: ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

– న్యూస్‌టుడే, జీలుగుమిల్లి



ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీనివల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.
★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.
★ పొద్దుతిరుగుడులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.
★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.



పెండ్యాల ర్యాంపు నుంచి తరలిస్తున్న ఇసుక

మొదలైన ఇసుక దందా..!

❖ గత ఐదారేళ్ల నుంచి రాష్ట్రంలో ఇసుక కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇసుకను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. ❖ ఇసుక కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పుడు చూస్తూ ఉండటం సరికాదని ఇసుకను ఉచితంగా ఇచ్చేద్దామని, ఇసుకపై వచ్చే రూ.200 కోట్ల కోసం ఇంత హంగామా అవసరమా అంటూ ఇసుకను ఉచితంగా అందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు 2016 ఫిబ్రవరిలో ప్రకటించారు. కాని ఆ వ్యవస్థ ఇంతవరకు గాడిన పడలేదు. దీనికి కారణం గోదావరిలో ప్రభుత్వ పరంగా ర్యాంపుల్లో బాటల నిర్వహణ లేకపోవడమే. బాటల నిర్వహణ పేరుతో కొందరు అక్రమార్కులు తమ ఇష్టానుసారంగా వసూళ్లు చేస్తున్నారు.

నిడదవోలు, న్యూస్‌టుడే

సాధారణంగా గోదావరికి జూన్ నుంచి నవంబరు వరకు వరదనీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ సమయంలో గోదావరికి ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వెనుక పడవల ద్వారా మాత్రమే ఇసుక తీయడానికి అవకాశం ఉంటుంది. దిగువున ఇసుక తీసేందుకు అవకాశం లేదు. ఇంతవరకు కాటన్ బ్యారేజీ దిగువన గోదావరి లోని 14 ర్యాంపుల్లో ఇసుక తీయడానికి అవకాశం లేకపోయింది. ప్రస్తుతం గోదావరికి వచ్చి చేరుతున్న వరదనీరు గత నెల మొదటి వారం నుంచి పూర్తిగా నిలిచిపోయింది. దీంతో అక్రమార్కుల కన్ను తిరిగి గోదావరి ఇసుకపైకి మళ్లింది. ఉచితం అనే పదాన్ని అడ్డం పెట్టుకుని కొందరు ర్యాంపుల్లో బాటలు ఏర్పాటుచేసి అక్రమంగా వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో అనేక ర్యాంపులు నడుస్తున్నాయి. పందలపర్రు, పెండ్యాల, ఖండవల్లి తదితర ప్రాంతాల్లో గోదావరి పొడవునా ర్యాంపుల నిర్వహణ జరుగుతుంది. అయినా ప్రజలకు మాత్రం ఇసుక ఇబ్బందులు తప్పడం లేదు.

గతంలో ధరల నిర్ణయం

ఇసుకను ప్రజలకు సక్రమంగా అందిచాలనే లక్ష్యంతో అప్పట్లోనే ప్రభుత్వం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసింది. డీఎస్పీలు కూడా ఈ బాధ్యతలను నిర్వహించాలని అప్పట్లో సీఎం సూచించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆనాటి నుంచి ఈనాటి వరకు ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోయారు. అప్పట్లో ఇసుక తవ్వకాలకు సంబంధించి అధికంగా వసూళ్లు చేయడంతో అధికారులు ధరలను నిర్ణయించారు. ర్యాంపులను నిర్వహిస్తూ, బాటలు వేస్తూ ప్రజలకు ఇసుకను అందించేందుకు ర్యాంపుల వద్ద ప్రొక్లయిన్‌లతో లోడు చేస్తే యూనిట్‌కు రూ.80, మనుషుల ద్వారా ఎగుమతులు చేస్తే యూనిట్‌కు రూ.175 మాత్రమే వసూలు చేయాలని నిర్ణయించారు. అది కూడా చాలా కాలం పాటు అమలు కాలేదు. అదే సమయంలో పలువురిపై కేసులు కూడా నమోదు చేశారు. అయినా చివరకు అతి కష్టం మీదు ఆ ధరలకు అక్కడక్కడ మాత్రమే ఇసుక అందింది. అనంతరం గోదావరికి వరదలు రావడం, వివిధ ర్యాంపుల్లో ఉచిత ఇసుక సరఫరాలో ఇబ్బందులు ఎదురవడంతో బ్యారేజీ దిగువన ఇసుక తవ్వకాలు నిలిచిపోయాయి. గోదావరికి వరద నీరు నిలిచిపోవడంతో ఇంతవరకు నిద్రించిన అక్రమార్కులు ఒక్కసారిగా మళ్లీ తెరపైకి వచ్చారు. పలు ర్యాంపులను తమ ఆధీనంలోకి తీసుకుని బాటలు ఏర్పాటు చేసి తమ ఇష్టానుసారం వసూలు ప్రారంభించారు.

యూనిట్‌కు రూ.400 నుంచి రూ.500 మధ్య వసూళ్లు

ప్రస్తుతం చాలా వరకు ర్యాంపుల్లో మనుషులే ఎగుమతులు చేస్తున్నారు. మనుషులు ఎగుమతి చేస్తే బాటల నిర్వహణ, యూనిట్ ఇసుకకు రూ.175 మాత్రమే తీసుకోవాలి. అటువంటిది బాటల నిర్వహణ, ఎగుమతుల పేరిట యూనిట్ ఇసుకకు రూ.400 నుంచి రూ.500 మధ్య వసూలు చేస్తున్నారు. అంటే యూనిట్‌కు సుమారు రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. నిడదవోలు వంటి పట్టణానికి రెండు యూనిట్ల ఇసుక లారీ రావాలంటే రూ.2700 నుంచి రూ.3000 వరకు అవుతుంది. తణుకు, తాడేపల్లిగూడెం వంటి పట్టణాలకు రూ.5వేల వరకు అవుతుంది. గతంలో గుత్తేదారులు ఉన్న సమయంలో కూడా ఇదే ధరకు ఇసుక వచ్చేదని, ఇక ఇసుక ఉచితం ఎందుకంటూ పలువురు పెదవి విరుస్తున్నారు. ఇంతవరకు బ్యారేజీ ఎగువున పడవల ద్వారా ఇసుక తీసి విక్రయాలు చేసినా ప్రజలకు పూర్తిస్థాయిలో అందని పరిస్థితి. అదే బ్యారేజీ దిగువన ఉన్న ర్యాంపుల నుంచి అయితే ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి ఇసుకను సరఫరా చేస్తుంటారు. ప్రస్తుతం ఈ ర్యాంపుల ద్వారా సరఫరా జరగడంతో ఇసుక కోసం బారులు తీరుతున్నారు. ఈ అవకాశాన్ని వారు ఆసరాగా చేసుకుని అధికంగా వసూళ్లు చేస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.

పడవలపై రవాణా

గోదావరికి వరదనీరు ఉన్న సమయంలో పడవల ద్వారా ఇసుక రవాణా చేసేవారు. ఆసమయంలో కూడా తమ ఇష్టానుసారం వసూళ్లు చేసేవారు. దీనిపై ప్రభుత్వం అప్పట్లో యూనిట్ ధరను రూ.750 నిర్ణయించింది. అయితే అది కూడా చాలదన్నట్లు యూనిట్ ఇసుకను రూ.1500 నుంచి రూ.1600 వరకు కూడా విక్రయించారు. ఆ సమయాల్లో అధిక ధరలకు విక్రయించిన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. మళ్లీ ర్యాంపుల ద్వారా ఇసుక రవాణా ప్రారంభం కావడంతో పడవల ద్వారా విక్రయాలు తగ్గుతాయి.





గోదావరిలో ఏర్పాటు చేసిన బాటలు

మంత్రి లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు

పాలకొల్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం జిల్లాకు రానున్నారు. ఆయన పాలకొల్లు మండలం పాలకొల్లు రూరల్ గ్రామ యాళ్ళవానిగరువు ప్రాంతంలో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పోడూరు, యలమంచిలి మండలాలతోపాటు నరసాపురంలో జరిగే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరవుతారు. ఆయన రాకను పురస్కరించుకుని పాలకొల్లు, నరసాపురం ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పాలకొల్లులో పలు కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టనున్నారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమ సభ నిర్వహించేందుకు విద్యుత్తు కార్యాలయ సమీపంలో ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. ఆయా పనులను పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు శాసనమండలి సభ్యుడు అంగర రామమోహన్, జేసీ కోటేశ్వరరావు, నరసాపురం సబ్‌కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీతో కలిసి పర్యవేక్షించారు. వేదిక ప్రాంతంలో నియోజకవర్గంలో 28 గ్రామాలకు పంచాయతీ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న శాసనసభ్యుడు రామానాయుడు, ఎమ్మెల్సీ రామమోహన్, జేసీ కోటేశ్వరరావు, సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ తదితరులు

సచివాలయ భవన నిర్మాణాలకు మంత్రి లోకేష్ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుంది. రైతురథానికి సంబంధించిన ట్రాక్టర్లు, 80 పవర్ టిల్లర్లు, రెండు చిన్న ట్రాక్టర్లు రైతులకు అందజేయనున్నారు. గ్రామానికి చెందిన అర్హులైన పేద, మధ్య తరగతి వర్గాలకు కొత్త పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు జిన్నూరు చేరుకునే మంత్రికి శాసనసభ్యుడు రామానాయుడు, శాసనమండలి సభ్యుడు రామమోహన్‌లు ఘనస్వాగతం పలుకుతారు. అక్కడే నూతన పంచాయతీ భవణాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అక్కడ నుంచి తెదేపా శ్రేణులతో సైకిల్ ప్రదర్శనగా పాలకొల్లు గాంధీబొమ్మలకూడలికి చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. అనంతరం ప్రదర్శనగా అడవిపాలెం గ్రామానికి చేరుకుంటారు. అక్కడ రెండేడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు. అక్కడ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి అనంతరం శిరగాలపల్లి, కట్టుపాలెం గ్రామాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. చివరిగా పాలకొల్లు రూరల్ ప్రాంత జన్మభూమి సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడతారు. ఇక్కడ నుంచి నరసాపురం వెళ్లి అక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఏర్పాట్ల పనుల్లో పాలకొల్లు తహశీల్దార్ దాసి రాజు, ఎంపీడీవో అడబాల వెంకట అప్పారావు, సర్పంచి దొడ్డా శేషారత్నం, శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు ఎల్.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారిణి సుజాత, పాలకొల్లు పట్టణ, గ్రామీణ సీఐలు కృష్ణకుమార్, రజనీకుమార్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయశాఖ, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది నిమగ్నమయ్యారు.

ప్రత్యేక వంటకాలు..

మంత్రి నారా లోకేష్‌కు మధ్యాహ్న భోజనంలో గోదావరి వంటకాల రుచులను చూపించేలా మెనూ సిద్ధమైంది. ముఖ్యంగా ప్రత్యేక పూతరేకు, బొబ్బట్టు, జున్నుతోపాటు గోదావరి చేపలైన రామలు, పీతలు, కట్టిపరిగె, పండుగప్ప, మెత్తళ్లు, రొయ్య వేపుడు, చింతకాయ రొయ్య, నాటుకోడి, మాంసం తదితర కూరలతోపాటు శాఖాహార వంటలను సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేకంగా బిర్యానీని తయారు చేయిస్తున్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి



ఎంబీటీఎస్ కాలమానిని, దైనందినిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సూర్యారావు తదితరులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు తగిన కృషిచేయాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు చెప్పారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని 'మూల్‌నివాసి బహుజన ఉపాధ్యాయుల సంఘం' (ఎంబీటీఎస్) ఆధ్వర్యంలో మహిళా సదస్సు ఏలూరులో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను అన్నివిధాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఎంబీటీఎస్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎం.ఆనందరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు డీఏ బకాయిలను వెంటనే విడుదలచేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సాల్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పదోన్నతుల ఉత్తర్వుల్లో ఆడిక్వసీ అనే పదాన్ని తొలగించాలన్నారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర గురించి ఘంటసాల వెంకటలక్ష్మి వివరించారు. ఎంబీటీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక కాలమానిని, దైనందినిని ఎమ్మెల్సీ సూర్యారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంబీటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మనోజ్‌కుమార్, జి.వెంకటేశ్వరరావు, నాయకులు ఆర్.విజయకుమార్, కేల్ ప్రభాకర్, ఎం.సంతోష్‌కుమార్, వి.ధనకాంత తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు

ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ కేసులు

పెదవేగి న్యూస్‌టుడే: పెదవేగిమండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోళ్ల కుకత్తులు కట్టే ఇద్దరు వ్యక్తులపై ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పెదవేగి ఎస్సై కాంతిప్రియ తెలిపారు. మండలంలో ఎక్కడా కోడి పందేలు జరిగినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

రాట్నాలమ్మ ఆలయానికి రూ.25,116 విరాళం

పెదవేగి,న్యూస్‌టుడే: రాట్నాలమ్మ ఆలయ పునర్నిర్మాణానికి ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాల కరస్పాండెంట్ ఉప్పలపాటి శ్రీరామ్‌ప్రసాద్ అనుపమ దంపతులు, వారి కుమారుడు వరుణ్‌గోపాల్ రూ 25,116 విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ ఛైర్మన్ రాయల భాస్కరరావు, ఈవో అరుణ్‌కుమార్‌ల చేతుల మీదుగా అమ్మవారి సన్నిధిలో అందచేశారు.


వైద్యశిబిరంలో మందులు అందిస్తున్న ఏలూరు డీఎస్పీ పి.భాస్కరరావు

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తూరు (పెదపాడు), న్యూస్‌టుడే: దాతలు ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు ట్రాఫిక్ డీఎస్పీ పి. భాస్కరరావు అన్నారు. పెదపాడు మండలం కొత్తూరులో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముదుగురు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విజయవాడకు చెందిన కామినేని హాస్పటల్ వైద్యుడు డాక్టర్ ఎం. ఎస్. ఎన్. పవన్‌కుమార్ 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగామందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడిమి గోవిందరావు, రవిశంకర్, కామినేని హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే

కొత్తూరు: ఎన్. ఎస్. ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా ఏలూరులోని శ్రీచలపతి డిగ్రి, పీజీ కళాశాల విద్యార్థులు కొత్తూరులో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నత పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. ఈ నెల 4వ తేదీ నుంచి 10 తేదీ వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సమన్వయకర్తలు శిరిచంద్, రంజిత్‌కుమార్, రాఘవ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి ముదుగురు సూర్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వసంతవాడ: గ్రామంలో కోడిపందేలు, జూదం నిర్వహించరాదని పెదపాడు ఎస్సై కె. రామకృష్ణ తెలిపారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పోలుపర్తి విజయలక్ష్మి, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే

★ శ్రీపర్రులో ఆర్టీసీ బస్సులు నిలుపుదల చేయకపోవటంతో ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు నిలుపుదల చేయాలని కోరుతున్నారు.

★ ప్రత్తికోళ్లలంకలో దోమలు నివారణ బెడద అధికంగా ఉందని, దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు 10 గ్రామాల్లో జన్మభూమి-మాఊరు

పెదవేగి, న్యూస్‌టుడే: నేడు పెదవేగి మండలం కె. కన్నాపురం, తాళ్లగోకవరం, వేగివాడ, చక్రాయగూడెం, ముండూరు, కొప్పులవారిగూడెం, రామశింగవరం, కూచింపూడి, న్యాయంపల్లి, పెదవేగి గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బక్కయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొంటారని ఆయన తెలిపారు.

అన్నదాతల ఆశలు.. అడియాసలు

న్యూస్‌టుడే - ఏలూరు గ్రామీణ

ఈ ఏడాది కూడా అపరాల సాగులో రైతుల ఆశలు అడియాసలు అవుతున్నాయి. పెసర, మినుమ పంట మొక్కలను గొర్రెలకు మేతగా వదిలేస్తున్నారు. గత ఏడాది పెసర, మినుము పంటకు తెగుళ్లుసోకి రైతులు నష్టపోయారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. కనీసం విత్తనాలు ఖర్చుకూడా వచ్చే పరిస్థితి కానరావటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు అపరాలకు గిట్టుబాటు ధర కూడా లభ్యం కాకపోవటంతో క్రమేణా అపరాల సాగు పట్ల రైతులకు ఆసక్తి సన్నగిల్లుతోంది.

గొర్రెలకు మేతగా పెసర, మినుము పంట


పెసర, మినుము పొలాల్లో మేతమేస్తున్న గొర్రెలు

దెందులూరు నియోజకవర్గం పరిధిలోని పెదపాడు, ఏలూరు మండలాల్లో ఖరీఫ్ అనంతరం రబీలో సుమారు 25 వేల ఎకరాల్లో పెసర, మినుము పంట సాగు చేస్తున్నారు. ఎకరాకు 12 నుంచి 16 కిలోలు వరకు విత్తనాలు చల్లారు. విత్తనాలకు రూ. 1000లు వరకు ఖర్చు చేశారు. పంట ప్రస్తుతం మొక్కదశలో ఉంది. విత్తనాలు సరిగా మొలకెత్తక, మొలకెత్తిన మొక్కలు ఏపుగా పెరగపోవటంతో రైతులు మినుము, పెసర పంటను గొర్రెలకు మేతగా అమ్ముతున్నారు. గత ఏడాది పెసర, మినుము పంటకు తలమావుడు తెగులు సోకి జిల్లాలోని పెదపాడు, ఏలూరు, ద్వారాకాతిరుమల, ఉంగుటూరు మండలాల్లో 5,801. 232 హెక్టార్లలో అపరాల పంటకు నష్టం వాటిల్లింది. నష్టపోయిన 7081 మంది రైతులకు రూ. 5,80,12,320లను ప్రభుత్వం నష్టపరిహారంగా మంజూరు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎకరాకు రూ. 4వేలు చొప్పున ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది నష్టపరిహారం కూడా నేటికి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమకాని పరిస్థితి. ఈ ఏడాది కూడా ఇప్పుడిప్పుడే కొంత మంది రైతులు పంటలను గొర్రెలకు మేతగా అమ్ముతున్నారు. ఎకరం రూ. వెయ్యి నుంచి రూ2 వేలు వరకు పొలంలోని మొక్కలను బటి అమ్ముతున్నారు. జాలిపూడి, బాబుఖాన్‌గూడెంలోని కొంత మంది రైతులు తమ పొలాల్లో ఇప్పటికే గొర్రెల మందలను నిల్వ ఉంచుతున్నారు. పెదవేగి మండలాల్లోని మెట్టప్రాంతాల నుంచి గొర్రెల మందల కాపరులు ఈ ప్రాంతాలకు తోలుకొచ్చి పొలాల్లోనే మకాం వేస్తున్నారు. ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడులు అంతంత మాత్రంగా రావటంతో అపరాల సాగుపై ఆశలు పెట్టుకున్నారు. కౌలురైతులు మొదటి పంట ఖర్చులకు పోయినా రెండో పంట అపరాలసాగులో కొద్దో గొప్పో మిగులుతుందని ఆశతో ఉన్నారు. కానీ వారి ఆశలు అడియాశలు కానున్నాయి. రెండో పంటలో వరిసాగుకు గోదావరి జలాలను సరఫరా చేసినట్లయితే కొంతవరకు బాగుండేదని రైతులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా: ప్రభాకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పోతునూరు, దోసపాడు, కొవ్వలి, సోమవరప్పాడు, గోపన్నపాలెం, సానిగూడెం, గంగన్నగూడెం, గాలాయగూడెం (దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం పోతునూరు, దోసపాడు, కొవ్వలి, సోమవరప్పాడు, గోపన్నపాలెం, సానిగూడెం, గంగన్నగూడెం, గాలాయగూడెం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతునూరు గొప్ప చరిత్ర కలిగిన గ్రామం. అందుకు తగ్గట్లు ఇక్కడ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చానన్నారు. మాటలు చెప్పి గారడి చేసే ప్రభుత్వం కాదన్నారు. గ్రామాల్లో బెల్టు దుకాణాలుంటే చర్యలు తప్పవన్నారు. జన్మభూమి ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా గ్రామాల్లో స్థానిక సమస్యలపై ప్రజలు నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. సోమవరప్పాడులో డిజిటల్ తరగతి గదిని ప్రారంభించారు. సానిగూడెంలో బస్‌షెల్టరును ప్రారంభించారు. గోపన్నపాలెంలో బోరు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారి, ఏఎంసీ ఛైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం కృషి

మల్కాపురం (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: పేదప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. మల్కాపురంలో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు పింఛన్లు, ఇళ్లస్థలాలు, గృహాలు మంజూరు చేస్తామని చెప్పారు. కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తొలుత ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరు హైమావతి, జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, ఎంపీడీవో మురళీగంగాధర్, తహశీల్దార్ చంద్రశేఖర్, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అప్పనవీడు మసీదులో మత పెద్దలతో మాట్లాడుతున్న ఏలూరు గ్రామీణ సీఐ వెంకటేశ్వరరావు

జూద గృహాలు నిర్వహిస్తే చర్యలు

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా వీటిని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు గ్రామీణ సీఐ కె. వెంకటేశ్వరరావు హెచ్చరించారు. పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అప్పనవీడులో మాట్లాడుతూ ఇప్పటికే పలు గ్రామాల్లో పలువురిని బైండోవర్ చేసుకున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లోని అన్ని మతాలకు చెందిన పెద్దలకు పందేల వల్ల కలిగే అనర్థాలను వివరించి ప్రజలందరికీ తెలియ జేయాలని కోరారు. కార్యక్రమంలో పెదపాడు ఎస్సై కె. రామకృష్ణ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైకాపా దెందులూరు సమన్వయకర్తగా అబ్బయ్యచౌదరి

పెదవేగి, న్యూస్‌టుడే: దెందులూరు నియోజకవర్గం వైకాపా సమన్వయకర్తగా కొఠారు అబ్బయ్య చౌదరి నియమితులయ్యారు. ఇప్పటి వరకూ సమన్వయకర్తగా ఉన్న కొఠారు రామచంద్రరావు అదనపు సమన్వయకర్తగా కొనసాగనున్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఆయనకు లిఖితపూర్వకంగా సమాచారం అందింది. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దెందులూరు నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగురవేస్తామన్నారు. జగన్ ను ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యకర్తలందరికీ అండగా ఉంటానని, నియోజకవర్గంలో ఉన్న ప్రతీఒక్కరినీ కలుపుకొని వైకాపా బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు.


వైఎస్ జగన్‌తో అబ్బయ్య చౌదరి

నిత్య సహాయమాత టవర్ నిర్మాణం

దోసపాడు (దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు మండలం దోసపాడులో నిత్య సహాయమాత టవర్ నిర్మాణ పనులు చేస్తున్నారు. గ్రామంలో గతంలో ఒక టవర్ నిర్మాణం పూర్తి చేయగా ప్రస్తుతం దానిపై రెండోది కడుతున్నారు. దీనికి మెట్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. గ్రామస్థులు విరాళాలు సేకరించి పనులు చేస్తున్నారు. వచ్చే నెలలో జరిగే వార్షికోత్సవాలకు దీనిని సిద్ధం చేయనున్నట్లు సంఘస్తులు తెలిపారు.


టవర్‌కు మెట్లు కడుతున్న తాపీ పనివారు

సినిమా

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మి విమ్యాక్స్2	ఇన్సీడియస్
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	అడ్వెంచర్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	మరణ శాసనం

పరశురామ అవతారంలో శ్రీవాసు దేవ దర్శనం

పవర్‌పేట, అగ్రహారం, ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పవరుపటేలోని శ్రీవాసుదేవస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా స్వామివారిని పరశురామ అవతారంలో అలంకరించారు. తిరుప్పావై, విష్ణుసహస్రనామ పారాయణలు చేశారు. గోదాదేవికి కుంకుమపూజలు చేశారు. ★ అగ్రహారంలోని జనార్దనస్వామి ఆలయంలో స్వామివారిని శ్రీరామావతారంలో అలంకరించారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906





కొవ్వూరి లక్ష్మీ శిరీష
వట్లూరు, పెదపాడు మండలం

ఆత్మగౌరవ దీక్షకు ఆటంకం

- శతశాతం మరుగుదొడ్లు లేకపోవడమే కారణం
- పట్టించుకోని అధికారులు, పాలకులు

న్యూస్‌టుడే - పెదపాడు

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆత్మగౌరవ దీక్షలు దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అమలవ్వడం లేదు. కలెక్టర్ ఆదేశాలను అధికారులు ఖాతరుచేయడం లేదు. ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాలపై కన్నెత్తి చూడటం లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగైదు రోజులు రెండు మూడు గ్రామాల్లో నామమాత్రంగా అధికారులు నిర్వహించారు. అధికారుల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉంది వారి వ్యవహారశైలి ఉంటోంది. అధికారులు తాము బాధ్యత వహించే గ్రామాల్లో ఆత్మగౌరవ దీక్షలో పాల్గొన్న దాఖలాలు లేవు.



గుడిపాడులో నిర్వహించిన ఆత్మగౌరవ దీక్ష (దాచినచిత్రం)

పెదపాడు మండలంలో కేవలం గుడిపాడు, కొత్తూరు గ్రామాల్లో నిర్వహించి మమ అన్పించారు. మండల కేంద్రంలో జరిగిన దాఖలాలు లేవు. మండలస్థాయి అధికారులు అందరూ ఉన్నా ఎవ్వరూ పాల్గొనక పోవడం గమనార్హం. సోమవారం సంతకాల సేకరణ జరగాల్సి ఉన్నా జరుగలేదు. దీంతో ఆత్మగౌరవదీక్ష లక్ష్యానికి ఆమడదూరంలో మిగిలిపోయింది. మండలంలోని ఆత్మగౌరవ దీక్షల నిర్వహణకు దిశానిర్దేశం చేసే అధికారి లేకపోవడంతో నీరుగారిపోతోంది. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగక పోవడంతో అనుకున్న లక్ష్యాలు నేరవేరడం లేదు. గ్రామాల్లో పర్యటించి మరుగుదొడ్లు పూర్తిచేసే బాధ్యతను ఏ అధికారి తీసుకోకపోవడంతో ప్రతి గ్రామంలోనూ ఆత్మగౌరవానికి భంగం వాటిల్లుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ప్రకటించడానికి ఇంకా ఎంత కాలం పడుతుందోనని మండలవాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదంను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శులు అందరికీ తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు. నూరుశాతం మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తికాకపోవడంతో అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదన్నారు. పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ చేయూత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేద బ్రాహ్మణులకు ప్రభుత్వం తగిన చేయూతనందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏపీ బ్రాహ్మణ సహకార పరపతి సమాఖ్య ద్వారా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలువురు పేద బ్రాహ్మణులకు రూ.2 లక్షల విలువైన రుణాలను ఏలూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సమాఖ్య సంచాలకుడు ఎంబీఎస్ శర్మ మాట్లాడుతూ ఏపీ బ్రాహ్మణ సహకార పరపతి సమాఖ్య ద్వారా వశిష్ఠ, అరుంధతి తదితర పథకాల కింద పేద బ్రాహ్మణ బృందాలకు వివిధ యూనిట్ల స్థాపన నిమిత్తం రుణాలను మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. సమాఖ్య గవర్నింగ్ బాడీ సభ్యులు బీవీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, జి.వెంకట్రామయ్య, ఆర్.శ్రీకాంత్, విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వలిలో స్వచ్ఛభారత్ ప్రదర్శన

కొవ్వలి (దెందులూరు) న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛభారత్ అమలులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని డీఈవో రేణుక అన్నారు. దెందులూరు మండలం కొవ్వలి ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ప్రదర్శన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇళ్లలో దీనిని పాటిస్తే గ్రామంలో సగం వరకు స్వచ్ఛభారత్ అమలు జరుగుతుందన్నారు. అదే విధంగా మొక్కలు పెంచడానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ఉండాలి

పెదపాడు, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ పెదపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు మానవహారం నిర్వహించారు. పెదపాడు ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి బళ్లరేవు తూము కూడలి వరకు నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి బహిరంగ మలవిసర్జనవల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. మరుగుదొడ్లు వినియోగించాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పెదపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రోజలిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మానవ హారం నిర్వహించిన ఉన్నత పాఠశాల విద్యార్థులు

దివ్యాంగుల హక్కులను కాపాడాలి

పెదపాడు, న్యూస్‌టుడే: దివ్యాంగుల హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడాలని బహుజన హక్కుల పోరాట సంఘ్ జిల్లా అధ్యక్షుడు మత్తే బాబి అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి సేవా సంఘం పెదపాడు మండల శాఖ సమావేశం గురువారం జరిగింది. పెదపాడు మండలశాఖ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. దివ్యాంగుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పుడు ఇస్తున్న పింఛన్‌ను రూ.3 వేలుకు పెంచాలని కోరారు. దివ్యాంగుల రోస్టర్ పాయింట్లను 10 లోపునకు కుదించి వారిని ఆదుకోవాలని కోరారు. సమావేశంలో ఆర్.శాంతకుమారి, ఎం.జయబాబు, బడుగు నాని, నక్కా రాము, బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతున్న మత్తే బాబి

ఏలూరులో...

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: దివ్యాంగులను ప్రతిఒక్కరూ ఆదరించాలని సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు డాక్టర్ ఎన్‌వీవీఎస్ ప్రసాద్ చెప్పారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో లూయిబ్రెయిలీ జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా, వారిని అక్కున చేర్చుకోవాలని అన్నారు.

శేషాకార ఘాట్ రోడ్డుకు మహర్దశ

ఇరువైపులా ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు చర్యలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారు కొలువైన కొండపై శేషాకారంలో నిర్మించిన ఘాట్ రోడ్డును అభివృద్ధి చేయడానికి దేవస్థానం ముందడుగు వేసింది. ఇందుకు దేవస్థానం అధికారులు పనులు చేపట్టారు. శేషాచలం అందాలు భక్తులకు కనువిందు చేసేలా నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనం నుంచి దొరసానిపాడు వరకు రూ.3.80 కోట్లతో ఘాట్ రోడ్డును నిర్మించారు. చినవేంకన్నను దర్శించుకున్న భక్తులు శేషాచలంపై నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనంలో స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించి అనంతరం గోశాలను సందర్శిస్తారు. అక్కడి నుంచి శివాలయానికి చేరుకుని శ్రీభ్రమరాంబమల్లేశ్వర స్వామిని దర్శించి ఈ ఘాట్ రోడ్డు గుండా దొరసానిపాడు మీదుగా ద్వారకాతిరుమల బస్టాండుకు చేరుకోవాలన్నది దేవస్థానం ముఖ్యోద్దేశం. జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ రహదారి గుండా ద్వారకాతిరుమల క్షేత్రానికి చేరుకుంటున్నారు. ఇలా వచ్చే భక్తులను ఎత్తైన కొండలు, పచ్చని పైర్లు, ఆహ్లాదకర వాతావరణం ఆకట్టుకుంటుంది. శ్రీవారి ఆలయానికి పలు ప్రాంతాల భక్తులు ఘాట్ రోడ్డు గుండా కాలినడకన వస్తుంటారు. ప్రస్తుతం రహదారి వెంట విద్యుత్తు దీపాలు లేకపోవడంతో చీకటి పడితే అంధకారం అలుముకుని రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయితే మందుబాబులు రోడ్డు పక్కనే కూర్చొని మద్యం తాగుతుంటారు. మహిళా భక్తులు భయపడుతూ క్షేత్రానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యలను అధిగమించడంతో పాటు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించేందుకు దేవస్థానం చర్యలు చేపట్టింది. రూ.22.5 లక్షలతో ఈ రహదారికి ఇరువైపులా స్తంభాలు పాతి ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేయడానికి పూనుకుంది. పనులు పూర్తయితే భక్తులు వెలుగులో ప్రయాణం చేసే ఆస్కారం ఉంటుంది. రోడ్డు పొడవునా మైక్‌లు ఏర్పాటుచేసి శ్రీవారి క్షేత్రంలోని వేద మంత్రోచ్చరణలు, శ్రీవారి భక్తి గీతాలు, గోవిందనామాలు వినిపించనున్నారు. ఇందుకు రోడ్డుకు ఇరువైపులా దేవస్థానం సిబ్బంది స్తంభాలు పాతడానికి గోతులు తీస్తున్నారు. పనులను ఎలక్ట్రికల్ డీఈ సూర్యనారాయణ పర్యవేక్షిస్తున్నారు.



శేషాకార ఘాట్ రోడ్డు

CLASSIFIEDS


AGRIBUSINESS

రొయ్యలు (ఓనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

మనీ ట్రాన్స్‌ఫర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.



BUSINESS OFFER

అద్భుత అవకాశం, ప్రముఖ న్యూట్రిషన్ కంపెనీలో మీ ఏరియానుంచే బిజినెస్ చేసుకుంటూ అధిక ఆదాయం పొందవచ్చు, అందరూ అర్హులే, చలపతిరావు ✆ 93470 63794.

★ **రూ.75,000/-లకే పేపర్** ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 91548 29851.

EDUCATION

M.B.A., M.A., M.Sc. (All Sub), B.Com., B.A., B.Sc. (All Sub), Diploma. B.Tech., M.Tech., M.Phil., Ph.D., D-Parmacy, Paramedical Courses. Blise, Mlise, Clise. Noble Institute of Education, Mangalavarapupeta, Rajahmundry. 0883-2436376, 80083 03655

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.


DISTANCE EDUCATION

ఆంధ్రా యూనివర్సిటీ (కరస్పాండెన్స్ కోర్స్): BA, B.Com, B.Sc. (MPC, MPCS), B.Sc. (BZC) కోర్సులకు అడ్మిషన్స్ జరుగుచున్నవి. డిగ్రీ రెగ్యులర్‌లో డిస్‌కంటిన్యూ అయినవారికి డైరెక్ట్ 3వ Year అడ్మిషన్. ప్రాక్టికల్ & ఎగ్జామ్ సెంటర్: శ్రీ సుగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణా. ✆ (08677) 233036, శ్రీ సుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA. ✆ (0866) 2491722, 92464 73036.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Sreams Eligible. ✆ 73964 94115, 91339 57644.

HEALTH CARE



PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

వృద్ధులను, పక్షవాతం, పేషెంట్లను మా Old Age Homeలో అనుభవం కలిగిన నర్సుల పర్యవేక్షణలో చేర్చుకొనబడును. మీ ఇంటివద్దకు కేర్ టేకర్స్‌ను పంపబడును. రాజమండ్రి, ✆ 83175 59228.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.



LAND FOR SALE

కృష్ణాజిల్లా నూజివీడు దగ్గర ముసునూరు గ్రామ పరిధిలో నల్ల చెరువుకు ఆనుకొని బోరు వసతి గల 6 ఎకరములు మాగాణి భూమి అమ్మకమునకు కలదు. ఎక॥రేటు 17 లక్షలు. ✆ 94906 36217.

PLOT FOR SALE

రాజమహేంద్రవరంలో అల్లూరిమా ఇన్‌ఫ్రా వారి నూతన DTCP వెంచర్ నేషనల్ హైవేకు దగ్గరలో GIET, నన్నయ యూనివర్శిటీకి అనుకుని Open Plots, 90% బ్యాంక్‌లోన్, దివాన్‌చెరువు నేషనల్ హైవేకు దగ్గరలో DTCP హౌసింగ్ ప్రాజెక్ట్‌లో అన్ని వసతులతో Independent & Duplex ఇల్లు (IT Returns లేకపోయినా Loan), ఫ్రీ విజిట్. సెల్: 84639 95599.

7 **లక్షలు** కలది 6.10 లక్షలు మాత్రమే. అమరావతి కొత్త రైల్వే లైన్‌కు 2 KM, ఔటర్‌కి 100 మీ, ఐకాన్ బ్రిడ్జికి 2 KMలో సొంత ఇంటి స్థలం. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

స్థలం అమ్మకం: నిడదవోలు గణేష్ చౌక్ సెంటర్, సిద్ధార్థ పిల్లల హాస్పటల్ దాటిన తరువాత వచ్చే X రోడ్ సెంటర్ రైట్ సైడ్ 350 చ॥గ॥ అమ్మకం. ✆ 96668 77231.

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/ మాత్రమే. సంప్ర: 99599 53069.

గ॥ 4,900/-కే పూర్తి డెవలప్‌మెంట్స్‌తో ఏలూరు సమీపంలో విమానాల తయారీ ఇండస్ట్రీ దగ్గర 60 ఎ॥ DTCP వెంచర్‌లో 70% బ్యాంక్‌లోన్‌తో 20-30 అ॥ ఎత్తుగల టేకు చెట్లతో ప్లాట్లు అమ్మకం. ✆ 99081 66858.

మంగళగిరి – హాయ్‌ల్యాండ్ & ఎలక్ట్రానిక్స్ సిటీకి 1 KM, NRI & Int. స్టేడియంకు 5 KM, రాజధానికి 2 KMలలో 70% లోన్‌తో CRDA Plots. ✆ 93948 92988, 88856 63889

BVRM Bypass బ్రిడ్జి ప్రక్కన 15 Cents అమ్మకమునకు కలదు. (3rd Bit, Canal Road) Cent 5 Lakhs. Ph: 89191 31607.

JOBS

WANTED 1. M.B.A.-HR, 2. M.B.A.-Marketing & Finance, 3. Hardware & Networking, 4. Web Developer, 5. Telecallers, only Freshers. Send to Email: resume.vmc@gmail.com Cont: 76749 99905, Rjy.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpin-fratech@yahoo.in.

A Reputed Company Dealing in Industrial Aircompressors Requires Resident Sales Engineers/ Executives. ✆ 98481 13083.

Medical Representatives for PCD Pharma Company. Qly: Degree, Male/ Female. Areas: Eluru, Bhimavaram, Tanuku. Cell: 96184 04808.

హైద్రాబాద్‌లో 5 స్టార్ హోటల్స్‌కి సర్వీస్ బాయ్స్, హెల్పర్స్, సె॥గార్డ్స్ కావలెను. జీతం: 13200-15000. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9550284808, 9885311366

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

7th to డిగ్రీ P/F అయి ఖాళీగా ఉన్న 39 మంది స్త్రీ/పు వెంటనే కావలెను. జీ: 10,000 + DA 4200+ రూం ఫ్రీ. 29 సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్స్, బుద్ధా పార్కు దగ్గర, ఏలూరు. 97001 86006.

రాజమండ్రి, ఏలూరు, కాకినాడలో HR GROUP All Home Needs Store & షోరూమ్‌లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ & గోడౌన్ ఇన్‌ఛార్జి, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. Q: 10th - డిగ్రీ, జీ: 9 -11,500, A: 22- 45y, . Send Your Resume Mail Id:hrgroups997@gmail.com. ✆ 94415 46479.

ప్రముఖ MNC కన్‌స్ట్రక్షన్ కం॥కై VJA, GNT, Hyd కొరకు సివిల్/ టెక్నికల్ స్టాఫ్ కా॥. Q: ITI, Dip., B.Tech. Exp/ ఫ్రెషర్స్. జీ: 14-18 వేలు. ✆ 9700487797.

సెంట్రల్ Govt ప్రాజెక్ట్స్ చేయుటకు ప్రాజెక్ట్స్‌హెడ్స్, మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + INC పాలకొల్లు పరిసరాలవారికి ప్రాధాన్యత ✆ 93937 37371.

చెన్నైలోని– ఆంధ్రాఫుడ్ డెలివరి స్టార్టప్‌లో పనిచేయుటకు మేనేజర్స్, హెల్పర్స్, డెలివరి బాయ్స్, బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు: 18-35, జీతం: 9000 - 12000/-. ఫ్రీ భోజనం + వసతి. ✆ 098401 66389, 099400 49814.

భీమవరం Jockey షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. Cont: 94944 15789.

రాజమండ్రి హోమ్‌కేర్ సర్వీస్. వృద్ధులకు, మంచాన ఉన్నవారికి సేవలు చేయుటకు 45 సం॥లోపు వర్కర్స్ (M/F) కావలెను. జీతం: 10,000 + వసతి + భోజనం. ✆ 90002 30525.

ఇంటి నుండే పనిచేయండి. డాటా ఎంట్రీ పని నెలవారీ చెల్లింపు. సంప్రదించండి: 9206437556.

S.V.R.M. ITI కాలేజ్, పెరవలి నందు R & AC ట్రేడ్‌ను బోధించుటకు ఇన్‌స్ట్రక్టర్స్ కావలెను. అర్హత: B.Tech మెకానికల్/ఎలక్ట్రికల్స్, డిప్లమో మెకానికల్/ఎలక్ట్రికల్స్. సెల్: 94922 14234, 94934 74927.

ప్రముఖ ప్లైఉడ్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీలకు సెక్యూరిటి గార్డ్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ M/F కావలెను. జీతం: రూ. 13 వేలు - 18 వేలు. రూమ్ + మీల్స్ ఫ్రీ. ✆ 91336 11487, 80968 01953.

Walk in Interview మీరు డిగ్రి లేదా బి.టెక్ చదివి నిరుద్యోగులుగా ఉన్నారా అయితే మీకే సదావకాశం. నెలకి 5000/- స్టయిఫండ్ మరియు పెట్రోల్ ఎలవెన్స్‌తో 2 నెలల పాటు రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ రంగంలో శిక్షణ ఇచ్చి మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి.. శని, సోమ సంప్ర: 90306 05449, 92485 15509.

కార్ డ్రైవర్, రెసిడెన్షియల్ వార్డెన్ (స్త్రీలు), హైస్కూల్ తెలుగు, లెక్కలు, ఇంగ్లీషు టీచర్లు కావలెను. శ్రీశ్రీ రెసిడెన్షియల్ స్కూల్, శ్రీరామ్ నగర్, ఏలూరు. ✆ 94412 34626, 98493 33017.

MARKETING/SALES

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Vizag Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర


★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.88 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.88 పై॥

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)


వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర 86 రిటైల్ ధర -108, చికెన్ విత్ స్కిన్ - 157, చికెన్ స్కిన్‌లెస్ - 178

బంగారం, వెండి ధరలు




10 గ్రాములు	4–1–18	5–1–18
22 క్యారెట్లు	రూ.28,095	రూ.28,235
24 క్యారెట్లు	రూ.30,050	రూ.30,190
వెండి కిలో	రూ.39,100	రూ.39,160

నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 1500
మోడల్ (సగటు)	రూ. 1300
కనిష్ఠం	రూ. 1000



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ. 100
బొచ్చె	– రూ. 106
మోసు	– రూ. 52
ఫంగస్	– రూ. 58
కొర్రమేను	– రూ. 350
పండుగప్ప	– రూ. 370
పీతలు	– రూ. 590

వనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ. 680
30 కౌంటు	– రూ. 420
40 కౌంటు	– రూ. 400
50 కౌంటు	– రూ. 340
60 కౌంటు	– రూ. 300
70 కౌంటు	– రూ. 270
80 కౌంటు	– రూ. 250
90 కౌంటు	– రూ. 230
100 కౌంటు	– రూ. 210

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	12,000
పాత కాయ చిన్నసైజు	6,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	11,000
కొత్త కాయ పెద్దసైజు	10,000
కొత్త కాయ చిన్నసైజు	6,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	9,000
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

శ్రీవారి సేవ

వసతి.. రూ.500: ఫిబ్రవరి 28 నుంచి మార్చి 31 వరకు ఖాళీలున్నాయి.
రూ.100: ఫిబ్రవరి 28 నుంచి మార్చి 31 వరకు ఖాళీలున్నాయి.
శ్రీనివాసం(రూ.200): ఫిబ్రవరి 28 నుంచి మార్చి 31 వరకు ఖాళీలున్నాయి.
రూ.300: (శీఘ్ర దర్శనం) జనవరి 21, 22, 29 నుంచి 30 వరకు, ఫిబ్రవరి 1 నుంచి 9 వరకు, 11 నుంచి 28 వరకు, మార్చి 2 నుంచి 12 వరకు, 14 నుంచి 17 వరకు, 19 నుంచి 31 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు
ఏలూరు: 08812-232073
ప్రతి మంగళవారం సెలవు
వెబ్‌సైట్: www.ttdsevaonline.com


మొగల్తూరు మండలం శేరేపాలెం వద్ద నాణ్యత లోపంతో ఊడిపోయిన జన్నూరుకాలువ రివిట్‌మెంటు

దశాబ్దం గడిచినా.. దశ తిరగలేదు!

(మొదటిపేజీ తరువాయి) గుత్తేదారులు ఎప్పటి మాదిరిగానే తాత్సారం చేశారు. ఫలితంగా ఇక్కడ కేవలం ఆ సమయంలో రూ. 200 కోట్లకు మించి పని చేయలేదు. కథ మళ్లీ మొదటికొచ్చింది.

వారిపై చర్యలెందుకు లేవు...

నిడదవోలు నుంచి ఏలూరు వరకూ ఉన్న ఏలూరు కాలువ ఆధునికీకరణ పనులను రూ. 130 కోట్లతో ప్రోగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్ దక్కించుకుంది. మూడేళ్ల ఒప్పంద కాలానికి వీరు పనులు ప్రారంభించాల్సి ఉండగా మూడేళ్లలో కనీసం వీరు 5 శాతం కూడా పూర్తి చేయలేదు. తర్వాత దశలో వీరికి పలుమార్లు ఒప్పందాలు పొడిగించారు. సుమారు 2014 వరకూ వీరు పనుల్లో కొనసాగినా కనీసం 10 శాతం పని మాత్రమే పూర్తిచేశారు. ఏడేళ్లలో ఒప్పందం మేరకు పని చేయకపోయినా అధికారులు తిరిగి వీరికి వంత పాడారే తప్ప చర్యలకు ఉపక్రమించలేదు. తమకు ఒప్పందం మేరకు గడువు ఇవ్వలేదని గుత్తేదారు సంస్థ చెబుతున్న దానితో వీరు ఏకీభవించి గడువు పెంచుకుంటూ పోవడం తప్పితే ఇచ్చిన గడువులో, ఇచ్చిన సమయంలో ఎందుకు పని చేయలేకపోయారనే విషయాన్ని మాత్రం ప్రశ్నించలేకపోయారు.

★ మరో పెద్ద సంస్థ ఐవీఆర్‌సీఎల్. వీరు నరసాపురం, యనమదుర్రు డ్రెయిన్ ఆధునికీకరణ పనులు చేపట్టారు. సుమారు రూ. 230 కోట్ల పనులు వీరు చేయాల్సిఉండగా వీరికి ఒక దీర్ఘవిరామం కూడా ఇచ్చారు. ఇంతచేసినా గడువులోపల 50 శాతం పని మాత్రమే పూర్తిచేశారు. జిల్లాలో డెల్టాకు కీలకమైన యనమదుర్రు డ్రెయిన్ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యాయి. వీరిపైనా చర్యలు లేకుండా వదిలిపెట్టారు. దీర్ఘవిరామం ఇచ్చినా పనులెందుకు పూర్తిచేయలేకపోయారనే విషయాన్ని అప్పటి యంత్రాంగంగాని, తర్వాత పాలకవర్గంగాని గట్టిగా ప్రశ్నించలేకపోయిందనే విమర్శలు ఉన్నాయి.

★ మరో నాలుగైదు కంపెనీలు పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉన్నా వీరిపైన కూడా చర్యలేవీ. పెరిగిన ధరలకు అనుగుణంగా వీరికి కొంత అటుఇటుగా ధరలు వర్తింప చేసినా పనులు చేయకపోవడం మరింత విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చిన్నపనులుగా విడగొట్టినా అదేతంతు....

దాదాపు పదేళ్లపాటు ఈపీసీ, నాన్‌ఈపీసీ.. ఇలా రకరకాల విధానాల్లో వీరికి పనులను అప్పగించిన అధికారులు ఎక్కడా కూడా అనుకున్నస్థాయి ప్రగతి సాధించలేదు. దీనివల్ల జిల్లాలో 6 లక్షల ఎకరాల్లో సుమారు 2 లక్షల మంది రైతులు వర్షాకాలం వచ్చిందంటే ముంపు ముప్పును ఎదుర్కొంటున్నారు.

ఇప్పటికి రూ. 700 కోట్ల పనులు పూర్తికాగా మరో రూ. 600 కోట్ల పనులు ఇంకా మిగిలే ఉన్నాయి. ఇప్పుడు కొత్త విధానాలను తీసుకొచ్చి 60సీ నిబంధన కింద పనులు విడగొట్టి చేస్తున్నారు. దీనివల్ల కొన్ని సత్ఫలితాలు సాధించారు. ఎర్రకాలువ, యనమదుర్రు డ్రెయిన్ ఆధునికీకరణ పనులు ఈ విధంగా పూర్తయినవే. మరి ఈ విధానం గతంలో ఎందుకు దీనిని వినియోగంలోకి తీసుకురాలేక పోయారనే దానికి జలవనరుల శాఖ వద్ద సమాధానం లేదు. ఇదో అంశమైతే ప్రతీ సంవత్సరం దాదాపుగా రూ. 150 కోట్ల వరకూ పనులు ప్రతిపాదిస్తున్నా చివరకు దీనిలో రూ. 50 కోట్లకు మించి పనులు జరగడం లేదు. పంట చేతికొచ్చాక టెండర్లు పిలవడం, సాగు ఆరంభమయ్యాక పనులు ప్రారంభించడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజాప్రతినిధుల ఆదేశాలతో ఈసారి ముందుగానే టెండర్లు, ఇతర తంతు పూర్తిచేసినప్పటికీ గుత్తేదార్లు ఎవరూ ముందుకు రాలేదు. ఇలా ఒక్కపనికి కూడా ముందుకు రాకపోవడం వెనుక అసలు కారణం అధికారికంగా ధరలు తగ్గించడమేనైనా అంతా కలసి రింగయ్యారని ఈ విషయం తెలిసినా అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఈసారి పనుల పరిస్థితి ఎలాగున్నా గతంలో పెద్ద గుత్తేదార్లు ఏవిధంగా అలక్ష్యం చేశారో ఇదేతంతులో చిన్న గుత్తేదార్లు వీరికి తీసిపోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనడంలో సందేహం లేదు. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తేనే ఆధునికీకరణ సాధ్యమవుతుంది. లేకుంటే అన్నదాతలకు ఎప్పటిలాగే కష్టాలు తప్పవు.

పందేల మాటున... జీవితాలు తలకిందులు

☛ భీమవరం మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కోడిపందేల్లో నష్టపోవడంతో ఏకంగా ఆత్మహత్య చేసుకున్నారు. అంతకు ముందు గ్యాస్‌సిలెండర్ల వ్యాపారం చేసుకుని ఎంచక్కా జీవించేవాడు. కోడిపందేల్లో ఏకంగా రూ. 5 లక్షల వరకు అప్పులు చేశాడు. దాంతో చేసేది లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

☛ వెంప గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కోడిపందేలు, ఇతర జూదాలు కారణంగా ఏకంగా రూ. 10 లక్షల వరకు నష్టపోయాడు. చేసేదిలేక ఏకంగా తనకున్న వ్యానును అమ్మేసుకున్నాడు. ఇప్పుడు మరో వ్యానులో డ్రైవరుగా పనిచేస్తూ జీవిస్తున్నాడు.

☛ కోడిపందేలు చూడడానికి వచ్చి అక్కడ ఏర్పాటు చేసే మద్యం దుకాణాల్లో మద్యం సేవించి ద్విచక్రవాహనం నడుపుతూ వెళ్లి ప్రమాదానికి గురైన మరో వ్యక్తి కాళ్లు కోల్పోయాడు. అంతకుముందు కూలిపనిచేసుకుని తనకుటుంబాన్ని తనే పోషించేవాడు. ప్రస్తుతం ఇతను కుటుంబ సభ్యులకు భారంగా మిగిలిపోయాడు. చెప్పడానికి ఇవి చాలా తక్కువ ఉదాహరణలు. ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. చెబుతూ పోతే ఊరుకొకటి, వీధికొకటి సంఘటనలు కన్పిస్తాయి.

ఈనాడు డిజిటల్, భీమవరం

సంక్రాంతి సందర్భంగా సంప్రదాయంగా నిర్వహించే కోడిపందేలు, దానిమాటున జరిగే ఇతర జూదాలతో ఎంతో మంది జీవితాలు రోడ్డున పడిపోయాయి. మరెంతో మంది అప్పులు పాలై జీవితాలు తలకిందులైపోయాయి. ఇంకెంతో మంది ప్రమాదాలకు గురై వికలాంగులుగా మిగిలిపోతే, చాలామంది అప్పుల బాధనుంచి తేరుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరికొంతమంది గ్రామాలు వదిలి వెళ్లిపోయారు. న్యాయస్థానాలు, ప్రభుత్వాలు కోడిపందేలు నిర్వహించవద్దని చెబుతున్నాయి. కానీ స్థానిక ప్రజాప్రతినిధులు కానీ, ఆదాయం రుచిమరిగిన నిర్వాహకులుగానీ వాటిని వదిలేందుకు అంగీకరించడం లేదు. సామాన్యులు నష్టపోతుంటే.. నిర్వాహకులకు రూ. కోట్లలో ఆదాయం వస్తోంది. వీటిలో ప్రజాప్రతినిధులకు వాటాలిస్తుంటారని చెబుతున్నారు. దాంతో ఈ కోడిపందేలు మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఏటా జరిగిపోతున్నాయి. అంతెందుకు ఓ పక్క హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మరో పక్క కోడిపందేలు నిర్వహించవద్దంటూ అధికారులు ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. కానీ వాటికి సంబంధించిన ఏర్పాట్లు జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిపోతూనే ఉన్నాయి.



భీమవరంలో మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో గతేడాది 15 ఎకరాల స్థలంలో ఈ కోడిపందేలు నిర్వహించారు. ఈ ఏడాది దానికి సమీపంలోనే మరో స్థలాన్ని ఎంచుకున్నారు. ఇప్పటికే ఆ స్థలానికి చదును చేయడానికి మట్టివేస్తున్నారు. గతేడాది ఇక్కడ నిర్వహించిన కోడిపందేల సందర్భంగా క్యాషినో అనే గేమ్ కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ గేమ్ నిర్వాహకులు గోవా నుంచి వచ్చారని చెబుతున్నారు. ఈ గేమ్ ద్వారా రూ. 4 కోట్ల వరకు సంపాదించారు. ఇందులో రూ. 1.4 కోట్ల వరకు స్థానిక నిర్వాహకులకు అందజేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కూడా క్యాషినో గేమ్ నిర్వహణకు ఏర్పాట్లు చేసుకున్నట్లు చెబుతున్నారు. గుండాటకు లెక్కేలేదు. క్యాషినోను మించిపోయి ఉంటుంది. కోడిపందేల కంటే ప్రమాదకరమైనవి ఈ రెండు జూదాలు. కోడిపందాల్లో బరిలో కనీసం పందెం రూ. 2 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. గరిష్ఠ పందెం రూ. 10 లక్షల వరకు ఉంటుంది. బయట పందేలు రూ. కోట్లల్లో ఉంటాయని స్థానికులు చెబుతున్నారు. అలాగే ఆకివీడు మండలం అయిభీమవరం, యలమంచిలి మండలం కలగంపూడిలో కూడా భారీమొత్తంలో జరుగుతున్నాయి. ఇవి కాకుండా చాలా గ్రామాల్లో చిన్నచిన్న బరులు ఏర్పాటు చేసుకుని పందేలు నిర్వహిస్తారు.

కోడిపందేలు కారణంగా దొంగతనాలు

కోడిపందేలు అంటే పెద్దమొత్తంలో జరుగుతున్నాయని అవి ధనవంతులే పాల్గొంటారనే అపోహ చాలామందిలో ఉంటుంది. సాధారణ కూలీలు సైతం కోడిపందేల్లో చురుగ్గా పాల్గొంటారు. ఎందరో వ్యసనాలకు బానిసలై పోతున్నారు. కోడిపందేల్లో పాల్గొనడానికి చేతిలో డబ్బులు ఉండవు. ఇలాంటప్పుడు అక్రమ మార్గాలను వెతుక్కుంటారు. సంక్రాంతి దగ్గర పడిందంటే చాలు దొంగతనాలు ఎక్కువగా జరుగుతాయి. పొలాల్లో ఏరియేటర్లు, మోటార్లు వంటివి చోరీకి గురవుతున్నాయి. నివాసాల వద్ద ఉండే మోటారు సైకిళ్లు చోరీలకు గురైన సంఘటనలు గతంలో అనేకం చోటు చేసుకున్నాయి. ఇటీవల వెంపలో ఓ రైతుకు చెందిన మోటార్లు దుండగులు తస్కరించారు.

★ వెంప, శ్రీరాంపురం గ్రామాల్లో కోడిపందేల సందర్భంగా జరిగే అసాంఘిక కార్యకలాపాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. వీటిని అడ్డుకోవడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారో జిల్లాకలెక్టర్, ఎస్పీలను నివేదికలు ఇవ్వాలని కోరింది. అధికారులు ఇచ్చిన నివేదికలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నివేదికలపై అసంతృప్తి వ్యక్తం చేసిన న్యాయస్థానం క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఏర్పాట్లు చూస్తే ఇంకే స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తుందో అని స్థానికులు అంటున్నారు.

ఉపాధ్యాయినుల సమస్యలను పరిష్కరించాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయినుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ కోరారు. సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయినుల సమావేశం స్థానిక కస్తూర్బా నగరపాలక బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయినులకు రెండేళ్ల బాలల సంరక్షణ సెలవులను మంజూరు చేయాలని, పట్టణ ప్రాంతాల్లో శిశు సంరక్షణాలయాలను ఏర్పాటుచేయాలన్నారు. పాఠశాలల్లో వారి కోసం ప్రత్యేకంగా గదులను నిర్మించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో యూటీఎఫ్ నాయకులు జయకర్, నరసింహారావు, కనకదుర్గ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ

పారిజాతగిరి శ్రీనివాసుని హుండీ లెక్కింపు

88 రోజులకు రూ.9,16,342 ఆదాయం

పారిజాతగిరి (జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గోకులతిరుమల పారిజాతగిరి శ్రీనివాసుని దేవస్థానం హుండీ ఆదాయం లెక్కింపు గురువారం జరిగింది. దేవాదాయ శాఖ ఏలూరు డివిజన్ తనిఖీదారు ఆధ్వర్యంలో 88 రోజుల ఆదాయం లెక్కించారు. మొత్తం రూ.9,16,342 వచ్చిందని కార్యనిర్వాహణాధికారి ఎం.ఎస్.ఎస్. సంగమేశ్వరశర్మ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో స్థానిక త్రివేణి కళాశాల విద్యార్థులు, ఆలయ ఛైర్మన్ బిక్కిన సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారని చెప్పారు.

ఏపీసీసీ మేధావుల విభాగం నూతన కమిటీ నియామకం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేధావుల విభాగం ఆరుగురు సభ్యులతో నూతన కమిటీని నియమించినట్లు ఏపీసీసీ మేధావుల విభాగం రాష్ట్ర ఛైర్మన్ మద్ది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం విజయవాడ నగరంలోని ఏపీసీసీ కార్యాలయంలో కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఆకుల భాగ్యలక్ష్మి (రాజమండ్రి), కో ఆర్డినేటర్లుగా జిల్లెలమూడి నరసింహారావు (ఏలూరు), ఎ.వెంకటరెడ్డి (కర్నూలు), బోనుల మురళీకృష్ణ (విజయనగరం), టి.ఎస్.మారుతీభూపాల్ (గుంటూరు), కార్యదర్శిగా డాక్టర్ జూపల్లి ప్రేమ్‌చంద్ (అనంతపూర్)లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కాపు సాధికారిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ఏపీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 2019లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి వి.గురునాథం, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌కుమార్, పి.శ్రీనివాసరెడ్డి, మారుతీభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్‌మంత్రిపై వ్యాఖ్యలు దారుణం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కేఎస్ జవహర్‌పై సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఏపీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ పెరికే వరప్రసాదరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ, జిల్లా అధ్యక్షుడు జిజ్జువరపు ప్రసాదలు సంయుక్తంగా ఖండించారు. సంఘం కార్యాలయంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు మెలిపాక వెంకన్న అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్‌రావు మాట్లాడుతూ మంత్రిపై అసత్య వ్యాఖ్యలు ప్రసారం చేయడం అంటే ప్రభుత్వంపై దాడిచేయడమనే విషయాన్ని గ్రహించాలన్నారు. హరికృష్ణ మాట్లాడుతూ మంత్రిపై చేసే అసత్య ప్రచారాలకు ముందు పార్టీలో, పెద్దలతో ఆలోచనలు చేయాలని, పార్టీ, ప్రభుత్వ మేలు కోరే నాయకులు ఆ విధంగా వ్యవహరిస్తారని, వ్యాఖ్యలు వెనక్కితీసుకుని పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మరకాల మస్తాన్‌రావు, పెద్దాడ వెంకటరమణ, చుండూరి వెంకటేశ్వరరావు, ఉండి నాగేశ్వరరావు, డి.రాజాలాల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అపోహ వీడితే..
ఆమెకు లేదు ఆ'పరేషన్'?

- కు.ని.శస్త్ర చికిత్సల్లో కానరాని పురోగతి
- పదిశాతం కూడా నమోదుకాని వేసక్టమీలు



కు.ని.శస్త్ర చికిత్సల్లో పురోగతి కానరాకపోవడంతో మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో కుటుంబ నియంత్రణ కోసం మహిళలే కత్తి గాటుకు గురవుతున్నారు. అనాదిగా శస్త్ర చికిత్సపై ఉన్న అపోహలతో ఇప్పటికీ ఏ ఒక్కరూ కుటుంబ నియంత్రణ చేయించుకొనేందుకు ముందుకు రావడం లేదు. పురుషులు కు.ని. శస్త్ర చికిత్స చేయించుకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, రోజువారీ పనులకు ఆటంకం కలుగుతుందనే అపోహలు కొనసాగడంతో ఈ దిశగా అడుగులు పడడం లేదు. అంతేకాక వైద్యులు సైతం శస్త్ర చికిత్స మాత్రమే లక్ష్యంగా సాగుతున్నారు తప్ప వేసెక్టమీ, ట్యూబెక్టమీలు వేర్వేరు లక్ష్యాలు నిర్ణయించడం లేదు. ఆ దిశగా అవగాహన కల్పించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



కొవ్వూరు గ్రామీణ, న్యూస్‌టుడే

జిల్లాలో జిల్లా కేంద్ర ఆసుపత్రి, ఏరియా ఆస్పత్రులు మూడు ఉన్నాయి. పట్టణ ఆరోగ్య కేంద్రాలు 19, వైద్య విధాన పరిషత్తు ఆస్పత్రులు 18, ప్రాథమిక ఉప కేంద్రాలు 638, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 79ఉన్నాయి. వీటన్నింటిలో 2017వ సంవత్సరంలో సుమారు 2,938 శస్త్రచికిత్సలు నిర్వహించగా వాటిలో కేవలం 38 మందికి మాత్రమే వేసక్టమీలు చేశారు.



☛ కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో పట్టణ ఏరియా ఆస్పత్రితో పాటు కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాలలోని పీహెచ్‌సీల పరిధిలో మూడేళ్ల కాలంలో 2,359 కు.ని శస్త్రచికిత్సలు జరిగాయి. వీటిలో వేసక్టమీ చేయించుకున్న పురుషులు కేవలం 33మంది కావడం విశేషం.

☛ ఈ ఏడాది ఇప్పటివరకూ 792 శస్త్రచికిత్సలు నిర్వహించగా వాటిలో కేవలం 10మంది మాత్రమే పురుషులు ఉన్నారు.

కనీసం పదిశాతం

కు. ని. శస్త్రచికిత్సల్లో 10శాతం పురుషులకు చేయాల్సిన లక్ష్యం ఉన్నా ఆచరణలో ఫలితం కనబడటం లేదు. మహిళలు వందల్లో ఈ చికిత్సలు చేయించుకుంటుంటే పురుషుల సంఖ్య మాత్రం కనీసం రెండంకెల సంఖ్య మించడం లేదు. అందుకు అధికారులు సైతం చొరవ చూపించక పోవడం ఈ వెనుకబాటుకు కారణమవుతుంది.

అవగాహన లేమి

వీడని అపోహలు సమాజంలో నాటుకుపోతున్నా వాటిని పోగొట్టేందుకు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కానరావడం లేదు. గతంలో గ్రామాల్లో ప్రచార కార్యక్రమంగా సంచార రథాలను వినియోగించినా నేడు అది కూడా లేకుండా పోయింది. అంతేకాక ప్రసవ సమయంలోనే మహిళలకు ట్యూబెక్టమీ సరిపోతుందిలే అనే భావనలోనే అందరూ ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం కూడా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో ట్యూబెక్టమీలే అధికంగా జరుగుతున్నాయి.

వచ్చిందిగా ఎన్‌ఎస్‌వీ

నో స్కాల్‌పల్ వేసెక్టమీ నేడు అందుబాటులోకి వచ్చింది. అంటే ఆడవారికి చేసే ట్యూబెక్టమీ శస్త్రచికిత్స మాదిరిగానే మగవారికి ప్రత్యేకంగా కుట్టు, కోత లేకుండా శస్త్ర చికిత్స చేయించుకొనే విధానం. ఈ విధానంలో చేసే ఆపరేషన్‌కు ఆ రోజే ఇంటికి వెళ్లిపోయే అవకాశం ఉంది. తక్కువ సమయంలో చేసే ఈ ఆపరేషన్‌తో ఎటువంటి ఇతర పరిణామాలకు దారితీయవని వైద్యులు తెలుపుతున్నారు. తీసుకునే ఆహారం, విశ్రాంతి, ఇతర పనుల విషయంలో ఏ విధమైన ఇబ్బందులు ఉండవని వైద్యులు స్పష్టంగా చెబుతున్నారు. వేసెక్టమీకి ఆధునిక పద్ధతి ఉందన్న విషయం చాలా మందికి తెలియదు. మహిళలకు చేసే శస్త్ర చికిత్సతో కొన్ని సందర్భాల్లో ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉన్నా మగవారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తదని వైద్యులు చెబుతున్నారు.

గత మూడేళ్లలో జిల్లాలో కు.ని. ఆపరేషన్లు

సంవత్సరం	పురుషులు	స్త్రీలు
2015-16	22	2,872
2016-17	30	2,954
2017-18	38	2,938

అపోహలు వీడాలి



పురాతన ఆచారాలకు స్వస్తి చెప్పి నేటి విద్యావంతులైన పురుషులు వేసెక్టమీ చేయించుకొనేందుకు ముందుకు రావాలి. ఆపరేషన్ చేసిన అదే రోజు ఇంటికి కూడా వెళ్లిపోయే అవకాశం ఉన్న ఈ ఆపరేషన్‌తో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకోవాలి.

- బి.శ్రీనివాసరావు, పీహెచ్‌సీ వైద్యులు, దొమ్మేరు.

పురుషులకు చిన్నపాటి ఆపరేషన్ మాత్రమే



స్త్రీ, పురుషులకు ఈ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లలో ఎంతో తేడా ఉంది. పురుషులకు చిన్నపాటి అధునాతన శస్త్రచికిత్స సరిపోతే, మహిళలకు పెద్ద ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. ఒక్కోసారి ఇబ్బందులు పడే అవకాశం మహిళల్లో ఉంటుంది. పురుషుల్లో ఎంతో చిన్న ఆపరేషన్ అయిన ఈ వేసెక్టమీకి ప్రభుత్వం రూ.1150 ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తోంది.

- కె.శంకర్రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి.



పరిహారం పొందాలంటే బీమా పథకంలో కొంత ప్రీమియం చెల్లించడం సాధారణం. ఈ విధంగా చేసే బీమా మన జీవితానికి ధీమానిస్తుంది.. కానీ ఏవిధమైన సొమ్ము చెల్లించకుండానే ఆ ధీమాను పొందే వీలుంది. అవగాహన లోపంతో ఆపదలో ఉండగా నిలిచే సాయం దూరమవుతోంది..

- ☛ కాలం చెల్లితే ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే..
- ☛ ఎ, బి, సి, డిలు చూసుకోవాలి
- ☛ అప్రమత్తతే శ్రేయస్కరం..

మన సిలిండరుకూ గడువు ఉంది..!

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే



గ్యాస్ బుక్ చేసి చాలా రోజులైంది.. ఈరోజైనా సిలిండరు వస్తుందా.. ఈ కంగారులో గ్యాస్ బోయ్ మనకిచ్చే సిలిండరు ఎలా ఉందో ఎప్పుడైనా గమనించారా.. ఒకోసారి ఆ బండ పాతగా ఉండటంతో పాటు సొట్టలతో దర్శనమిస్తుంది. ఇదేంటి బండ ఇలా ఉందనిపిస్తుంది. కానీ మనకున్న అవసరాన్ని బట్టి వెంటనే తీసి కనెక్షను ఇచ్చేస్తాం. అయితే ఇక్కడ మనం తెలుసుకోవలసిన ప్రధాన అంశం ఒకటుంది. మిగతా వస్తువుల్లాగే సిలిండరుకూ గడువు తేదీ ఉంటుంది. కాలం చెల్లిన సిలిండరు తీసుకుంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడమే.

బీమా సైతం పొందొచ్చు

జిల్లాలో సుమారు 40 లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. అన్ని ఇళ్లలో కలసి 11,03,242 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో సింగిల్ 6,95,673, డబుల్ 4,07,569, దీపం పథకంలో 4,36,238 కనెక్షన్లు ఉన్నాయి. జిల్లా మొత్తం మీద 74 ఏజెన్సీల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతోంది.

గడువు తేదీ గుర్తిద్దామిలా..

గ్యాస్ బండ పటుకునే హ్యాండిల్ దిగువన కొన్ని వివరాలు సంక్షిప్త రూపంలో ఉంటాయి. ఎ, బి, సి, డి అన్న అక్షరాల్లో ఏదో ఒక దానితో పాటు ఒక సంఖ్య ఉంటుంది. ఇందులో అక్షరాలు ఏడాదిలో ఒక నెలను సూచిస్తే సంఖ్య మాత్రం సంవత్సరాన్ని సూచిస్తుంది. 'ఎ' అనే అక్షరం జనవరి, ఫిబ్రవరి, మార్చి, 'బి' అనే అక్షరం ఏప్రిల్, మే, జూన్, 'సి' అక్షరం జులై, ఆగస్టు సెప్టెంబరు, 'డి' అక్షరం అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలలను సూచిస్తాయి. ఉదాహరణకు ఎ-19 అని ఉంటే 2019 సంవత్సరం మొదటి మూడు నెలలతో ఆ సిలెండరు గడువు తీరిపోతుందని అర్థం. ఈ వివరాలు లేకపోతే వినియోగదారులు ఆ సిలెండరును తిరస్కరించొచ్చు.

ఏటా నాణ్యత నిర్ధరణ..

వాస్తవానికి గ్యాస్ సంస్థలు తమ వద్ద ఉన్న సిలెండర్లకు ప్రతి ఏటా నాణ్యత పరీక్షలు నిర్వహించాలి. ఈ విధానాన్ని రిక్యాలిబ్రేషన్‌గా పిలుస్తారు. పలు దశల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. రీఫిల్లింగ్ కోసం వచ్చే బండలకు తొలుత హైడ్రాలిక్ పరీక్షలు చేస్తారు. సిలిండర్లను నీటితో నింపి ఒత్తిడిని కలిగించి ఆ ఒత్తిడిని తట్టుకుంటుందా లేదా అన్నది పరిశీలిస్తారు. తరువాత వాల్వు పరీక్ష, నియోటిక్ ప్రెజర్లను పరీక్షిస్తారు. అనంతరం గాలితో నింపి ఒత్తిడిని సృష్టిస్తారు. అందుకు తట్టుకుంటే రంగులు వేసి దాని జీవిత కాలాన్ని ఏడాదికి పెంచుతారు. ఈ ప్రక్రియ సక్రమంగా జరిగితే ఏవిధమైన సమస్యలు తలెత్తే ఆస్కారం లేదు.

ప్రమాదాలకు బీమా ఇలా..

గ్యాస్ సిలిండరు కారణంగా ప్రమాదం సంభవిస్తే తీవ్రతను బట్టి రూ.5 లక్షల వరకు నష్టపరిహారాన్ని పొందవచ్చు. ఇది కుటుంబ సభ్యులతో పాటు పంపిణీదారులు తీసుకునే థర్డ్‌పార్టీ లయబిలిటీ కింద ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం కలిగిన వారు బీమా పొందేందుకు అర్హులు. బాధితుడి వయసు, వేతనం, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని బోర్డు నష్టపరిహారాన్ని నిర్ణయించి అందజేస్తుంది.

తక్షణ కర్తవ్యమిలా..

ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. గ్యాస్ పంపిణీదారుడికి కూడా రాతపూర్వకంగా ఘటనపై ఫిర్యాదు అందించాలి. ఈ విషయాన్ని పంపిణీదారు చమురు బీమా సంస్థకు తెలియజేసేలా చూసుకోవాలి. ఘటనా స్థలికి అటు పోలీసులు ఇటు గ్యాస్ బీమా సంస్థ నియమించిన సర్వేయరు పరిశీలించి గ్యాస్ సిలిండరుతోనే ప్రమాదం జరిగిందని నిర్ధరిస్తే నష్టపరిహారం అందుతుంది. ఐఎస్ఐ మార్కు గల పరికరాలను వాడిన ఎల్పీజీ వినియోగదారులే దీనికి అర్హులు.



జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

స్వీయ జాగ్రత్తలే రక్ష..

☛ సిలిండరును ఎప్పుడూ 90 డిగ్రీల కోణంలోనే ఉంచాలి. ఒక పక్కకు పెట్టడం వల్ల లీకేజీ జరిగే అవకాశం ఉంది. గ్యాస్ స్టౌ ఎప్పుడూ సిలిండరు కన్నా ఒకటిన్నర అడుగుల ఎత్తులో పెట్టాలి. ☛ సిలిండరు హీట్ అయితే గ్యాస్ బాగా వస్తుందన్న అపోహతో వేడి నీళ్లు చల్లటం, వేడి నీళ్లతో ఉంచటం వల్ల పేలే ప్రమాదం లేకపోలేదు. సిలిండరు నుంచి స్టౌకు గ్యాస్ సరఫరా చేసే పైపు, రెగ్యులేటరు దెబ్బతింటే కొత్తవి ఏర్పాటు చేసుకోవాలి. ☛ పైపులకు క్లిప్పింగులు వేయడం, ప్లాస్టరు వాడటం ప్రమాదకరం. ఒకే సిలిండరుకు 'టి' ఆకారంలో కనెక్షను తీసుకుని రెండు స్టౌలకు గ్యాస్ వాడటం ప్రమాదకరం. మంట పూర్తయిన తరువాత రెగ్యులేటరును ఆపివేయాలి. ☛ కొన్నిరోజులు సిలిండరు వాడకపోతే దానికి సీల్ వేయాలి. వంట గదిలో కిటికీలు తెరిచి ఉంచుకోవడం శ్రేయస్కరం.

నిబంధనలు పాటించాలి

సురక్షిత సామగ్రిని వాడకపోవడం వల్ల గ్యాస్ ప్రమాదాలు జరుగుతున్నాయి. అప్రమత్తంగా ఉంటే గ్యాస్ లీకేజిలను అరికట్టవచ్చు. గ్యాస్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. సిలిండర్ల గడువు తేదీ, వాటి నిర్వహణ విషయంలో ఎప్పటికపుడు చమురు సంస్థలతో చర్చించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- సయ్యద్‌యాసిన్, జిల్లా పౌరసరఫరాల అధికారి, ఏలూరు

పాలనా కేంద్రం వాకిట..
ఆహ్లాదకర పూదోట







జిల్లాలో పరిపాలనకు కేంద్ర బిందువైన కలెక్టరేట్ ప్రాంగణం గతంలో వివిధరకాల పిచ్చి మొక్కలు, చెట్లతో నిండివుండేది. వీటి వల్ల ప్రాంగణం ఎండిన ఆకులు, విరిగి పడిన కొమ్మలతో నిండివుండేది. వాటికి నిప్పుపెట్టి తగులపెట్టే సందర్భంలో దట్టమైన పొగ వెదజల్లుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరికి గురిచేసే పరిస్థితులు గతంలోవుండేవి. నేడు అటువంటి పరిస్థితులకు కాలం చెల్లిపోయింది. కలెక్టరేట్ ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెట్లను ఇటీవల కాలంలో తొలగింపజేశారు. కార్యాలయ ఆవరణలో వివిధ రకాల జాతుల పూలమొక్కలను వేయడంతో అవి నిండుగా విరబూసి కళ్లకు కనువిందుచేస్తున్నాయి. మనసుకు ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తున్నాయి.

– చిత్రాలు: సుబ్బారావు

వివిధరకాల పూలమొక్కలతో కలెక్టరేట్ ప్రాంగణం

ఆలోచన.. ఆచరణ.. ఆదాయం

ఆలోచన దానికి తోడు ఆచరణ ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చు. ఖాళీగా కూర్చోకుండా ఏదో ఒకపనిచేస్తే కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండవచ్చు. తమకూ ఓ వ్యాపకం ఉంటుంది. కాలక్షేపం అవుతుంది. అదే ఆలోచించారు ఆమహిళలు. వచ్చిన ఆలోచనలను అందరితో పంచుకున్నారు. ప్రస్తుతం ఫ్యాషన్‌కు తగట్టుగా చీరలు, డ్రెస్‌లకు మ్యాచింగ్‌గా గాజులు, చెవిదిద్దులు, మెడలో వేసుకునే పూసల హారాలను తయారు చేస్తున్నారు. ఆదాయం ఆర్జిస్తున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు.

- అలంకరణ వస్తువుల తయారీతో ఆర్జన

తాళ్లపూడి, ఇరగవరం, వీరవాసరం, న్యూస్‌టుడే

తాళ్లపూడి మండలంలోని తాడిపూడి గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు అలంకరణ వస్తువుల డిజైనింగ్ వర్క్‌ను నేర్చుకున్నారు. వారు నేర్చుకుని మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళల ఆసక్తిని గమనించి ఆయా రంగాల్లో వారికి శిక్షణ ఇస్తున్నారు. తాళ్లపూడి మండలంలోని తాడిపూడి గ్రామంలో ఇటీవల నిర్వహించిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో మహిళాసంఘం సభ్యులు తయారుచేసిన గాజులు, చెవిదిద్దులు, మెడలో వేసుకునే హారాలు, చీర అంచులపై వేసిన డిజైన్లు తదితర సామగ్రిని ప్రదర్శించారు. అలంకరణ వస్తువుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో ఈకార్యక్రమానికి వచ్చినవారంతా కొనుగోలు చేశారు. ఖాళీసమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ వీటిని విక్రయించి ఆదాయం పొందుతున్నామని మహిళలు వివరించారు. వీరిలో యండపల్లి సత్యశ్రీ, కె. రాణిలు వీటి తయారీలో కీలకపాత్ర పోషిస్తున్నారు.



అలంకరణ వస్తువుల తయారీలో మహిళలు



మోడల్స్ పరిశీలించి



ప్రస్తుతం మహిళలు, బాలికల ఇష్టానికి తగట్టుగా తయారుచేస్తున్నాం. మార్కెట్లో వచ్చే అలంకరణ వస్తువులకు ధీటుగా ఉండేలా దృష్టిసారిస్తున్నాం. అందుకే అందరూ వీటిపై మక్కువ పెంచుకుంటున్నారు. ప్రస్తుతం వస్తున్న మోడల్స్‌ను పరిశీలించి వీటిని తయారు చేస్తున్నాం **-కె.రాణి, సభ్యురాలు**

స్వశక్తితో..



మహిళలు స్వశక్తితో ఎదగాలి. ప్రస్తుతం ఫ్యాషన్‌కు తగ్గట్టుగా నడుచుకుంటున్నారు. వారి అభిరుచులు, అలవాట్లను గమనించాలి. వారు ఇష్టపడే అలంకరణ వస్తువులను తయారు చేయాలి. స్వయం ఉపాధితో ముందుకుసాగుతున్నాం.

-వై.సత్యశ్రీ, సభ్యురాలు



దుర్గ ఏర్పాటు చేసిన రెడీమేడ్ దుకాణం

అతివలకు ఆదర్శం.. ఆమె ప్రస్థానం



వీరవాసరం గ్రామానికి చెందిన **గంజా దుర్గ** ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి చదివి ఉత్తీర్ణులయ్యారు. గ్రామంలో దుకాణం అద్దెకు తీసుకుని వడ్డీ వ్యాపారుల నుంచి కొంత మొత్తం అప్పుగా తీసుకుని టైలరింగ్ ప్రారంభించారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడంతో పాటు వివిధ డిజైన్లల్లో వస్త్రాలు కుట్టడం మొదలుపెట్టారు. మరో పది మంది వరకూ ఆమె వద్ద ఉపాధి పొందుతున్నారు. దర్జీ పనితో పాటు బాలికలకు, యువతులకు అవసరమయ్యే ఫ్యాషన్ దుస్తులను కుట్టి విక్రయించే రెడీమేడ్ దుస్తులు దుకాణం కూడా ప్రారంభించారు.

ఆ'కట్టు'కునేలా!


ఇరగవరం మండలంలో ఇంటి వద్ద ఖాళీగా ఉండే మహిళలు.. ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మధ్యలో మానేసిన బాలికలు కుట్లు, అల్లికలు, మగ్గం పనిలో సృజన చాటుతున్నారు. తద్వారా స్వయం ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు.

6 వేలు సంపాదిస్తున్నా..



జాకెట్లు, చిన్నారుల దుస్తులు కుట్టుకోవచ్చనే ఉద్దేశంతో కుట్టు శిక్షణ తీసుకున్నా. ప్రస్తుతం టైలరింగ్‌ను ఉపాధిగా మలుచుకున్నా. నెలకు రూ.5 నుంచి 6 వేలు సంపాదిస్తున్నా. **-కె.సుబ్బలక్ష్మి**

వృత్తి శిక్షణ ఎంతో అవసరం



డిగ్రీ చదివి.. ఉపాధ్యాయ శిక్షణ పొందా. కుట్టు శిక్షణ వల్ల మెరుగైన ఉపాధి అవకాశాలున్నాయని భావించి ఆ దిశగా ప్రయత్నించా. ప్రస్తుతం నాబట్టలు నేనే కుట్టుకునే స్థాయిలో నేర్చుకున్నా. చదవుతో పాటు వృత్తిశిక్షణ మహిళలకు ఎంతో అవసరం. **-ఎం.మణి**

చేతి నిండా పనే



కుట్టులో మంచి పేరు తెచ్చుకుంటే చాలు.. చేతినిండా పనే. మారుతున్న కాలానికి అనుగుణంగా దుస్తులు కుట్టగలుగుతున్నా. నెలకు రూ.6వేల పైనే ఆదాయం వస్తోంది. **-నాగసూర్యకుమారి**

నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది




కుట్టు శిక్షణ పొందితే సమయం, డబ్బు సద్వినియోగం అవుతుంది. మన దుస్తులు మనమే కుట్టుకున్నా మనే ఆనందం కలుగుతుంది. కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది. **-పి.సూర్యకుమారి**

ఇంటి వద్దే ఉపాధి



పదో తరగతి చదివా. ప్రైవేటు ఉద్యోగం చేసే కన్నా ఇంటి వద్దే ఉండి.. కుట్టుతో మంచి ఆదాయం పొందవచ్చు. ఇంటి పనీ చేసుకోవచ్చు. **-కె.ప్రశాంతి**





ఆకర్షణీయంగా తయారు చేసిన జర్దోసీ వర్క్ జాకెట్టు, చీర

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

బింబాల బిల్లా - అండమాన్‌లో సాహసాలు 2



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి






మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎం.ఎస్.స్వామినాథన్
2. దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
కనుక్కోండి - టాస్మానియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com


ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లిలా తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

క్రీడలతో ఆరోగ్యం... ఆనందం

➠ మున్సిపల్ కమిషనర్ నాగనరసింహారావు ➠ ఘనంగా ముగిసిన ఈసీసీ-2017 కప్ క్రికెట్ పోటీలు



భీమవరంలో గురువారం హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోరు



జూనియర్స్ విభాగం - ట్రోఫీ అందుకుంటున్న సర్‌సీఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల జట్టు.

విజేతలు



సీనియర్స్ విభాగం: ట్రోఫీని అందుకుంటున్న సర్‌సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

భీమవరంఅర్బన్, న్యూస్‌టుడే: క్రీడల వల్ల శరీరానికి అవసరమైన ఆరోగ్యం... మానసిక ఆనందం రెండూ లభిస్తాయని భీమవరం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు తెలిపారు. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జిల్లాలో నిర్వహించిన స్ప్రైట్ ప్రాయోజిత ఈసీసీ-2017 క్రికెట్ పోటీలు గురువారంతో ఘనంగా ముగిశాయి. భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఫైనల్స్ పోటీల్లో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఏలూరు సర్ సీఆర్ రెడ్డి కళాశాల జట్లు విజయం సాధించాయి. భీమవరం విష్ణు కళాశాల జట్లు రన్నర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు వేడుకకు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఈనాడు ఎంతో విలువలతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందిస్తూ తనదైన గుర్తింపు సాధించిందని, ఆ సంస్థ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఫైనల్ పోరులో విజేతలైన వారు త్వరలో జరిగే జోనల్, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులతో కలిసి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్ఎల్ కళాశాల కార్యదర్శి మెంటే మనోహర్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ మెంటే త్రినాథ్, పోటీల స్పాన్సర్లు సాయిరాజు, కె.శ్రీనివాసవర్మ (తిరుమల విద్యా సంస్థలు), బ్రహ్మాజీ (నారాయణ విద్యా సంస్థలు) తదితరులు పాల్గొన్నారు. ఈనాడు జిల్లా యూనిట్ ఇన్‌ఛార్జి ప్రభాకర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

రెండింటా విజేతలు సర్‌సీఆర్‌రెడ్డి కళాశాల జట్లు

జూనియర్, సీనియర్ విభాగాల్లోను జరిగిన ఫైనల్ పోరులో ఏలూరుకి చెందిన సర్‌సీఆర్‌రెడ్డి కళాశాలకు చెందిన జట్లు విజయం సాధించి ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. మొదటి నుంచి దూకుడుగా ఆడిన ఆ జట్లు చివరికి విజేతలుగా నిలిచాయి. రెండు ట్రోఫీలు ఆ కళాశాలకే దక్కడంతో విద్యార్థులు క్రీడా ప్రాంగణం అంతా తిరుగుతూ సందడి చేశారు.

✺ జూనియర్స్ విభాగంలో ఉదయం జరిగిన మ్యాచ్‌లో సర్‌సీఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల (ఏలూరు) జట్టు 8 వికెట్ల తేడాతో శ్రీమతి బి.సీతా పాలిటెక్నిక్ కళాశాల (భీమవరం) జట్టుపై విజయం సాధించింది. మొదటి బ్యాటింగ్ చేసిన సీతాపాలిటెక్నిక్ జట్టు 9.4 ఓవర్లు ఆడి 52 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తర్వాత బ్యాటింగ్ చేసిన సీఆర్‌రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల జట్టు 6.3 ఓవర్లలోనే 56 పరుగులు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది. విజేత జట్టులో భార్గవ్ 15 బంతుల్లో 21 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. బౌలింగ్‌లో మధుప్రభాకర్ రెండు ఓవర్లు వేసి 5 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

సీనియర్ విభాగంలో ఉత్కంఠ పోరు...

సీనియర్స్ విభాగంలో సర్ సీఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల (ఏలూరు) జట్టు 19 పరుగుల తేడాతో విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (భీమవరం) జట్టుపై గెలుపొందింది. ఈ మ్యాచ్ చివరి వరకు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగింది. టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ చేసిన విజేత జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 85 పరుగులు సాధించింది. ఈ జట్టులో ఎన్.రవికిరణ్ 18 బంతుల్లో 23 పరుగులు చేశాడు. తర్వాత బ్యాటింగ్ చేసి విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు మొదట ఎంతో దూకుడుగా ఆడింది. విజయం అంచుల వరకూ వెళ్లింది. కానీ కీలక బ్యాట్స్‌మెన్లు ఇద్దరూ వెంట వెంటనే ఔటవ్వడంతో జట్టుపై ఒత్తిడి పెరిగిపోయింది. చివరికి నిర్ణీత ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి 66 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

అంపైర్లుగా

14 రోజుల పాటు జరిగిన ఈసీసీ-2017 క్రికెట్ పోటీల్లో అంపైర్లుగా శ్రీధర్, సురేష్, వైద్యుడిగా శ్రీనివాస్, స్కోరర్‌గా భార్గవ్ సేవలందించారు. కార్యక్రమ ఏర్పాట్లలో కేజీఆర్ఎల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మెంటే త్రినాథ్, ఫిజికల్ డైరెక్టర్ మూర్తి పూర్తి సహాయ సహకారాలు అందించారు. అత్యవసర సేవల నిమిత్తం దివ్య అంబులెన్స్ సర్వీస్ (డేవిడ్) వారు తమ వాహనాన్ని క్రీడాప్రాంగణం వద్ద ఉంచి సహకరించారు.



జూనియర్స్ విభాగం - శ్రీమతి బి.సీతా పాలిటెక్నిక్ కళాశాల జట్టు

రన్నర్స్



సీనియర్స్ విభాగం - విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు

బ్రెయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంధుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు లూయిబ్రెయిలీ అని కలెక్టర్ భాస్కర్ కొనియాడారు. బ్రెయిలీ జయంతి కార్యక్రమం కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో మంది అంధులు బ్రెయిలీ లిపి ద్వారా తమ జీవితాలను తీర్చిదిద్దుకున్నారని చెప్పారు. దివ్యాంగులకు వివిధ ప్రభుత్వ శాఖల్లో బ్యాక్‌లాగ్ ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలువురు అంధులకు చేతికర్రలు పంపిణీ చేశారు. మరికొందరిని సత్కరించారు. విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.ప్రసాదరావు, అంధుల సంక్షేమ సంఘం నాయకుడు వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



అంధులను సత్కరిస్తున్న కలెక్టర్ భాస్కర్

ఉపాధ్యాయినులకు రాష్ట్రస్థాయి అవార్డులు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయినులు రాష్ట్రస్థాయి అవార్డులను అందుకున్నారు. సావిత్రి బాయిపూలే జయంతిని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులకు విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానోత్సవం బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయినులు అవార్డులను అందుకున్నారని ఎస్ఎస్ఏ పీవో వి.బ్రహ్మానందరెడ్డి ప్రకటనలో తెలిపారు. కుక్కునూరు కేజీబీవీ ఉపాధ్యాయిని జె.కృపామణి, ఏలూరు ఐఈఆర్‌టీ శ్యామల, లింగపాలెం మండలం మఠంగూడెం ఎంపీయూపీ పాఠశాల ఉపాధ్యాయిని వీఎం కిరణ్మయి, వేలేరుపాడు కేజీబీవీ ఉపాధ్యాయిని వి.పోశమ్మ, చింతలపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఎన్.చినథెరీసమ్మ అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారని వెల్లడించారు.



మంత్రి గంటా నుంచి అవార్డు అందుకుంటున్న వి.పోశమ్మ, వీఎం కిరణ్మయి, శ్యామల, జె.కృపారాణి

ఆధునిక శిక్షణ..

● ఏలూరులో వాహన చోదకుల శిక్షణ కేంద్రం
● ప్రమాదాల నివారణే లక్ష్యం
● రూ.2కోట్ల నిధుల విడుదల

సురక్షిత ప్రయాణానికి రక్షణ!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం ఏలూరులో త్వరలో వాహన చోదకుల శిక్షణ కేంద్రం ఏర్పాటు కానుంది. ఇందుకు సంబంధించి ఆర్టీసీకి చెందిన స్థలాన్ని కేటాయించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఇలాంటివి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హేలాపురిలో ఏర్పాటు చేసేందుకు రూ.2 కోట్లను విడుదల చేసింది.

మూడున్నర ఎకరాల కేటాయింపు

ఏలూరు ఆర్టీసీ కొత్తబస్టాండ్ ఎదురుగా ఆ సంస్థకు చెందిన మూడున్నర ఎకరాల స్థలాన్ని వాహన చోదకుల శిక్షణ కేంద్రం ఏర్పాటుకు కేటాయించారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ప్రస్తుతం ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు అద్దెకు తీసుకుని ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. దాని కాలపరిమితి పూర్తయిన వెంటనే పనులను ప్రారంభించనున్నారు.


శిక్షణ కేంద్రం ఏర్పాటు కానున్న స్థలం ఇదే

ఆరు జిల్లాల్లో ప్రారంభం

రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో ఈతరహా శిక్షణ కేంద్రాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఆయా కేంద్రాల లక్ష్యం ప్రధానంగా రహదారి ప్రమాదాల నివారణ. వాహన చోదకులకు సరైన శిక్షణ లేకపోవడం వల్లే ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని కేంద్రం గుర్తించింది. ఈ నేపథ్యంలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏలూరులో ఏర్పాటు కానున్న కేంద్రంలో ఆర్టీసీ చోదకులతో పాటు బయటి వక్తులు కూడా శిక్షణ పొందే అవకాశం ఉంటుంది.

ప్రత్యేకతలు

- ఆటోమేటిక్ ట్రాక్ ఏర్పాటు
- సెంట్రలైజ్డ్ సెన్సార్ ఆటోమైజేషన్
- ఘాటీ, టెన్నెల్ తదితర లెవెల్స్ వద్ద వాహనాన్ని ఏలా నడపాలో తెలిపేలా కంప్యూటరైజ్డ్ విధానంతో కూడిన గది
- రహదారి నియమాల గురించి తెలిపే డిజిటల్ అమరికలు


సీఎంఆర్ సంస్థకు అద్దెకిచ్చిన ఆర్టీసీ స్థలం ఇదే

ఎన్నో ప్రయోజనాలు



ఏలూరులో ఏర్పాటు కానున్న వాహన చోదక శిక్షణ కేంద్రంతో అనేక ప్రయోజనాలున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా చోదకులు వాహనాలను మరింత సమర్థంగా నడిపేందుకు వీలుంటుంది. తద్వారా రహదారి ప్రమాదాల శాతం చాలావరకు తగ్గుతుంది. రాబోయే రోజుల్లో ఇక్కడ శిక్షణ పొందిన వారికే చోదక అనుమతులు ఇచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు.

-ఎస్.ధనుంజయరావు, ఆర్టీసీ ఆర్ఎం


కరపత్రాలను విడుదల చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ఏబీవీపీ మహాసభలను విజయవంతం చేయాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఈనెల 26 నుంచి 28 వరకు రాజమహేంద్రవరంలో నిర్వహించనున్న ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ నాయకులు కోరారు. ఆయా కరపత్రాలను స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.దుర్గసత్యనారాయణ మాట్లాడుతూ మహాసభలలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 1200 మంది విద్యార్థి నేతలు పాల్గొంటారని చెప్పారు. ఏబీవీపీ జ్యేష్ఠ కార్యకర్త దివంగత జనమంచి గౌరీశంకర్ పేరిట 'యువ పురస్కారం' అవార్డు అందజేస్తామన్నారు. ఏబీవీపీ నగర సంఘటన కార్యదర్శి ఎ.శ్రీకాంత్, నాయకులు కల్యాణ్, చాణక్య, కె.సాయి. వి.ఫణితేజ, టి.త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఖజానా కార్యాలయాల్లో రుసుములు చెల్లించాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించే పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు రూ.500 అపరాధ రుసుంతో చెల్లించిన మొత్తాలను ఆయా ప్రధానోపాధ్యాయులు ఈనెల 5లోగా ఖజానా కార్యాలయాల్లో చెల్లించాలని డీఈవో సీవీ రేణుక ప్రకటనలో తెలిపారు. అలాగే విద్యార్థుల నామినల్ రోల్స్‌ను (ఎన్ఆర్‌లు) ఈనెల 6న డీఈవో కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'లో వసతులకు 100 మార్కులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించడంతో పాటు వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక ఆర్డీ వై.సాయిశ్రీకాంత్ అన్నారు. గురువారం రాత్రి భీమవరం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పట్టణాల్లోని వార్డుల్లో రహదారులు, డ్రెయిన్లు, విద్య, వైద్యం, మంచినీటి సరఫరా తదితర వసతులను పరిశీలిస్తున్నామని, వీటికి 100 మార్కులు కేటాయించారని వివరించారు. జిల్లాలోని పలు పట్టణాల్లో ఇటీవల కాలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయడంతో పాటు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు ముందున్నారన్నారు. అమృత్ పట్టణాల్లో పనులు చురుగ్గా జరుగుతున్నాయని, భవిష్యత్తులో తాగునీటి ఇక్కట్లు పట్టణాల్లోని శివారు ప్రాంతాల్లో కూడా ఉండవని స్పష్టం చేశారు. అనంతరం భీమవరం పురపాలక సంఘంలో బిల్లుకలెక్టర్ కె.వెంకటేశ్వరరావుకు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించడంపై సమీక్షించారు. భీమవరం పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


సమీక్షిస్తున్న ఆర్డీ సాయిశ్రీకాంత్

ఉత్తమ దిగుబడులే లక్ష్యం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: లాభాపేక్షతో కాకుండా రైతులకు నాణ్యమైన రొయ్యల మేత అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిన ఐ ఫీడ్ వనామి రొయ్యల మేత అమ్మకాల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతుందని దీపక్ నెక్స్‌జెన్ ఫుడ్స్, ఫీడ్స్ ప్రైవేటు లిమిటెడ్, ఐఫీడ్ మేనేజింగ్ డైరక్టర్ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం తెలిపారు. ఏలూరులోని కెనాల్ రోడ్డులో వీనాస్ ఆక్వాల్యాబ్ ఆవరణంలో ఐ ఫీడ్ మొదటి వార్షికోత్సవ అభినందన సభను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపలు, రొయ్యలకు సంబంధించి మేత విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటామని, అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఉత్పత్తులను పరీక్షించిన తరువాత రైతులకు మేతను అందిస్తున్నామన్నారు. డిప్యూటీ డైరెక్టర్ ఎంవిడి మల్లేశ్వరరావు మాట్లాడుతూ మార్చినాటికి ఏలూరు పరిసర ప్రాంతాలలో ఐ ఫీడీ వనామి రొయ్యల మేత అమ్మకాల్లో ప్రగతి సాధిస్తామన్నారు. అనంతరం మొదటి వార్షికోత్సవం పురస్కరించుకుని రైతులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఈవో కె. రాజశేఖర్, డైరక్టర్లు కె.అప్పారావు, ఎ.శేషు, కెవిస్‌విడి ప్రభు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎండీ అడుసుమిల్లి వెంకట సుబ్బారావు, రైతులు, డైరక్టర్లు

చెంబుకు అంతిమ యాత్ర..!

గణపవరం, న్యూస్‌టుడే : బహిరంగ మలవిసర్జన వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమాన్ని గురువారం పట్టణంలో నిర్వహించారు. కళాశాల నుంచి పీహెచ్‌సీ వరకు చెంబు శవయాత్రను నిర్వహించి బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఆవిర్భవిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ అరుణకుమారి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నల్లి రవి, సౌజన్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.


గణపవరంలో చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు


దువ్వి హేమసుందర్ శివతాండవం, రాధామోహన్ కూచిపూడి నృత్యం, నాగమణి బుద్ధదేవ్ ఆధ్వర్యంలో మోహిని భస్మాసుర యక్షగానం సన్నివేశాలు

అలరించిన సాంస్కృతిక హేల

అగ్రహారం, ఏలూరు సాంస్కృతిక న్యూస్‌టుడే: హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో అగ్రహారంలోని ప్రఖ్యాత నాట్యాచార్య కోరాడ నరసింహారావు 10వ వర్థంతి సందర్భంగా ఆయన శిష్యులు అగ్రహారంలోని వైఎంహెచ్ఏ హాలులో గురువారం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆహూతులను రంజింపజేశాయి. అలగరి నాగమణి శిష్యబృందం ప్రదర్శించిన మోహినిభస్మాసుర కూచిపూడి యక్షగానం, ముంబాయికి చెందిన డాక్టర్ రాధామోహన్ తరంగ నృత్యం, డి.హేమసుందర్ శిష్యబృందం శివతాండవం, పాల్వంచకు చెందిన భవ్యశ్రీ రామదాసు కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా నృత్యకళాకారిణి డాక్టర్ శాంతిమోహన్, అలగరి నాగమణి, సంగీత విద్వాంసుడు బుద్ధదేవ్‌లను కళాకారులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. వైఎంహెచ్ఏ ట్రస్టుబోర్డు అధ్యక్షుడు వేణుగోపాల్ లునాని, ప్రధాన కార్యదర్శి కె.వి.సత్యనారాయణ, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పాలడుగు మురళీశ్యాం, తదితరులు పాల్గొన్నారు. తొలుత కోరాడ నరసింహారావు చిత్రపటానికి కళాకారులు పుష్పమాలలు వేసి అంజలి ఘటించారు.

కొండ గ్రామాలను ఖాళీ చేయించే ఆలోచనలో కేంద్రం

స్పందించిన ఎమ్మెల్యే మొడియం

స్పందనకు స్పందనం

పోలవరం, న్యూస్‌టుడే: పాపికొండల అభయారణ్యాన్ని కేంద్ర వన్యప్రాణి విభాగం జాతీయ పార్కుగా ప్రకటించిన నేపథ్యంలో కొండలపై ఉన్న గిరిజన గ్రామాలను కిందకు తరలించే ఆలోచనలో ఉన్నారని, అందుకే రహదారుల నిర్మాణానికి అభ్యంతరం చెబుతున్నారని పోలవరం శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు తెలిపారు. పోలవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులపై ఈనాడులో 'ఓ దేవుడా ఎగిరే వరమివ్వు' శీర్షికన వచ్చిన వార్తపై ఆయన గురువారం స్పందించారు. అడవి పుత్రులకు దారీ తెన్ను కనిపించక ప్రమాదాల బారిన పడి తనువులు చాలిస్తున్న విషయమై ఆయన మాట్లాడారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితో మాట్లాడి రాకపోకలకు వీలుగా ఏమి చేయాలి అన్న దానిపై వెంటనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

ఫిర్యాదులతో సరి...!

2015 మే నుంచి - 2017డిసెంబరు మధ్య కాలంలో జిల్లాలో మీకోసం దరఖాస్తులు	
దరఖాస్తులు	- 9,57,697
పరిష్కరించినవి	- 8,63,074
పరిష్కార శాతం	- 90.12 శాతం

★ 'మీ కోసం' అర్జీల పరిస్థితి
★ పరిష్కారానికి నోచుకోని సమస్యలు
★ అధికారుల తీరుతో విసిగిపోతున్న బాధితులు

★ చింతలపూడి మండలం యర్రగుంటపల్లికి చెందిన ఒక వ్యక్తి ఇళ్లు కట్టకుండానే కట్టినట్లుగా చూపి హౌసింగ్ అధికారులు బిల్లు మంజూరు చేసి నిధులు దుర్వినియోగం చేశారంటూ మీకోసంలో అదే గ్రామానికి చెందిన గొడ్ల శిరోమణి ఫిర్యాదు చేసింది. ఎందుకు ఫిర్యాదు చేశావు.. ? దరఖాస్తు వెనక్కి తీసుకోమంటూ ప్రస్తుతం మండల ఇన్‌ఛార్జి హౌసింగ్ అధికారి దౌర్జన్యం చేస్తున్నారని ఆమె తిరిగి అంతర్జాలం ద్వారా మీకోసంలో ఫిర్యాదు చేసింది. ఏ అధికారి మీద మహిళ ఫిర్యాదు చేసిందో ఆ అధికారి వద్దకే సమస్య దరఖాస్తును తిరిగి పంపటంతో సదరు అధికారి దరఖాస్తురాలితో రాజీ ప్రయత్నాలు చేస్తున్నాడు.

★ చింతలపూడి మండలం సీతానగరం గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్ గ్రామంలోని పాఠశాల భవన నిర్మాణ పనులు సగంలోనే ఆపేయడంతో మీ కోసంలో ఫిర్యాదు చేశాడు. 20 రోజుల తరువాత అధికారులు వచ్చి పాఠశాలను చరవాణిలో ఫొటో తీసి సమస్య పరిష్కారమవుతుందని చెప్పి వెళ్లిపోయారు. తరువాత ఈ సమస్యను పట్టించుకున్న నాథుడే లేడు....

... జిల్లాలో కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మీ కోసం కార్యక్రమంలో ఫిర్యాదుల పరిస్థితి ఇది. దీంతో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు సమస్యలను తీర్చడంలో చొరవ చూపడం లేదని బాధితులు వాపోతున్నారు.

చింతలపూడి గ్రామీణ, న్యూస్‌టుడే

ప్రతి సోమవారం జిల్లా కేంద్రం ఏలూరులో, ఆయా మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న 'మీ కోసం' కార్యక్రమాల్లో వస్తున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిష్కరించడంలో సరైన చొరవ చూపటం లేదు. జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని స్థాయిలలో అధికారులను అనుసంధానం చేస్తూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కంప్యూటరీకరణ చేసి, పరిష్కరించేలా మీకోసం ఏర్పాటు చేశారు. ప్రతి సోమవారం ఆయా మండల కేంద్రాలు, ఏలూరు కలెక్టర్‌లో ఏర్పాటు చేస్తున్న మీకోసంలో దరఖాస్తులు అందించేందుకు వేలాది మంది ఎన్నో వ్యయ ప్రయాసలతో వెళ్తుంటారు. తమ కష్టాలు తీరతాయనే ఆశతో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆయా కేంద్రాల వద్ద వరుసలో నిల్చుని అర్జీలను అధికారులకు సమర్పిస్తున్నారు. అయితే వీటిలో 60 శాతం సమస్యలు మాత్రమే పరిష్కారమవుతున్నాయి. ఇంకో 20 శాతం పనులు చేయకుండానే చేసినట్లు అధికారులు తప్పుడు ధ్రువీకరణలు నమోదు చేస్తున్నారు. మరో 20 శాతం సమస్యల పరిష్కారానికి విధానపరమైన నిర్ణయాలు అడ్డుగా ఉండటంతో కావడం లేదని పేర్కొంటున్నారు. అర్జీదారుని పిలిచి వారితో చరవాణిలో ఫొటో దిగి సమస్య పరిష్కారం అయినట్లు మరికొన్ని చూపిస్తున్నారని అభియోగాలు నమోదవుతున్నాయి.


మీకోసంలో దరఖాస్తు చేస్తున్న అర్జీదారులు

కీలకశాఖల్లో జాడ్యం...

మీ కోసంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడంలో రెవెన్యూశాఖ పాత్ర కీలకం. ఎంపీడీవో, తహశీల్దార్‌లు అర్జీలను స్వీకరించి వీటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం రోజులు గడుస్తున్నా పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదు. ఒక్కసారి సమస్య పరిష్కారం కోసం దరఖాస్తు చేసిన బాధితుడు పదే పదే సోమవారం మీకోసంకు వస్తుండటం గమనార్హం. ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించినవే ఈతరహాలో ఉంటున్నాయి. మీకోసంకు వస్తున్న అర్జీల్లో 50 శాతం రెవెన్యూశాఖకు చెందినవే ఉంటున్నాయి. ఆ తర్వాత స్థానాల్లో పౌరసరఫరాల శాఖ, గృహనిర్మాణశాఖల అర్జీలు ఎక్కువగా వస్తున్నాయి. ఈ శాఖలకు చెందిన అధికారులు సత్వర పరిష్కారానికి ఆసక్తి చూపడం లేదు. జిల్లాలో 2015 నుంచి 2017 మధ్య కాలంలో రెవెన్యూశాఖకి చెందిన అర్జీలు 2.50 లక్షలకు పైగానే వచ్చాయి. వీటిలో ఇప్పటికీ 16 వేలకు పైగా అర్జీలు పెండింగ్‌లోనే ఉన్నాయి. గృహనిర్మాణశాఖలో 80 వేలకు పైగా దరఖాస్తులు వస్తే వాటిలో 90 శాతం పరిష్కరించినట్లు చూపుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం బాధితులు గగ్గోలు పెడుతున్నారు. ప్రతి మండల కేంద్రంలో వారం వారం కనీసం 20 దరఖాస్తులు వస్తున్నాయి. జిల్లా మొత్తం మీద వెయ్యికి పైగా దరఖాస్తులు ఒక్క వారంలోనే వస్తున్నాయంటే 'మీకోసం' ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారుల హాజరు కూడా మొక్కుబడిగా ఉంటోంది.

గోడు వినరు...

గ్రామీణ ప్రాంత ప్రజలు మీకోసంలో పెట్టిన అర్జీలు చాలా వరకు పరిష్కారం కావడం లేదు. అధికారులు తూతూ మంత్రంగా ఈ దరఖాస్తులపై విచారణ చేసి, మూసేస్తున్నారు. కొంత మంది అధికారులు అసలు సమస్యకు సంబంధమే లేని సమాధానాలు అర్జీదారులకు ఇస్తూ కాలక్షేపం చేస్తున్నారు. అర్జీదారులతో చరవాణిలో ఓ చిత్రం తీసి త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పి వెళ్లిపోతున్నారు. ఒకే సమస్యపై అర్జీదారులు ఒకసారి మండల కేంద్రంలో, ఇంకోసారి జిల్లా కేంద్రంలో, మరోసారి 1100కు కాల్ చేసి చెబుతుండటం పరిస్థితికి అద్దం పడుతోంది.

ఇప్పటికి మూడు సార్లు దరఖాస్తు చేశాను

మా కాలనీలో అపార్ట్‌మెంట్ నుంచి వస్తున్న మురుగు నీటిపై మీకోసంలో దరఖాస్తు చేసినా స్పందన లేదు. అధికారులు ఏ మాత్రం చొరవ చూపడం లేదు. ఫిర్యాదు చేసిన ప్రతిసారి వచ్చి చూసి వెళ్లడమే కాని ఫలితం ఉండటం లేదు.

- సర్వేశ్వరరావు, మారుతీనగర్, చింతలపూడి

1100కు కాల్ చేసినా..



మా గ్రామంలో రేషన్ దుకాణంపై పలు మార్లు మీకోసంలో ఫిర్యాదు చేశాను. అక్కడ పరిష్కారం కాకపోవడంతో 1100 నంబర్‌కు కాల్ చేశాను. అయినా ఏ మాత్రం స్పందన లేదు. ఏదో నామమాత్రంగా నన్ను మండల రెవెన్యూ అధికారులు పిలిచి మాట్లాడారే తప్ప సమస్య పరిష్కారం కాలేదు.

-టి.వెంకటరావు,చింతలపూడి.

నామమాత్రంగా మీ కోసం



మండల కేంద్రాలలో నామమాత్రంగా 'మీ కోసం' నిర్వహిస్తున్నారు. దరఖాస్తుదారుల నుంచి అర్జీలను తీసుకుని ఆన్‌లైన్ చేయడమే కాని వాటిని పరిష్కరించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో 50 శాతమే పరిష్కారమవుతున్నాయి.

- ఆర్నేపల్లి అప్పారావు, లోక్‌సత్తా కన్వీనరు

అధికారులు సక్రమంగా హాజరుకావడం లేదు



మండల కేంద్రాలలో మీ కోసంకు ప్రభుత్వ అధికారులు సరిగా హాజరు కావడం లేదు. సగం మంది అధికారులు మాత్రమే వచ్చి మధ్యాహ్నం వరకు ఏదో కాలక్షేపంగా కూర్చుని వెళ్లిపోతున్నారు. ఆయా శాఖలకు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులకు సమయం ఉండడం లేదు. కొందరు అధికారులు అర్జీదారులతో ఫోటోలు దిగి సమస్య పరిష్కారమైనట్లు చూపెడుతున్నారు.

- ఆర్‌వీవీయస్ సత్యనారాయణ, చింతలపూడి

బీఎస్‌ఎన్‌ఎల్ పూర్తి టాక్‌టైమ్

ఏలూరు సాంస్కృతిక, న్యూస్‌టుడే: బీఎస్‌ఎన్‌ఎల్ ప్రమోషనల్ ఆఫర్‌గా ప్రీపెయిడ్ సెల్‌టాపప్‌పై పూర్తి టాక్‌టైమ్ ఇస్తోందని బిఎస్‌ఎన్ఎల్ జీఎం కెఎస్‌వరప్రసాద్ తెలిపారు. రూ. 110 టాప్‌అప్, రీఛార్జీ కూపన్లపై 2018 ఫిబ్రవరి 3వ తేదీవరకు పూర్తి టాక్‌టైమ్ పొందవచ్చునన్నారు.

ధర్నాల విజయవంతానికి పిలుపు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ పింఛను సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న జిల్లాలోని పాత తాలూకా కేంద్రాల వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఐ. రాజగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీఏ సాల్మన్‌రాజు ప్రకటనలో పిలుపునిచ్చారు. అలాగే ఫిబ్రవరి 10న ఏలూరులో నిర్వహించనున్న ప్రదర్శన, కలెక్టరేట్ వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమాలను జయప్రదంచేయాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ముంపు పరిధిలోని గ్రామాలకే పరిహారం

ఉపకలెక్టర్ హరేంద్రియప్రసాద్

నార్లవరం (వేలేరుపాడు), న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలకే పునరావాస పరిహారం అని, ముంపులో లేని గ్రామాలకు, ప్రజలకు పరిహారం ఇచ్చే ప్రసక్తే లేదని కుక్కునూరు ఉపకలెక్టరు ఎంఎన్. హరేంద్రియప్రసాద్ స్పష్టం చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా వేలేరుపాడు మండలం నార్లవరం గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పునరావాస పరిహారం ప్రభుత్వం కేవలం ముంపు గ్రామాలకే పరిమితం చేసిందని, ఈ విషయంపై ఎటువంటి అపోహలకు తావులేదని అన్నారు. ముంపులో లేని గ్రామాల్లోని రహదారులు, పక్కా గృహాలు, ఇతర మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ సర్వే చేయని ముంపులోని భూములకు సంబంధించి తమకు అందిన వినతుల మేరకు శుక్రవారం నుంచి సర్వే చేయిస్తామని చెప్పారు. అంతేగాక ఇప్పటికే సర్వే, అవార్డు విచారణ పూర్తయి పరిహారం నగదు బ్యాంకుల్లో జమ కాని 102 ఖాతాలకు గాను ఇటీవల 80 ఖాతాలకు నగదు జమ చేశామని వివరించారు. మిగిలిన 20 ఖాతాలకు మరో వారం, పది రోజుల్లో పరిహారం సొమ్మును


మాట్లాడుతున్న ఉప కలెక్టర్ ఎంఎన్ హరేంద్రియప్రసాద్

వారి ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. పునరావాస పరిహారం జాబితాలో గల్లంతైనట్లు సుమారు 8 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రస్తుతం ఆ దరఖాస్తులు పరిశీలన చేయిస్తున్నామని తెలిపారు. మరో రెండు నెలల్లో క్షేత్రస్థాయిలో విచారించి అర్హుల జాబితా ప్రకటిస్తామని వివరించారు. సర్పంచి కుంజా సమత అధ్యక్షతన జరిగిన సభలో మండల ప్రత్యేకాధికారి కె. ఆనంద్‌బాబు, తహశీల్దారు పి. రవికుమార్, ఎంపీడీవో వై. అపర్ణ, వెలుగు ఏపీఎం నాగసుబ్రమణ్యం, ఈవోపీఆర్డీ శ్రీహరి, వైద్యాధికారి రాజీవ్, తెదేపా మండల అధ్యక్షుడు చీమల వెంకటేశ్వర్లు, దుద్దుకూరి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆటో నడుపుతూ డ్రైవర్ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆటో నడుపుతూ అస్వస్థతకు గురైన డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు నగరంలో గురువారం జరిగింది. స్థానికులు, కుటుంబసభ్యుల వివరాల మేరకు.. పెదవేగి మండలం అమ్మపాలెంకు చెందిన రేమెల్లి రాజారావు అలియాస్ ఏబేలు(36) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న రాజారావుకు ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించామని.. మందులు వాడుతున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిత్యం ఏలూరులో ఆటో నడిపి సాయంత్రం ఇంటికి చేరతాడన్నారు. గురువారం ఏలూరులో ఆటో నడుపుతుండగా ప్రభుత్వాసుపత్రి సమీపంలోని ఓ టీ దుకాణం వద్దకు రాగానే అతను అస్వస్థతకు గురై ఆటో ఆపి కిందకు పడ్డాడు. అక్కడున్న స్థానికులు అతన్ని సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి చేర్చగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. గుండెపోటు రావటంతోనే చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులు ఇంటికి తరలించారు.

2019 నాటికి పోలవరం పూర్తి చేయాల్సిందే

ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌బాబు

పోలవరం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం విషయంలో దోబూచులాట మానుకుని వారిచ్చిన మాట ప్రకారం 2019 నాటికి పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాత్రు సుధాకర్‌బాబు డిమాండు చేశారు. పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా పాదయాత్ర గోడపత్రాలను గురువారం పోలవరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన ధవళేశ్వరంలోని కాటన్ విగ్రహం నుంచి పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి చేపట్టనున్న పాదయాత్రను పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభిస్తారని అన్నారు. పాదయాత్ర పదో తేదీకి పోలవరం ప్రాజెక్టుకు చేరుకుంటుందని, ఇక్కడ జరిగే సామూహిక సత్యాగ్రహంలో పార్లమెంటులోని ప్రతిపక్షనేత మల్లికార్జునఖర్గే పాల్గొంటారన్నారు. ప్రాజెక్టు నిర్మాణ తీరుతో పాటు నిర్వాసితుల సమస్యలను ఆయన తెలుసుకుని పార్లమెంటులో ప్రస్తావిస్తారని తెలిపారు. ముంపు మండలాల్లోని బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందజేయాలని సుధాకర్‌బాబు డిమాండు చేశారు. ముందుగా ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కంగాల పోసీరత్నం, పోలవరం, గోపాలపురం మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, మద్దాల సానరీ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరామ్, ఎదురేసి వెంకట్రావు, కర్రిబండి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ మహా పాదయాత్ర గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుధాకర్‌బాబు

JUNIOR INTER
Chemistry

ప్రతిభ

One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithams & square root based calculations for excellent score.

What is 'Compressibility factor'?





Writer:
ANS Sankara Rao
Subject Expert

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\,nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\,nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of $CO_2 = 30.98$°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas Z = 1. $Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\,H_2O_2 \rightarrow 2\,H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x + 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2N_2$

$N_1 = \frac{V_2 N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N

Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of 0.1 M $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta G°$?

A: $\Delta G° = -2.303\,RTlog\,K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atm pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\,CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\,H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2(g) + 3\,H_2(g) \rightleftharpoons 2\,NH_3(g)$

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3(s) \rightleftharpoons CaO(s) + CO_2(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{36.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

$pH = -\log[H^+]$

$pH = -\log[5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

$pOH = -\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore pH = 14 - pOH = 14 - 6.96 = 7.04$

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

$pOH = -\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

$pH = 14 - pOH = 14 - 1 = 13$

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

$pH = -\log[H^+]$

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = pk_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore pH = 14 - pOH$

$= 14 - 5.8 = 8.2$

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic A*l*Cl_3, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & A*l*Cl_3

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

గిట్టుబాటు ఆశ.. సొమ్ములు రాక నిరాశ

న్యూస్‌టుడే, దేవరపల్లి

గిట్టుబాటు ధర లభిస్తుందని, సత్వరమే సొమ్ము దక్కుతుందని నమ్మిన మినుముల రైతులకు నిరాశే ఎదురవుతోంది. పంట విక్రయించి నెల రోజులు దాటినా సొమ్ము చేతికి అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మార్క్‌ఫెడ్ జిల్లావ్యాప్తంగా అయిదు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా రైతులు 2 వేల టన్నుల మినుములను విక్రయించారు. రోజులు గడిచినా సొమ్ము అందక.. రెండో పంటకు పెట్టుబడి దక్కక గగ్గోలు పెడుతున్నారు.

గంటల్లో ఇస్తామని నెల దాటినా ఇవ్వరు

గగ్గోలు పెడుతున్న మినుముల రైతులు

మినుము పంట సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఆశయంతో ప్రభుత్వం మినుములు కొనుగోలు చేసింది. మార్క్‌ఫెడ్ జిల్లాలోని అయిదుచోట్ల ఈ ఏడాది మినుముల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఆ సమయంలో వ్యాపారులు క్వింటా మినుములకు రూ.3800 నుంచి రూ.4200 చొప్పున ధర చెల్లిస్తున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వారికి క్వింటాకు రూ.5400 చొప్పున చెల్లిస్తామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు నాగమల్లిక కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ సమయంలో ప్రకటించారు. ఎక్కువ ధర ఇవ్వడంతో పాటు సొమ్ములను సత్వరమే ఇస్తామని చెప్పడంతో మినుము పంట సాగు చేసిన రైతులు సంతోషించారు. అధికారుల మాటలు నమ్మిన రైతులు కొద్దిరోజుల వ్యవధిలో జిల్లాలోని అయిదు కొనుగోలు కేంద్రాల్లో కలిపి 2 వేల టన్నుల మినుములు విక్రయించారు. దేవరపల్లి మండలం పల్లంట్ల, తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామాల్లో నవంబరు 21వ తేదీన మినుముల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అదేవిధంగా నల్లజర్ల, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లోనూ మినుముల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతుల నుంచి మినుములను సేకరించారు. సొమ్ములు చెల్లించే విషయాన్ని మాత్రం మరిచారు.



పల్లంట్లలో మినుముల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం (పాతచిత్రం)

రెండు వేల టన్నుల సేకరణ

జిల్లాలో ఏర్పాటు చేసిన అయిదు కేంద్రాల ద్వారా 2 వేల టన్నుల మినుములను అధికారులు సేకరించారు. వాటికి సంబంధించి సుమారు రూ.11 కోట్లను రైతులకు చెల్లించాల్సి ఉంది. కానీ సకాలంలో సొమ్ములు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులను నమ్ముకునే కంటే వ్యాపారులను ఆశ్రయించి వారిచ్చిన ధరకు మినుములు విక్రయించుకోవడమే మేలనే పరిస్థితిని తీసుకువచ్చారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెండో పంటకు పెట్టుబడి ఎలా?



సార్వాలో పండిన మినుములను విక్రయించిన సొమ్ములు చెల్లించకపోతే రెండో పంటకు పెట్టుబడి ఏవిధంగా పెట్టగలుగుతాం. 48 గంటల్లో ఖాతాల్లో సొమ్ములు వేస్తామని చెప్పారు. నెల దాటినా వేయలేదు.

- నలమాటి బాలకృష్ణ, రైతు, పల్లంట్ల

25 బస్తాలు విక్రయించా



పల్లంట్లలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో 25 బస్తాల మినుములను విక్రయించా. సొమ్ములు ఎప్పుడిస్తారో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పంట కోసం చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి.

-ఆచంట సూరిబాబు, రైతు

కౌలు కోసం ఒత్తిడి చేస్తున్నారు



భూమిని కౌలుకు తీసుకుని మినుము పంట సాగుచేశా. 40 క్వింటాళ్ల మినుములను విక్రయించా. రూ.2.16 లక్షలు పెట్టుబడి పెట్టా. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు ప్రతిఫలం రాకపోతే ఎలా? కౌలు సొమ్మును వెంటనే ఇవ్వాలంటూ భూయజమాని ఒత్తిడి చేస్తున్నారు.

-నలమాటి కిషోర్, కౌలురైతు, పల్లంట్ల

త్వరలోనే చెల్లిస్తాం

జిల్లాలోని అయిదుచోట్ల మా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మినుములను విక్రయించిన రైతులకు త్వరలోనే సొమ్ములు చెల్లిస్తాం. రైతులు ఇచ్చిన బ్యాంకు ఖాతాలు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లు సరిపోలకపోవడం, కొందరు రైతులు ఖాతా సంఖ్యలను తప్పుగా ఇవ్వడం వల్ల సొమ్ముల చెల్లింపులో జాప్యం జరిగింది. ముందుగా ప్రకటించిన ప్రకారం 48 గంటల్లో ఇవ్వలేకపోయినా సొమ్ములు త్వరలో వస్తాయి. రాష్ట్రంలో ఎక్కడా ఇవ్వలేదు. రైతులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు.

-నాగమల్లిక, జిల్లా మేనేజరు, మార్కెఫెడ్, ఏలూరు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు రఫీయుల్లాబేగ్

పోలవరం సాధనకు..

7, 8, 9 తేదీల్లో కాంగ్రెస్ మహాపాదయాత్ర

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహాపాదయాత్ర కార్యక్రమం ఈనెల 7, 8, 9 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు సాగుతుందని, 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్ చెప్పారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. 2018-19 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచేయాలని, రాష్ట్రానికి ఆర్థికభారం లేకుండా కేంద్రమే పోలవరాన్ని పూర్తిచేయాలని, నిర్వాసితులకు పూర్తిన్యాయం చేయాలని, పోలవరం పనుల్లో పూర్తినాణ్యత పాటించాలనే డిమాండ్లతో మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పాదయాత్రకు 13 జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, పీసీసీ, డీసీసీ నాయకులు పాల్గొంటారని, వీరితోపాటు పాదయాత్రను పాండిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభిస్తారని, చివరి రోజున లోక్‌సభలో కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే పాదయాత్రలో పాల్గొంటారని వివరించారు. 2013లో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కొన్ని చట్టాలను చేసిందని, నిర్వాసితులకు మార్కెట్ రేటుకు నాలుగు రెట్లు అదనంగా ఇవ్వాలని, సోనియా చేసిన ప్రతిపాదనలను, నిర్ణయాలను అమలు చేయాలన్నారు. జాతీయ కాంగ్రెస్ మత్స్య విభాగం ప్రధాన కార్యదర్శి గొల్లా జోగిరాజు, డీసీసీ కార్యదర్శి దారం బాబూరావు, నెరుసు రాంబాబు, జిల్లా కార్యదర్శి దండుబోయిన చంద్రశేఖర్, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు రిజ్వాన్, దాసరి రామ్‌ప్రసాద్, వెంకటేశ్వరరావు, సేవాదల్ ఛైర్మన్ డీసీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహాపాదయాత్ర సాగేదిలా..

☛ ఈనెల 7న 10 గంటలకు తూర్పుగోదావరి జిల్లాలో పాదయాత్ర ప్రారంభమవుతుంది. పుదుచ్చేరి ముఖ్యమంత్రి పాదయాత్రను ప్రారంభిస్తారు. సాయంత్రం 4గంటలకు కొవ్వూరు టోల్‌గేట్ వద్ద జాతీయ, రాష్ట్ర నాయకులకు డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు స్వాగతం పలుకుతారు. రాత్రి కొవ్వూరులో బసచేస్తారు.

☛ 8న ఉదయం 7.30గంటలకు కొవ్వూరు నుంచి పాదయాత్ర ప్రారంభమై దొమ్మేరు మీదుగా సాగుతుంది. 12.30గంటలకు కాపవరంలో మధ్యాహ్నం భోజనం. ఒంటి గంటకు మినీమీటింగ్ ఉంటుంది. సాయంత్రం 4గంటలకు ధర్మవరంలో టీ బ్రేక్. సాయంత్రం 5.30గంటలకు బల్లిపాడులో రాత్రి బస.

☛ 9న ఉదయం 7.30 గంటలకు బల్లిపాడు నుంచి పాదయాత్ర తిరిగి ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 12గంటలకు తాళ్లపూడిలో మినీమీటింగ్ జరుగుతుంది. తర్వాత తాళ్లపూడి, ప్రక్కిలంక మీదుగా యాత్ర సాగుతుంది. 12.30గంటలకు తాడిపూడిలో మధ్యాహ్నం భోజనం. సాయంత్రం 5.30గంటలకు పట్టిసీమలో రాత్రి బస ఉంటుంది.

☛ 10న ఉదయం 7.30గంటలకు పట్టిసీమ నుంచి పాదయాత్ర ప్రారంభమై 9.30గంటలకల్లా సమావేశ సభాస్థలి వద్దకు చేరుతుంది. 9.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పోలవరంలో సత్యాగ్రహ దీక్ష. 2.30గంటలకు మధ్యాహ్నం భోజనం, సాయంత్రం 3 గంటలకు పోలవరం డ్యామ్ స్పిల్‌వే వరకు సందర్శన.

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన అధికారికంగా ఖరారైంది. ఆయన ఈనెల 8న ఉదయం 10.45 గంటలకు పోలవరంలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు ప్రాజెక్టు పనుల ప్రగతిని పరిశీలించి.. అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం 1.15 గంటలకు బయలుదేరి 1.30 గంటలకు తాళ్లపూడి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు అక్కడ నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.45 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 5.30 గంటలకు అమరావతి చేరుకుంటారు.

మంత్రి లోకేష్ పర్యటన సాగేదిలా..

రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 5న మధ్యాహ్నం 1.15 గంటలకు పాలకొల్లు చేరుకుని స్థానిక గాంధీబొమ్మ సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు యలమంచిలి మండలం అడవిపాలెం చేరుకుని నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, మధ్యాహ్నం 1.45 గంటలకు యలమంచిలి మండలం శిరగాలపల్లి వద్ద నిర్మించిన ఆర్ అండ్ బీ రహదారిని, మధ్యాహ్నం 2 గంటలకు కట్టుపాలెం వద్ద నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు. 2.15 గంటలకు పాలకొల్లులో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి నరసాపురం వెళతారు. 3.45 గంటలకు నరసాపురంలో సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను, సాయంత్రం 4 గంటలకు మొగల్తూరులో 34 నివాసిత ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు నిర్మించిన సమగ్ర మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు బయలుదేరి తూర్పుగోదావరి జిల్లా వెళతారు.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. పి. పద్మజ, బెంగళూరు; 2. ఇ. నాగకుమారి, నందికొట్కూరు; 3 ఏ. జ్యోత్స్న, శ్రీరాంనగర్ కాలనీ; 4. వకుళా దేవి, గుంటూరు; 5. కె. దుర్గామీనా, కాకినాడ; 6. జి. విజిత, యర్రగుంట్ల, కడప; 7. టి. కళ్యాణి, ప్రొద్దుటూరు; 8. టి. వల్లీసాయి, ఉయ్యూరు; 9. టి. అనురాధ, గుంటూరు; 10. టి. విజయలక్ష్మి, చిలకలూరిపేట. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్ చూడవచ్చు.

7న హ్యాండ్‌బాల్ ఎంపికలు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న ఉదయం 10 గంటలకు స్థానిక సురేష్‌చంద్ర బహుగుణ పోలీసు పాఠశాల మైదానంలో జిల్లాస్థాయి పురుషుల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్ఎం లెనిన్, టి. కొండలరావు ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.

నేడు చంద్రన్న వైద్య సేవలు అందే ప్రాంతాలు

పోడూరు, న్యూస్‌టుడే: ఆచంట సీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం చంద్రన్న వైద్య (104) సేవలు అందించనున్నట్లు 104 వైద్యాధికారి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం కొడమంచిలి, మధ్యాహ్నం మెట్లపాలెం ప్రాంతాలను సందర్శిస్తామన్నారు.

సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద ఇటీవల ఏడు సీసీ రోడ్లు నిర్మించారు. గురువారం విజిలెన్స్ అధికారులు వీటి నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయా రోడ్లపై నమూనాలను సేకరించారు. వీటిని ప్రయోగశాలలో పరీక్షిస్తామని వారు తెలిపారు. అధికారుల బృందంలో విజిలెన్స్ డీఈ నగవర్మరాజు, ఏఈలు రామరాజు, సుబ్బరాజు, మణికుమార్ ఉన్నారు.

ఈనాడు.. మీకోసం

న్యూస్‌టుడే - చెరుకువాడ, పెనుగొండ (పెనుగొండ)

అసంపూర్తి రహదారితో అవస్థలు



సమస్య: చెరుకువాడ రామాలయం వీధిలో రహదారిని నిర్మించి కొంత మేర వదిలివేశారు. వదిలి వేసిన ప్రాంతం అధ్వానంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.

- దరిసాల వెంకట్రావు, చెరుకువాడ

సమాధానం: రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతాను.

- జి.వి.వి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి,పెనుగొండ

డ్రెయిన్ నిర్మించాలి...



సమస్య: పెనుగొండ రాజగూడెంలో సామాజిక భవనం ఎదురుగా బాలకృష్ణవీధిలో డ్రెయిన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.

- తానేటి బాలకృష్ణ, పెనుగొండ

సమాధానం: పరిశీలించి చర్యలు చేపడతాను.

- జి.వి.వి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి,పెనుగొండ

నూతన బస్టాండు నిర్మించాలి..



సమస్య: పంచాయతీ ఆధ్వర్యంలో శిథిలావస్థకు చేరిన పెనుగొండ బస్టాండ్ తొలగింపు చర్యలు చేపట్టారు.. ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్టాండ్ నిర్మించాలి. **- సూర్నీడి వెంకటేశ్వరరావు, సీపీఎం మండల కార్యదర్శి, పెనుగొండ**

సమాధానం: కొత్త బస్టాండ్ నిర్మాణానికి రూ.25 లక్షలతో ప్రతిపాదన చేసి ఉన్నతాధికారులకు పంపాం. త్వరలోనే బస్టాండ్‌ను నిర్మిస్తాం. **- జి.వి.వి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పెనుగొండ**

మీరూ పంపొచ్చు

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరిస్తూ.. వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

దిగువ నంబరుకు పంపొచ్చు..

ఆచంట 80085 74467

పోడూరు 97010 69969

తెరపై పాఠం.. మదిలో నిక్షిప్తం..

న్యూస్‌టుడే - పెనుగొండ

విద్యార్థులు తరగతి గదిలో వినే పాఠాలను మరవొచ్చు. కానీ అవే పాఠ్యాంశాలను ఆకర్షణీయంగా ప్రొజెక్టర్ సాయంతో తెరపై చూపిస్తే చిరకాలం గుర్తుంచుకుంటారు. గతంలో ఇలాంటి సాంకేతికత కేవలం కార్పొరేట్ పాఠశాలల్లోనే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లోనూ డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నారు. పెనుగొండ మండలంలోని దేవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దృశ్య, శ్రవణ తరహాలో బోధన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే ఉద్దేశంతో కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రికో సంస్థ డిజిటల్ తరగతులు నిర్వహిస్తోంది. ఈ మేరకు మండలంలోని దేవ జడ్పీహెచ్ఎస్‌కు ప్రొజెక్టర్, కంప్యూటర్, తెర, అంతర్జాల సౌకర్యం కల్పించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పాఠాలను దృశ్య రూపంలో తెరపై ప్రదర్శిస్తున్నారు. వీటికి సంబంధించిన సీడీలను అధికారులు సమకూర్చారు. ఇద్దరు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, సాంకేతిక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

మెరుగవుతున్న విద్యార్థులు...

చదువులో వెనకబడిన విద్యార్థులు సైతం డిజిటల్ పాఠాలు ప్రారంభించాక ఎంతో మెరుగయ్యారని ఉపాధ్యాయులు అంటున్నారు. గతంలో సీ, డీ గ్రేడ్‌లో ఉండే విద్యార్థులు ఏ, బీ గ్రేడ్‌లు సాధిస్తున్నారు. క్షేత్రమితిలో 3డీ బొమ్మలను బాగా అర్థం చేసుకుంటున్నారు. ప్రతి అంశాన్ని విశ్లేషణాత్మకంగా ఆలోచించే సామర్థ్యాన్ని సాధిస్తున్నారు.



దేవ జడ్పీహెచ్ఎస్‌లో డిజిటల్ తెరపై బోధన

సామాన్య, సాంఘికశాస్త్రంలోని పటాలు, భాగాలు సులభంగా గుర్తుంటున్నాయని విద్యార్థులు చెబుతున్నారు.

పాఠాలు ఆసక్తిగా ఉన్నాయి..



దృశ్య శ్రవణ విధానంలో బోధిస్తున్న పాఠాలు ఆసక్తిగా ఉన్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ విషయాలు నేర్చుకుంటున్నాం. చిత్రాలు చూసిన తరువాత తోటి స్నేహితులతో చర్చిస్తున్నాం.

- పి.జ్యోత్స్న, 8వ తరగతి

ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు..



రోజూ డిజిటల్ పాఠాలు బోధించడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పాఠ్యపుస్తకంలోని అంశాలతో పాటు మాకు తెలియని కొత్త విజ్ఞాన విషయాలను తెలుసుకుంటున్నాం. **- జి.రామలక్ష్మి, 8వ తరగతి**

విశ్లేషణాత్మకంగా వివరించే అవకాశం..



పాఠాల్లో వచ్చే అంశాలపై వివరంగా విద్యార్థులకు చెప్పాలనుకున్నా నల్లబల్ల (బ్లాక్‌బోర్డు)పై సాధ్యపడేది కాదు. ప్రస్తుతం ప్రొజెక్టర్ సాయంతో విశ్లేషణాత్మకంగా వివరించే అవకాశం ఏర్పడింది. గతంలో కంటే విద్యార్థులు గణితంలో ఎంతో మెరుగయ్యారు.

- ఎ.ప్రవీణ్‌కుమార్, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా...



డిజిటల్ తరగతులతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పాఠాలు బోధిస్తున్నాం. విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే అంశాలను ప్రదర్శిస్తున్నాం. ఈ తరహా బోధన వల్ల బలమైన పునాది ఏర్పడి విద్యార్థులు ఉన్నత విద్యలోనూ రాణించేందుకు తోడ్పడుతుంది.

- వి.బాబురావు, ప్రధానోపాధ్యాయుడు, దేవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో...



దేవ జడ్పీహెచ్ఎస్‌లో ప్రస్తుతం డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నాం. సానుకూల ఫలితాలు రావడంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఒక్కో పాఠశాలలో రెండు తరగతులను డిజిటల్‌గా మార్చనున్నారు.

- మిర్యాల కృష్ణారావు, మండల విద్యాశాఖాధికారి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

వద్దిపర్రు (పోడూరు), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని సర్పంచి గెద్దాడ భవాని ప్రసాద్ అన్నారు. పోడూరు మండలం వద్దిపర్రు పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం 48 డ్వాక్రా సంఘాలకు వడ్డీ రాయితీ కింద మంజూరైన రూ.21.02లక్షలు, చంద్రన్న బీమా ద్వారా 85 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డి.వెంకటేశ్వరరావు, డీటీ మొహీద్దీన్, ఎంపీటీసీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు, మాజీ సర్పంచి మైలే రాజేశ్‌కుమార్, విప్పర్తి చిట్టిబాబు, పి.శేఖర్‌బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



వడ్డీ రాయితీ పత్రాలు అందజేస్తున్న సర్పంచి భవాని ప్రసాద్

శేషమ్మచెరువు, ఎ.వేమవరం (ఆచంట), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేకాధికారి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు పీవీ కొండయ్య సూచించారు. మండలంలోని శేషమ్మచెరువు, ఎ.వేమవరం, ఆచంటలో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల తదితర అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జక్కంశెట్టి గంగారత్నం, కనపాల స్వర్ణకుమారి, బీర తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

ఆచంట, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆచంటలో గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో భాగంగా పెనుగొండ గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి యాదాల ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో పాల్గొనాలి

వద్దిపర్రు (పోడూరు), న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా యువత కోడి పందేల జోలికి వెళ్లకుండా ఇతర క్రీడల్లో పాల్గొనాలని పాలకొల్లు సీఐ కె.రజనీకుమార్ సూచించారు. పోడూరు మండలంలోని వద్దిపర్రులో పోలీసుశాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జూదం, బెట్టింగ్‌కు పాల్పడి ప్రజలు అప్పుల పాలవుతున్నారన్నారు. ఎవరైనా కోడి పందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై కె.రామకృష్ణ, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న యువకులు

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

వడలి (పెనుగొండ), న్యూస్‌టుడే: కోడి పందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై బీవై కిరణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం వడలి గ్రామపంచాయితీ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామ సర్పంచి పీతల మంజుల, రామకృష్ణ, తహశీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

జిన్నూరు (పోడూరు), న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేయాలని యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం.వి.రాజశేఖర్ అన్నారు. జిన్నూరులో గురువారం ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న తలపెట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సినిమాలు

పాలకొల్లు

అడబాల థియేటర్స్ స్క్రీన్1	ఎంసిఎ
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	అమెజాన్ అడ్వంచర్స్
గీతా అన్నపూర్ణ	హలో
మారుతి	ఒక్క క్షణం
శ్రీనివాస డీలక్స్	2 కంట్రీస్
శ్రీనివాస మినీ	ఆక్సిజన్
శ్రీనివాస డిజిటల్	అదిరింది
రంజని	సారథి

వేలకొద్ది నీతులు బోధించే బదులు ఒక్క మంచి పని చేసి చూపించడం మేలు
- గాంధీజీ

ఆచంట

స్వచ్ఛ సాధనకు విద్యార్థుల ప్రతిజ్ఞ

ఆచంట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ను బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్) రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని ఆచంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆచంటలో గురువారం వారు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ విసర్జన వల్ల కలిగే నష్టాలను స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.భగవాన్‌రెడ్డి, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టపర్రు (పోడూరు), న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని సర్పంచి తంగెళ్ల వెంకటలక్ష్మి కోరారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా పోడూరు మండలం మట్టపర్రులో గురువారం విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలో ఆమె పాల్గొని మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శి పి.శేఖర్‌బాబు, మాజీ సర్పంచి కేతా వెంకట సత్యనారాయణ, వీఆర్వో టి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరుబయట మలవిసర్జన మానుకోవాలి

మాముడూరు, మార్టేరు(పెనుమంట్ర గ్రామీణ), న్యూస్‌టుడే: ఆరుబయట మల విసర్జన అలవాటు మానుకోవాలని, ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డిని వినియోగించాలని మాముడూరు, మార్టేరు సర్పంచులు కంకిపాటి లక్ష్మి, కారిపెల్లి మహాలక్ష్మి కోరారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం ఆయా గ్రామాల్లో నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మూర్తి రాజు, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ పై వంతెనపై గోతులు ఏర్పడడంతో రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెన నుంచి భారీ వాహనాలు రావడంతో వంతెనపై ఉన్న ఇనుప ఊచలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారాయి. ద్విచక్ర వాహనాలకు పంక్చర్లు పడుతున్నాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు తక్షణం మరమ్మతు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వంతెనపై బయటకు వస్తున్న ఇనుప ఊచలు

రేషన్ దుకాణాల్లో సర్వర్ సమస్యను పరిష్కరించాలి

పెనుమంట్ర గ్రామీణ, న్యూస్‌టుడే: రేషన్ దుకాణాల్లో సర్వర్ సమస్యతో లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి నేతల చిత్తరంజన్ డిమాండ్ చేశారు. పెనుమంట్రలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత మూడు రోజులుగా సర్వర్ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రేషన్ సరుకులు తీసుకోవడానికి రోజువారీ పనులు మానుకోవాల్సి వస్తుందన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

పెనుగొండ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై తమ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి రాజీలేని పోరాటం చేస్తున్నారని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త కవురు శ్రీనివాస్ అన్నారు. జగన్ చేస్తున్న ప్రజా సంకల్ప పాదయాత్రకు మద్దతుగా గురువారం పెనుగొండలో గడప గడపకు వైకాపా, పల్లెనిద్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి చంద్రమౌళీశ్వరరెడ్డి, దంపనబోయిన బాబురావు, పేరిచర్ల నాగశ్రీను, తిరుపతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వంటశాల ప్రారంభం

కరుగోరుమిల్లి(ఆచంట), న్యూస్‌టుడే: కరుగోరుమిల్లి శివారులోని ముత్యాలవారి పాలెం ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎస్ఏ నిధుల నుంచి రూ.1.5లక్షలతో నిర్మించిన వంటశాలను సర్పంచి ముత్తాబత్తుల రామచంద్రుడు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.భగవాన్, ఎస్ఎంసీ ఛైర్మన్ నక్కా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆర్వీ రావు, సత్యమణి తదితరులు పాల్గొన్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు 96186 78906





హేమ
నాగదుర్గ,
పెనుగొండ



జి. జాగృతి
వద్దిపర్రు
పోడూరు మండలం



భీమవరం

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడు తుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906


మామిడిపల్లి అన్నపూర్ణ భీమవరం


పి.దివ్య, భీమవరం


గంగవరపు సుధ, భీమవరం


సునీత


వి.పార్వతి, భీమవరం

ఎన్‌ఎస్‌ఎస్ యువజనోత్సవాలు

చినరంగనిపాలెం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని బ్రౌనింగ్ కళాశాలలో ఈ నెల 5న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్షుడు మేడిది జాన్సన్, ప్రధానాచార్యుడు రంపా ఎలీషా గురువారం తెలిపారు.

ఆటలకు అందలం..

- వీరవాసరంలో క్రీడా వికాసం
- ఉపాధి హామీలో కోర్టుల నిర్మాణం
- రూ.2 కోట్లతో ఇండోర్ స్టేడియం

కీర్తి పదిలం


దాతల సహకారంతో నిర్మించిన బాస్కెట్‌బాల్ కోర్టు

వీరవాసరం, న్యూస్‌టుడే

క్రీడాకారుల నిలయం వీరవాసరం ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ఇక్కడ క్రీడా మైదానంలో క్రీడాకారులకు ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకున్న ఎంతో మంది విద్యార్థులు క్రీడాప్రతిభతో పోలీసులుగా, రక్షణ శాఖలో, వ్యాయామోపాధ్యాయులుగా కొలువులు సాధించారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోని క్రీడాకారులు కూడా ఇక్కడికి వచ్చి శిక్షణ పొందుతుంటారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఈ ఆట స్థలానికి మరిన్ని హంగులు ఒనగూరుతున్నాయి.

వీరవాసరం ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎక్కడా లేనంత సువిశాలమైన క్రీడా మైదానం ఉంది. సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మైదానంలో నిత్యం క్రీడాకారులు వాలీబాల్, క్రికెట్, వంటి క్రీడలు ఆడుతుంటారు. పోలీసు, ఆర్మీ ఉద్యోగాలకు అవసరమైన లాంగ్ జంప్, హైజంప్, పరుగు పందెంలో శిక్షణ పొందుతుంటారు. ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకంలో క్రీడా మైదానాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఇక్కడ మైదానంలో పరుగు పందెం ట్రాక్, కబడ్డీ, వాలీబాల్ కోర్టుల ఏర్పాటు పనులు మొదలు పెట్టారు. ఇక్కడ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులతో పాటు ఎంతో మంది నిరుద్యోగ యువతకు అవసరమైన శిక్షణకు అవకాశం ఏర్పడుతుందని కొందరు గ్రామపెద్దలు ఉన్నతాధికారులను సంప్రదించారు. ఈ నేపథ్యంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు మద్దాల తాతారావు సహకారంతో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు రూ.2 కోట్లు కేటాయిస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నట్లుగా మౌఖిక ఆదేశాలు వచ్చాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.ప్రభామంజరి తెలిపారు.

దాతల సహకారం

ఎంఆర్‌కే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం ఎనలేనిది. ఇటీవల గ్రామానికి చెందిన దాతలు మద్దాల తాతారావు, సబ్బారపు వెంకటరావు తదితరులు సుమారు రూ.8 లక్షల వ్యయంతో క్రీడాకారుల కోసం బాస్కెట్ బాల్ కోర్టు నిర్మించారు. అలాగే గ్రామానికి చెందిన దాత మండవిల్లి జగన్నాథస్వామి, సతీష్‌లు పాఠశాలలో సభా ప్రాంగణం నిర్మాణానికి రూ.4.50 లక్షలు ఖర్చు చేశారు. అలాగే పాఠశాలలో డిజిటల్ తరగతి గది అభివృద్ధికి గ్రామానికి చెందిన రెడ్డి సత్యనారాయణ, తుల సీరత్నం దంపతులు రూ.1.80 లక్షలు అందజేశారు.


క్రీడా మైదానంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు


దాతల సహకారంతో నిర్మించిన సభా ప్రాంగణం

క్రీడాకారులకు ఉపయోగం



పాఠశాల క్రీడా మైదానంలో శిక్షణ పొంది ఎంతో మంది పేద విద్యార్థులు పోలీసు శాఖలో కొలువులు సాధించారు. గతంలో నేను కూడా ఇక్కడే శిక్షణ పొంది కానిస్టేబుల్ అయ్యాను. ఆ తర్వాత ఎస్సై సెలక్షన్స్‌లో శిక్షణ పొంది కొలువు సాధించాను. ఇండోర్ స్టేడియం ఏర్పాటుతో క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు అందుతాయి.

- వీరవల్లి శ్రీనివాసరావు, సబ్ ఇన్‌స్పెక్టర్, విజయవాడ

ఎంతో ఉపయోగం



వీరవాసరంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడం క్రీడాకారులకు వరం. పాఠశాల విద్యార్థులతో పాటు స్థానిక నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుంది. స్టేడియం ఏర్పాటుకు కృషి చేసిన వారికి గ్రామస్థులు రుణపడి ఉంటారు.

- దగ్గు చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయుడు, అండలూరు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు

గొల్లవానితిప్ప రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో జిల్లాలో 22 పాఠశాలలను ఇన్నర్‌వీల్ క్లబ్ దత్తత తీసుకుందని జిల్లా ఛైర్మన్ వి.శ్రీదేవి అన్నారు. భీమవరం పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో పురపాలక ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని పలు సౌకర్యాలు కల్పించారు. వాటిని గురువారం ఆమె పరిశీలించడంతో పాటు రూ.50 వేలు విలువైన ఆటవస్తువులు, విద్యాసామగ్రి, బీరువా, ఏకరూప దుస్తులు అందించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.


విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న దృశ్యం

క్లబ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మాదిరెడ్డి స్వరాజ్యలక్ష్మి, బీవీ రత్నమాల, యూఎల్‌బీ సమన్వయకర్త సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు వైఎస్‌సీ ముఖేష్, కె.పల్లారావు పాల్గొన్నారు.

చేనేత పింఛన్ల పంపిణీ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు చేనేత పింఛన్లను సర్పంచి పీతల విక్టోరియా మహారాణి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జేడీవీ. ప్రసాద్, సిబ్బంది డి.సత్యనారాయణ, పులఖండం ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల అందజేత

నర్సయ్యఅగ్రహారం (భీమవరం సాంస్కృతికం), న్యూస్‌టుడే: నర్సయ్యఅగ్రహారంలో జిల్లా గాయత్రి బ్రాహ్మణ సంఘం యువజన విభాగం కార్యదర్శి సంతోష్ జన్మదినం పురస్కరించుకుని మూడు పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర వస్తువులు గురువారం అందించారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ సభ్యుడు యామిజాల నరసింహమూర్తి, సోమేశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యుడు వేలూరి శ్రీధర్, బ్రాహ్మణ యువజన సభ్యులు మధిర అయ్యప్పశర్మ, కొమ్ము శ్రీనివాస్, పరిమి శివ పాల్గొన్నారు.

అమ్మవారికి బంగారం అందజేత

మావుళ్లమ్మగుడి వీధి (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: పట్టణంలోని భీమేశ్వరస్వామి ఆలయంలో మహిషాసురమర్ధిని అమ్మవారికి పట్టణానికి చెందిన పుల్లా సత్యప్రసాద్ దంపతులు రెండు కాసుల బంగారం ధర్మకర్తల మండలి ఛైర్మన్ యిర్రింకి వెంకటేశ్వరనాయుడుకు గురువారం అందజేశారు. ఆలయ అర్చకుడు రామశాస్త్రి దాతలకు అమ్మవారి, స్వామివారి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో ఈవో సీహెచ్.సురేష్‌నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.


బంగారం అందజేస్తున్న సత్యప్రసాద్

అగ్ని ప్రమాద బాధితులకు వితరణ

గునుపూడి (భీమవరం సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఇటీవల గునుపూడి 18వ వార్డులో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు గ్రంధి శ్రీనివాస్ మిత్రమండలి ఆధ్వర్యంలో వంట సామగ్రి, బియ్యం గురువారం అందించారు. సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు వాసుదేవరావు, మిత్రమండలి సభ్యుడు నల్లం రాంబాబు, ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ రబ్బానీ, మాజీ కౌన్సిలర్ కోడే యుగంధర్, మాదాసు రంగబాబు, సుంకర చిన్న, దాసరి అప్పారావు, శేషాద్రి హరి తదితరులు పాల్గొన్నారు.

సినిమా - భీమవరం

విజయలక్ష్మీ	ఆక్సిజన్
మహాలక్ష్మి	జుమాంజీ
పద్మాలయఏ/సి	ఎంసీఏ
శ్రీపద్మాలయమినీ	హలో
నటరాజ్	---
కిషోర్	ఒక క్షణం
కిషోర్‌మినీ	టైగర్ జిందాహై
అన్నపూర్ణ	2 కంట్రీస్

భీమవరం

6న సంస్కృతి, సంప్రదాయాల ప్రదర్శన

పీపీరోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని భారతీయ విద్యాభవన్స్ పాఠశాల ఆవరణలో ఈ నెల 6న సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు భారతీయ విద్యా భవన్స్ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. జానపద, పగటి వేషాలు, తెలుగు వంటకాలతో గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా వేడుక ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



చిన్నారులు.. పర్యావరణ మిత్రులు

పీపీ రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: వారంతా పాఠశాల స్థాయి విద్యార్థినులు.. ఓ వైపు చదువుతో పాటు సామాజిక సేవల్లో ముందు ఉంటున్నారు. వారే భీమవరం పట్టణంలోని పీఎస్ఎం బాలికోన్నత పాఠశాల నేషనల్ గ్రీన్‌కోర్ బాలికల బృందం. ఇందులో 25 మంది సభ్యులు ఉన్నారు.

భీమవరం పట్టణంలో మొక్కల పెంపకం ఆవశ్యకత, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు తప్పనిసరిగా పెంచాలని సూచిస్తున్నారు. అందులో భాగంగా పురపాలక సంఘ ఆధ్వర్యంలో మొక్కలు తీసుకెళ్లి వార్డుల్లో ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. వారానికి రెండ్రోజులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.


గ్రీన్‌కోర్‌లోని విద్యార్థినులు


చెత్త సేకరిస్తున్న దృశ్యం

చెత్తతో ఎన్నో ఇబ్బందులు



పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చెత్త వేయడం వల్ల ఆ ప్రభావం కాలనీవాసులు అందరిపై ఉంటుంది. దోమల వ్యాప్తి, అనారోగ్యాలతో ఆసుపత్రుల బారిన పడాల్సి వస్తుంది. అందుకే మేమంతా బృందాలుగా వెళ్లి చెత్తతో వచ్చే అనర్థాలు, అవస్థలను ప్రజలకు వివరిస్తుంటాం.

- కుమారి మిత్రబృందం

రోజూ శుభ్రం చేస్తాం



మా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షిస్తుంటాం. సెలవు రోజుల్లో కూడా బృందాలుగా వచ్చి మొక్కలకు నీరు పోస్తుంటాం. బడి పరిసరాల్లో చెత్త వేయకుండా సూచనలు ఇవ్వడమే కాకుండా మేం ఆచరిస్తాం. ఉదయం పాఠశాలకు వచ్చిన వెంటనే కాగితాలు, చెట్ల ఆకులు శుభ్రం చేస్తుంటాం.

- పావని, మేరీ


సింపోజియం వివరాల సీడీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాంకేతికతపై దృష్టి సారించండి

జువ్వలపాలెం రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంపై యువ ఇంజినీర్లు దృష్టి సారించాలని బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ ముఖ్య మేనేజర్ డి.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే ట్రాన్స్ 2కే 18ను గురువారం ఆయన ప్రారంభించారు. యువతకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శమని, క్షిపణులు, శాటిలైట్స్ ఆవశ్యకతకు అనుగుణంగా ప్రయోగాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పీవీ రామరాజుతో కలిసి సింపోజియం వివరాలను తెలిపే సీడీని ఆవిష్కరించారు. ప్రధానాచార్యుడు డాక్టర్ జి.పార్థసారథి వర్మ, డైరెక్టర్ ఎస్.వి రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి పెదపుల్లేరు సత్తెమ్మ జాతర

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: పెదపుల్లేరులోని సత్తెమ్మ అమ్మవారి 53వ జాతర మహోత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆయన మాట్లాడారు. ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకూ జరుగుతాయని చెప్పారు.






ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, తదితరులు

ప్రజల సహకారంతోనే స్వచ్ఛత

బుధవారం మార్కెట్ కూడలి (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమస్థానంలో నిలవాలంటే ప్రజల సహకారం అవసరమని పురపాలక ఆరోగ్య విభాగ తాత్కాలిక అధికారి ప్రసాద్ అన్నారు. పట్టణంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ పురపాలక పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతపై గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని, చెత్తను డబ్బాల్లో వేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే బాబాజీ సాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెట్లతో పర్యావరణ పరిరక్షణ

జువ్వలపాలెం రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: పచ్చని చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ అని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలంటే వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. బహిరంగ మల, మూత్ర విసర్జనతో వచ్చే వ్యాధులు, ఇబ్బందులను వివరిస్తూ కళాశాల విద్యార్థులు పట్టణంలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన ఆచార్యులు అనురాధ, సురేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆత్మగౌరవ దీక్ష ప్రదర్శనలు

అండలూరు, తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా గ్రామాల్లో మండల అధికారులు, విద్యార్థులు బహిరంగ మల విసర్జన నిర్మూలనపై గురువారం ప్రదర్శనలు నిర్వహించారు. అండలూరులో తెదేపా నాయకుడు మన్నే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఎం.కనకారావు, ప్రధానోపాధ్యాయుడు చాగంటి రాఘవప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సునంద, విద్యార్థులు గ్రామంలో ప్రదర్శన చేశారు. చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికిందని నినాదాలు చేశారు. బహిరంగ మలవిసర్జన జరిగే ప్రాంతాల్లో మొక్కలు నాటారు. వీరవాసరంలో వీఈసీ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్ఎంబీటీపీవీ అండ్ ఎస్ఎన్ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి పంచాయతీ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచి పీతల విక్టోరియా మహారాణి, పంచాయతీ కార్యదర్శి జేడీవీ.ప్రసాద్, వీఈసీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.సుబ్బలక్ష్మి, అధ్యాపకులు గంధం హరిప్రసాద్, జన్మభూమి సమన్వయకర్త పి.రంగరాజు, సీహెచ్.ప్రభువరం, ఎం.బలరామ్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

అన్నదాతల పక్షపాతి తెదేపా

ఎమ్మెల్యే రామాంజనేయులు

రాయకుదురు, వీరవల్లిపాలెం (వీరవాసరం), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమాన్ని రాయకుదురు, చింతలకోటిగరువు, వీరవల్లిపాలెం గ్రామాల్లో గురువారం నిర్వహించారు. సర్పంచులు పంజా వెంకన్న, విప్పర్తి సౌదామణి, కడలి ఈశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభల్లో శాసనసభ్యుడు రామాంజనేయుల పాల్గొని మాట్లాడారు. రాయకుదురులో రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.7 కోట్ల వ్యయంతో రెండు ఎత్తిపోతల పథకాల నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. అలాగే గ్రామంలో ప్రజల తాగునీటి ఇబ్బందులను తొలగించేందుకు రూ.1.28 కోట్లతో మరొక తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామని వివరించారు.

చింతలకోటిగరువులో రూ.7 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని రామాంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ, భీమవరం ఏఎంసీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి గెడ్డం భాస్కరరావు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వీరవల్లి చంద్రశేఖర్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పంజా శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్లు గొలగాని సత్యనారాయణ, కడలి నెహ్రూ, నీటి సంఘం అధ్యక్షుడు గన్నమనీడి జయప్రసాదు, సొసైటీల అధ్యక్షుడు ఆకుల బాలరాజు, పంజా రామచంద్రరావు, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు యరకరాజు వెంకట సుబ్రమణ్యం రాజు, గ్రామ పార్టీల అధ్యక్షులు కడలి వాసు, లంకలపల్లి నరసింహరావు, యిర్రింకి మాధవపురుషోత్తం, విప్పర్తి చిరంజీవి, ఎంపీటీసీ సభ్యులు ఆవాల కనకదుర్గ, కడలి సత్యనారాయణమ్మ, షేక్ సత్తార్‌సాహెబ్, మండల ప్రత్యేకాధికారి ఎన్.శ్రీనివాసరావు, ఎంపీడీవో పి.జగదాంబ, గృహ నిర్మాణ శాఖ డీఈ బీవీ.రమణ, ఏఈ పీటర్ బోలార్ తదితరులు పాల్గొన్నారు.


రాయకుదురులో మాట్లాడుతున్న శాసనసభ్యుడు రామాంజనేయులు

పథకాలను సద్వినియోగం చేసుకోండి

గునుపూడి (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం పట్టణంలోని 9 నుంచి 12 వార్డుల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. సమస్యలపై రాతపూర్వకంగా, నేరుగా చెప్పినా పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని పురపాలక సంఘాధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అన్నారు. పురపాలక ఉపాధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, కమిషనర్ సీహెచ్.నాగ నరసింహారావు, ఎంఈ సీహెచ్. శ్రీనివాసరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

దిర్సుమర్రు, యనమదుర్రు, పెదగరువు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: భీమవరం మండలం దిర్సుమర్రు, యనమదుర్రు, పెదగరువు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు గురువారం నిర్వహించారు. శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ఎంపీపీ బండి సుజాత, వైస్ ఎంపీపీ అల్లూరి కృష్ణంరాజు, ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ రమేష్‌బాబు, సర్పంచులు అల్లూరి నర్సింహరాజు, గెడ్డం రాజేశ్వరరావు, పేరిచర్ల నర్సింహరాజు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చెక్కతో తల్లిపై కొడుకు దాడి

రాయలం (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే: రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి రాయలం గ్రామానికి చెందిన వృద్ధురాలు డి.మాణిక్యం (68) తన కుమారుడు ఉమామహేశ్వరరావు కొట్టినట్లు ఫిర్యాదు చేసిందని ఏఎస్సై పి.టి.వి.రమణ తెలిపారు. మద్యానికి బానిస కావడంతో అతని భార్య కూడా వదిలి వెళ్లిపోవడంతో గత కొంతకాలంగా తన దగ్గరే ఉంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తల్లిని దుకాణానికి వెళ్లి అమృతాంజన్ తీసుకురమ్మన్నాడు. నడవలేని తాను ఎలా వెళ్లగలనని తల్లి అనడంతో చెక్కపీటతో ఆమె తలపై కొట్టడంతో గాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై చెప్పారు.





చింతలపూడి

బాబావారి ఆలయంలో ప్రత్యేక పూజలు

కళ్లచెర్వు, పోలాసిగూడెం: కామవరపుకోట మండలంలోని కళ్లచెర్వు గ్రామంలో గురువారం ఉదయం బాబావారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలాసిగూడెం గ్రామంలో బాబావారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. కామవరపుకోటలోని బాబావారి ఆలయం వద్ద భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

ఆరుదాటితే.. అంధకారమే..!

☛ పట్టించుకోని అధికారులు ☛ గ్రామీణ ప్రాంతాల్లో దయనీయ పరిస్థితి

వడ్లపల్లి, కొమ్ముగూడెం, మంకెనపల్లి, తడికలపూడి, సాగిపాడు (కామవరపుకోట), న్యూస్‌టుడే: మెట్ట ప్రాంతమైన కామవరపుకోట మండలంలో గ్రామీణ విద్యుత్తు వ్యవస్థ అధ్వానంగా మారింది. విద్యుత్తు స్తంభాలు ఉన్నా వాటికి దీపాలు లేకపోవటంతో చాలా గ్రామాల్లో ఆరుదాటితే అంధకారం అలుముకుంటుంది. దీంతో పనులు ముగించుకొని కాలినడకన గ్రామాలకు వెళ్లే శ్రమజీవులు బిక్కుబిక్కుమంటూ ఇళ్లకు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని మేజరు పంచాయతీల్లో శివారు గ్రామాలకు వెళ్లేదారులు, కొన్ని కాలనీలకు వెళ్లే రోడ్లు చీకటిమయంగా మారుతున్నాయి. కొన్నిచోట్ల మరమ్మతులు సైతం లేకపోవటంతో పరిస్థితి దయనీయంగా ఉందని జనం వాపోతున్నారు.

మేజరు పంచాయతీల్లోనూ...

మేజరు పంచాయతీల్లోని శివారు గ్రామాల్లో వీధిదీపాల సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కామవరపుకోట పంచాయతీ పరిధిలో శివారు గ్రామాలు 20 వరకూ ఉన్నాయి. వీటిలో ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారి నుంచి వడ్లపల్లి వెళ్లేదారిలో వీధిదీపాలు లేవు. కామవరపుకోట చింతలపూడి ప్రధాన రహదారి నుంచి మంకెనపల్లి గ్రామానికి వెళ్లేదారిలో వీధిదీపాలు కొన్నిచోట్ల వెలగకపోవటంతో పాదచారులు ఇక్కట్లు పాలవుతున్నారు. కామవరపుకోట నుంచి కొమ్ముగూడెం, కొండగూడెం వెళ్లే మార్గాల్లో వీధిదీపాల సమస్య ఉంది. జోగడిగూడెం నుంచి యానాధికాలనీకి వెళ్లే రోడ్డులో డంపింగ్ యార్డు శ్మశానం వద్ద వీధిదీపాలు లేకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొత్తూరు గ్రామంలోని 33 నివాసాల కాలనీకి వెళ్లేదారి ముళ్లచెట్లతో మూసుకుపోయి ఉండటంతో దారి కనిపించక రాత్రిపూట అడుగుతీసి అడుగువేయాలంటే కష్టంగా ఉందని పలువురు వాపోతున్నారు. కామవరపుకోట నుంచి కొత్తపేట బీసీ కాలనీ మార్గంలో చెరువు సమీపంలో ఎక్కువ కాంతివచ్చే దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. మండలంలోని మరో మేజరు పంచాయతీ తడికలపూడి గ్రామంలో వేంపాడు రోడ్డులో, పాపయ్యపాలెం రోడ్డులో వీధిదీపాలు సమస్య ఉందని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు అంతర్గత వీధుల్లో పలుచోట్ల మరమ్మతులు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు చెబుతున్నారు.


వీధి దీపాలు లేని కొమ్ముగూడెం రోడ్డు


కొత్తూరు కాలనీకి వెళ్లే రహదారిలో పరిస్థితి

మరమ్మతులు చేపడతాం...

కామవరపుకోట పంచాయతీ పరిధిలో అంతర్గత వీధుల్లో శివారు గ్రామాలకు వెళ్లేదారుల్లో వీధిదీపాల సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతాం. పలుచోట్ల మరమ్మతులు నిర్వహించటంతోపాటు స్తంభాలున్న చోట వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం.

- టి.సత్యనారాయణ, కామవరపుకోట పంచాయతీ కార్యదర్శి


జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

రూ.20 కోట్లతో పాఠశాలకు ప్రాకారాల ఏర్పాటు

ఎమ్మెల్యే పీతల సుజాత

పేరంపేట,పంగిడిగూడెం,తిరుమలాపురం,కేతవరం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని 1996లో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. పేరంపేటలో గురువారం జన్మభూమి గ్రామ సభలో ఎమ్మెల్యే సుజాత మాట్లాడారు. రానున్న కాలంలో పాఠశాలలన్నింటికీ ప్రాకారాల ఏర్పాటుకు రూ.20 కోట్లు నిధులు రానున్నాయని తెలిపారు. మండలంలో రూ.7.50 కోట్లుతో సీసీ రహదారులు, డ్రెయిన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పేరంపేట గ్రామంలో 6 పింఛన్లు, 12 రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పండిగిగూడెం, తిరుమలాపురం, కేతవరం గ్రామాల్లోనూ జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, సర్పంచులు దుర్గాదేవి, వేణుమాధవ్, రామారావు, తెదేపా మండల అధ్యక్షులు దాకారపు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ధర్మాజీగూడెం, బాదరాల(లింగపాలెం), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పీతల సుజాత తెలిపారు. మండలంలోని ధర్మాజీగూడెం, బాదరాల గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమిలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందజేసి యువతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ గణేష్, ఎంపీపీ మల్లికార్జునరావు, జెడ్పీటీసీ సభ్యుడు పెదబాబు, గ్రామసర్పంచి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనల నడుమ జన్మభూమి సభ

సీతానగరం,యర్రగుంటపల్లి (చింతలపూడి గ్రామీణ), న్యూస్‌టుడే: తీవ్ర ఆందోళనల నడుమ చింతలపూడి మండలంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. సీతానగరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరులో పామాయిల్ కర్మాగారానికి వ్యతిరేకంగా స్థానికులు సభను అడ్డుకున్నారు. పామాయిల్ కర్మాగారం నుంచి విపరీతమైన దుర్వాసన వస్తుందని మీకోసంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని నినాదాలు చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు తమ్మిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో ప్రజలంతా గ్రామ సమస్యలను అధికారుల ఎదుట ఏకరువు పెట్టారు. తహశీల్దార్ మైఖేల్‌రాజ్ సమస్యలపై చర్చిద్దామని సర్దిచెప్పడంతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 235 దరఖాస్తులు వచ్చినట్లు మైఖేల్‌రాజ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శ్రీనివాసులు మాట్లాడారు. సర్పంచి పూసి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యర్రగుంటపల్లి: గ్రామంలో చింతలపూడి ఎత్తిపోతల రైతులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. చింతలపూడి ఎత్తిపోతల కాలువ మొదటి దశ పూర్తయ్యాకే రెండో దశ నిర్మాణం చేపట్టాలని, పరిహారం రూ.30లక్షలకు పెంచాలని రైతులంతా కలిసి ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. రైతులంతా మూకుమ్మడిగా సభ వద్దకు రావడంతో చింతలపూడి పట్టణ సీఐ పి.రాజేష్ రైతులతో మాట్లాడి సభ జరిగేలా చూశారు. జడ్పీటీసీ తాళ్లూరి రాధారాణి మాట్లాడారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వరరావు, సర్పంచి యస్.వరలక్ష్మి పాల్గొన్నారు.

జూదాల జోలికి పోవద్దు

డీఎస్పీ మురళీకృష్ణ

గంగానమ్మ గుడి, బోసుబొమ్మ కూడలి, నగరపంచాయతీ కార్యాలయం (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: సంప్రదాయాల పేరుతో జూదాల జోలికి పోవడం సరికాదని డీఎస్పీ సీహెచ్.మురళీకృష్ణ తెలిపారు. జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ కమిషనరు కొండలరావు అధ్యక్షతన స్థానిక గంగానమ్మ గుడివద్ద 'స్వచ్ఛతే సేవ' కార్యక్రమంలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆనందంగా ఉండాలంటే ముందు ఆరోగ్యకరమైన మంచి అలవాట్లపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పండుగల పేరుతో కోడి పందేలు, గుండాట వంటి జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. దొంగతనాలను సమూలంగా అరికట్టేందుకు ఇటీవల నూతనంగా వినియోగంలోకి వచ్చిన ప్రత్యేక 'యాప్' సదుపాయాన్ని ప్రజలంతా వినియోగించుకోవచ్చని తెలిపారు. అనంతరం నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, వైస్ ఛైర్మన్ అట్లూరి రామమోహనరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తాఫా, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు మాట్లాడారు. ప్రధాన కూడళ్లలో కొనసాగిన భారీ ప్రదర్శనలో


మాట్లాడుతున్న డీఎస్పీ


బోసుబొమ్మ కూడలిలో మానవహారం

వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, మెప్మా సభ్యులు, ఆయా శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛతపై చింతలపూడిలో ప్రదర్శన

చింతలపూడి, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చింతలపూడి పట్టణంలో స్వచ్ఛభారత్‌పై గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. గ్రామసర్పంచి మారిశెట్టి జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. వందల సంఖ్యలో విద్యార్థులు, వివిధశాఖల ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు. అగ్నిమాపక కేంద్రం కూడలిలో వీరు మానవహారంగా ఏర్పడ్డారు. చెంబుకు శవయాత్ర జరిపి పూడ్చిపెట్టి బహిరంగ మలవిసర్జన నిర్మూలిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: స్వచ్ఛ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరుతూ కామవరపుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దమ్ము ట్రాక్టర్ బోల్తా ...వ్యక్తి మృతి

లక్కవరం(జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: పొలంలో దమ్ము చేస్తూ ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి చెందాడు. లక్కవరం గ్రామానికి చెందిన కంభపు శ్రీను(38) తనకున్న సొంత ట్రాక్టర్ సాయంతో రైతుల పొలాల్లో వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం రాత్రి గ్రామంలోని ఒక రైతు పొలంలో వరినాట్లు నిమిత్తం దమ్ము చేసేందుకు వెళ్లాడు. తెల్లవారినా భర్త ఇంటికి చేరక పోవడంతో అనుమానం వచ్చిన భార్య లక్ష్మి, బంధువులు శ్రీను ఆచూకీ కోసం వెతకసాగారు. పొలంలో ట్రాక్టరు బోల్తా పడి ఉందని అటుగా వెళుతున్న వ్యక్తి శ్రీను బంధువులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి వెళ్లి చూడగా బోల్తా పడిన ట్రాక్టర్ కింద శ్రీను మృతదేహం బయటపడింది. దీంతో మృతిడి భార్య, బంధువులు బోరున విలపించారు. రాత్రి సమయాల్లో శ్రీను పొలం పనులకు వెళ్తుంటాడని దమ్ము చేసే క్రమంలో ట్రాక్టర్ బోల్తాపడి శ్రీను మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు ప్రాథమిక విచారణలో తేల్చారు. అనంతరం మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై వి.జగదీశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చనిపోయిన శ్రీనుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.


మృతుడు శ్రీను

చింతలపూడి

శ్రీరత్న	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఒక్క క్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్

జంగారెడ్డిగూడెం

లక్ష్మీ	హలో...!
సౌభాగ్య	జ్యూ మంజి 3డి (వెల్కంటు జంగల్)
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మ	ఒక్క క్షణం

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	హలో
విజయలక్ష్మివిమ్యాక్స్2	ఇన్సిడియస్
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	అడ్వెంచర్
అంబికామినీ	జుమాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	మరణ శాసనం


గర్భిణులకు పోషకాహారం అందజేస్తున్న అధికారులు

అన్నివర్గాల వారికి సంక్షేమ ఫలాలు

సాగిపాడు, కళ్లచెర్వు (కామవరపుకోట), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తోందని ఎంపీపీ మద్దిపోటి సుబ్బలక్ష్మి తెలిపారు. కామవరపుకోట మండలం సాగిపాడు, కళ్లచెర్వు గ్రామాల్లో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కళ్లచెర్వు- కామవరపుకోట రహదారి బాగు చేయాలని, కళ్లచెర్వులో గుండేరువాగు వంతెన నిర్మించాలని స్థానికులు వినతులు సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఘంటా సుధీర్‌బాబు, సర్పంచులు గోగునాగరాజు, మేకల మహాలక్ష్మి, తహశీల్దార్ నరసింహరాజు, ఎంపీడీవో రాజ్‌మనోజ్ పాల్గొన్నారు.

సేవలను వినియోగించుకోండి...


మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి

రామచంద్రాపురం, పర్రెడ్డిగూడెం రోడ్డు, ఆర్డీవో కార్యాలయం, రాజుల కాలనీ (జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ), న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం ద్వారా అందించే వివిధ సేవలపై ప్రజలంతా అవగాహన పెంపొందించుకోవాలని, ఇతరుల మాటలు నమ్మి ఏ విధమైన డబ్బులు చెల్లించవద్దని నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని 9, 10, 11, 12 వార్డుల్లో వేర్వేరుగా గురువారం నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాల్లో ఆమె మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, రాయితీలు, ప్రోత్సాహకాలు, తదితర అంశాలపై సమగ్రంగా వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆడిన వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీలను ఆసక్తితో తిలకించారు. వైస్ ఛైర్మన్ అట్లూరి రామమోహనరావు, కమిషనర్ కొండలరావు, పట్టణ ప్రణాళికాధికారి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తాఫా, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పంచాయతీ అధికారులు, సిబ్బంది నేతృత్వం వహించారు.



సీజ్ చేసిన బస్సు

ప్రైవేటు బస్సు సీజ్

వేగవరం (జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ఏ విధమైన రహదారి పన్నులు చెల్లించకుండా ఆంధ్రప్రదేశ్‌లో తిరుగుతున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రైవేటు బస్సును ఎంవీఐ సీహెచ్ వెంకటరమణ సీజ్ చేసినట్లు ఏఎంవీఐ శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తుండగా గురువారం ఉదయం వేగవరం సమీపంలో బస్సు తనిఖీలు చేయగా ఎటువంటి పన్నులు చెల్లించలేదని తేలిందని చెప్పారు. ఈ బస్సుకు సంబంధించి రహదారి, రాష్ట్ర పన్నులు కలిపి సుమారు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. అయితే బస్సులో చిన్న పిల్లలు వృద్ధులు ఉండడంతో కానిస్టేబుల్ సాయంతో ప్రయాణికులను కాకినాడ చేర్చిన అనంతరం సీజ్ చేయడం జరిగిందని వివరించారు.

పల్లె కబుర్లు

కామవరపుకోట,న్యూస్‌టుడే:

జీలకర్రగూడెం: గ్రామంలోని బౌద్ధారామాల వద్ద పర్యాటకుల సౌకర్యార్థం బస్‌షెల్టరు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. బస్సుల కోసం ఎండలో నిరీక్షించాలంటే కష్టంగా ఉందని పలువురు చెబుతున్నారు.

కంఠమనేనివారిగూడెం: గ్రామంలోని వ్యవసాయ భూములకు వెళ్లే పుంతదారులు బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఉద్యానపంటల ఉత్పత్తులు మార్కెట్‌కు తరలించాలంటే కష్టంగా ఉందని రైతులు వాపోతున్నారు.

12 మంది బైండోవర్

లక్కవరం (జంగారెడ్డిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: కోడి పందేలు, పేకాట వంటి జూదాలకు పాల్పడే 12 మంది వ్యక్తులను బైండోవర్ చేసినట్లు లక్కవరం పోలీసులు తెలిపారు. లక్కవరం ఎస్సై వి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం గుర్వాయిగూడెం గ్రామానికి చెందిన ఈ 12 మందిని తహశీల్దార్ కోర్టులో హాజరు పర్చామని హెచ్‌సీ తెలిపారు.

కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పోణంగి (ఏలూరు గ్రామీణ) న్యూస్‌టుడే: మండల పరిధిలో కోడి పందేలు నిర్వహిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు చేపడతామని ఏలూరు మండల తహశీల్దార్ ఎం.వి. చంద్రశేఖరరావు హెచ్చరించారు. పోణంగిలో ఈ మేరకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి నేపథ్యంలో కోడి పందాలు, గుండాట, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాల నిరోధానికి పోలీసుబృందాలు నిఘా ముమ్మరం చేశాయన్నారు. కోళ్ల కాళ్లకు కత్తులు కట్టేవారిని ఇప్పటికే పలువురిపై బైండోవర్‌కేసులు నమోదు చేశామన్నారు. కోడిపందేలు నిర్వహించే వారిపై, బెట్టింగ్‌లకు పాల్పడేవారిపై జంతు, పక్షుల హింస నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. సంక్రాంతి పర్వదినాల నేపథ్యంలో గ్రామాల్లో ఆటలు, పాటలు, రంగవల్లులు, సాంస్కృతిక పోటీలు నిర్వహించి ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్‌ఆర్‌టీఎఫ్ దైనందినిని ఆవిష్కరిస్తున్న డీఈవో రేణుక

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక చెప్పారు. వైఎస్‌ఆర్‌టీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన దైనందినిని స్థానిక డీఈవో కార్యాలయంలో గురువారం విడుదలచేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంక్షేమానికి ఉపాధ్యాయులు తగిన కృషి చేయాలన్నారు. సాధారణ బదిలీల కౌన్సెలింగ్ ద్వారా బదిలీ అయి రిలీవర్లు లేని కారణంగా పాత పాఠశాలల్లోనే నేటికీ కొనసాగుతున్న ఉపాధ్యాయులను వెంటనే ఆయా స్థానాలకు పంపాలని వైఎస్‌ఆర్‌టీఎఫ్ నాయకులు కోరగా అందుకు డీఈవో సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. సుధీర్, బి.సాంబశివరావు, గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎస్‌కే జిలానీ, టి.అన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.



అంతరిక్ష నమూనాలను రూపొందించిన విద్యార్థులతో అధ్యాపకుడు వీరభద్రరావు

అంతరిక్ష పరిశోధనలపై అవగాహన అవసరం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: అంతరిక్ష పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన అవసరమని సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు వీరభద్రరావు చెప్పారు. స్థానిక ఎన్‌ఆర్ పేటలోని నెల్లూరు రవీంద్రభారతి పాఠశాలలో 'నాసా అన్వేషణ్య క్రియ' సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను నేర్చుకోవడంతో పాటు శాస్త్రపరిజ్ఞానాన్ని కూడా కలిగిఉండాలని సూచించారు. పాఠశాల డీన్ సీహెచ్ సౌజన్య మాట్లాడుతూ తమ పాఠశాలకుచెందిన పలువురు విద్యార్థులు అంతరిక్ష ప్రయోగ నమూనాలను రూపొందించారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యుడు ఏవీజీఎస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఈనాడు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:

✷ **ఉదయం 9 గంటలకు:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జడ్పీ సమావేశ మందిరంలో పదో తరగతి సీసీఈ నమూనా సామగ్రి ఆవిష్కరణ.

ఏలూరు

నమాజు వేళలు



ఫజర్	ఉదయం	5.50 గం.
జొహర్	మధ్యాహ్నం	1.30 గం.
అసర్	సాయంత్రం	4.15 గం.
మగరిబ్	సాయంత్రం	5.42 గం.
యిషా	రాత్రి	8.15 గం.



ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే:

రాజకీయాలకు కేంద్రబిందువు...

అభివృద్ధికి అందని ఆదరవు

రాజకీయాలకు సంచలన కేంద్రబిందువైన వెంకటాపురంలో ఏళ్లతరబడి పరిష్కారం కాని సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. జన్మభూమి మాఊరు, సభలు, సమావేశాలతో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావటం సమస్యలు పరిష్కరిస్తామని హామీలివ్వటం పరిపాటిగా మారుతోంది. కానీ క్షేత్రస్థాయిలో సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవటం లేదు. పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో నివసించే ప్రజల్లో కూలీనాలీపై ఆధారపడే కుటుంబాలు అధికంగా ఉన్నాయి. కాలనీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నేటికి అంగన్‌వాడీ కేంద్రాల సెంటర్లు లేక ఆ ప్రాంతంలోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అమలు చేసే పౌష్టికాహారం సక్రమంగా అందటంలేదు. పాలకులు తమ అధికారం కోసం తాపత్రయం పడుతున్నారు కానీ ప్రజా సమస్యల పరిష్కారం మాత్రం పట్టించుకోవటంలేదు. పంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయలు దుర్వినియోగమవుతున్నాయి కానీ అభివృద్ధి జాడ కానరావటం లేదు.



అధ్వానంగా రహదారులు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే

ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీ ఏలూరు నియోజకవర్గానికి వెన్నెముకలాంటిది. రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణ ఎన్నికల్లో పార్టీల అభ్యర్థుల గెలుపోటములు కూడా ఈ పంచాయతీపైనే ఆధారపడి ఉంటుంది. గత సాధారణ ఎన్నికల్లో తెదేపాకు అత్యధిక ఓట్లు ఇక్కడ లభించాయి. ఆ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని కూడా ఇదే పంచాయతీ నుంచి ప్రారంభించారు. ఎన్నికల సమయంలో నేతలు తమను గెలిపిస్తే మౌలిక సదుపాయాలు మెరుగుపరచి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇస్తుంటారు. ఆ తరువాత పంచాయతీ అభివృద్ధి గురించి పట్టించుకున్న నాథులే ఉండటం లేదు. ఈ పంచాయతీ పరిధిలో అన్నివర్గాల ప్రజలు ఉన్నారు. సుమారు 40 కాలనీలు వరకు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 40 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఈ పంచాయతీ పరిధిలో పేదలకు మంజూరు చేసిన పలు కాలనీల్లో వేలాది మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రధానంగా మరడాని రంగారావుకాలనీ, మాదేపల్లి కాలనీ, వైయస్‌ఆర్‌కాలనీ, కొత్తూరుకాలనీలు పెద్దకాలనీలు. వీటితో పాటుచెంచులకాలనీ, ఇందిరాకాలనీ, మస్తాన్‌మన్యం కాలనీ, రామానగర్, హనుమాన్‌నగర్, ఎన్టీఆర్‌కాలనీ, చాటపర్రురోడ్డులోని శివకామాక్షికాలనీ, ఆళ్ల నాని కాలనీ ఇలా అనేక కాలనీలు ఉన్నాయి. ఈ కాలనీల పరిధిలో అనేక పేదకుటుంబాలు నివసిస్తున్నాయి. వైయస్‌ఆర్‌కాలనీలో సుమారు 1700 కుటుంబాలు ఉన్నాయి. కాలనీ ఏర్పడి దశాబ్దకాలం దాటినా ఇక్కడ ఒక్క అంగన్‌వాడీ కేంద్రం లేదు. ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక అంగన్‌వాడీ సెంటరు ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ కాలనీలోని చిన్నారులు, బాలింతలు, గర్భిణిలకు సరిగా పౌష్టికాహారం అందటంలేదని, ఆ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీటీసీ సభ్యుడు పలుమార్లు మండల ప్రజా పరిషత్ సమావేశంలో అధికారులను కోరారు. నేటికి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు.



అస్తవ్యస్తంగా మురుగుకాలువలు

మాదేపల్లి, కొత్తూరు, వైఎస్‌ఆర్‌కాలనీల్లో నేటికి సరైన అంతర్గత రహదారులు, మురుగుకాలువల సదుపాయం లేదు. ఎక్కడి కక్కడ మురుగునీరు నిలిచి పందులు, దోమలకు నిలయంగా మారుతున్నాయి. కాలనీల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడకపోవటం పట్ల కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో మురుగునీరు రహదారుల మీదకు చేరుతోంది. గుంతలుపడిన రహదారుల్లో కాలనీలోపలికి ఆటోవాలాలు రామని కాలనీవాసులను ప్రధాన రహదారుల్లోని దించేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఆటోలు లోపలికి రాకపోవటంతో వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నేటికి సరైన తాగునీటి సదుపాయం లేక ప్రజలు ప్రైవేటు ఆర్వోప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. పంచాయతీలోని బోరు నీటిలో టీడీఎస్ లవణాలు అధికంగా ఉండటంతో మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు నగరంలోని పంపుల చెరువునీటిని డబ్బాల్లో వాహనాలపై తీసుకెళ్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాలు పెద్ద సమస్యగా మారాయి. ఈ పంచాయతీ పరిధిలో వందలాది ఎకరాల భూమిని సేకరించి నగరంలోని అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నారు. కానీ పంచాయతీ పరిధిలోని పేదలకు మాత్రం కాలనీ ఇళ్లు ఇవ్వటం లేదు. సుమారు 5వేల మంది పేదలు ఇళ్లస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఏటా నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. అవి పరిష్కారానికి నోచుకోవటం లేదు. కొత్తూరుకాలనీలో కూడా అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల భవనం లేదు. ఈ కాలనీ నుంచి విద్యార్థులు ఏలూరునగరం, పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలోని పాఠశాలలకు వెళ్తుతున్నారు. పాలకులు తమ అధికారం, కుర్చీలకోసం పోటీపడుతున్నారు తప్పా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పంచాయతీ పరిధిలో సర్పంచులుగా బాధ్యతలు నిర్వర్తించిన వారు కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగానికి పాల్పడి సస్పెన్షన్లకు గురవుతున్నారు. యంత్రాంగం సరైన చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావటంలేదు. దీంతో గ్రామాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా మారింది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకుంటే తప్ప పంచాయతీ అభివృద్ధి కొనసాగే పరిస్థితి లేదు.

మోటారు వాహన చట్ట బిల్లును రద్దుచేయాలి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తేనున్న మోటారు వాహన చట్టసవరణ బిల్లును రద్దుచేయాలని ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ గ్యారేజీ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ సుందరయ్య మాట్లాడుతూ ఎంవీ చట్ట సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదం కోసం ప్రవేశపెట్టనున్నారని.. సదరు బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంవీ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రవాణారంగ కార్మికులు, కార్మిక సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నా. . ప్రభుత్వం ఏమాత్రం వెనక్కి తగ్గకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ బిల్లు అమల్లోకివస్తే రహదారి ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలను ప్రభుత్వం నమ్మించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రాంతీయ కార్యదర్శి టీపీఆర్ దొర మాట్లాడుతూ ఆర్టీసీకి ఉన్న ప్రత్యేక సదుపాయాలు, హక్కులను రద్దుచేసే ప్రతిపాదనలు సదరు బిల్లులో ఉన్నాయన్నారు. అనంతరం బిల్లు ప్రతులను దహనం చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రాంతీయ కోశాధికారి ఎం.అరుణకుమారి, బి.జయరాజు, పీవీ రమణ, సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ గ్యారేజీ వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు, కార్మికులు

దివ్యాంగులను ఆదరించాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: దివ్యాంగులను ప్రతిఒక్కరూ ఆదరించాలని సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు డాక్టర్ ఎన్‌వీవీఎస్ ప్రసాద్ చెప్పారు. ఆ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో లూయిబ్రెయిలీ జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా, వారిని అక్కున చేర్చుకోవాలని అన్నారు. కళాశాల ఆంగ్ల శాఖాధిపతి ఎం.విన్సెంట్‌పాల్, చరిత్ర శాఖాధిపతి ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు ప్రసాద్

ఏలూరు

వెలకొద్ది నీతులు బోధించే బదులు ఒక్క మంచి పని చేసి చూపించడమేలు - గాంధీజీ

ఎస్ఎస్ఏ పథక సంచాలకుడికి ఘన స్వాగతం

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) రాష్ట్ర పథక సంచాలకుడు శ్రీనివాసులు గురువారం జిల్లాకు విచ్చేశారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గ జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆయన ముందుగా ఏలూరులోని ఎస్ఎస్ఏ కార్యాలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఎస్ఏ జిల్లా ప్రాజెక్టు అధికారి వి. బ్రహ్మానందరెడ్డి, సెక్టోరల్ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. కొద్దిసేపు ఎస్ఎస్ఏ కార్యాలయంలో గడిపిన శ్రీనివాసులు అనంతరం ఉండి నియోజకవర్గంలో జరిగే జన్మభూమి గ్రామసభలకు హాజరయ్యేందుకు వెళ్లారు.

పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ చేయూత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేద బ్రాహ్మణులకు ప్రభుత్వం తగిన చేయూతనందిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏపీ బ్రాహ్మణ సహకార పరపతి సమాఖ్య ద్వారా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలువురు పేద బ్రాహ్మణులకు రూ.2 లక్షల విలువైన రుణాలను ఏలూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సమాఖ్య సంచాలకుడు ఎంబీఎస్ శర్మ మాట్లాడుతూ ఏపీ బ్రాహ్మణ సహకార పరపతి సమాఖ్య ద్వారా వశిష్ఠ, అరుంధతి తదితర పథకాల కింద పేద బ్రాహ్మణ బృందాలకు వివిధ యూనిట్ల స్థాపన నిమిత్తం రుణాలను మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. సమాఖ్య గవర్నింగ్ బాడీ సభ్యులు బీవీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, జి.వెంకట్రామయ్య, ఆర్.శ్రీకాంత్, విష్ణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


పేద బ్రాహ్మణులకు రుణాలను అందజేస్తున్న విప్ ప్రభాకర్

పరశురామ అవతారంలో శ్రీవాసు దేవ దర్శనం

పవర్‌పేట, అగ్రహారం, ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పవర్‌పేటలోని శ్రీవాసుదేవస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా స్వామివారిని పరశురామ అవతారంలో అలంకరించారు. తిరుప్పావై, విష్ణుసహస్రనామ పారాయణలు చేశారు. గోదాదేవికి కుంకుమపూజలు చేశారు. ✱ అగ్రహారంలోని జనార్దనస్వామి ఆలయంలో స్వామివారిని శ్రీరామావతారంలో అలంకరించారు. గోష్ఠి బృందం సభ్యులు తిరుప్పావై దివ్యప్రబంధ పారాయణలు చేశారు. గోదాదేవిఅమ్మ వారిని మేళతాళాలతో నగరంలో ఊరేగించారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.


వాట్సాప్ నంబరు
96186 78906




పి.హారిక, ఏలూరు



పి.నాగలక్ష్మి, ఏలూరు



కె.హేమనిగీత, చాటపర్రు, ఏలూరు



జి.ప్రవీణ, ఏలూరు

భగవద్గీత పారాయణం భక్తిముక్తి ప్రదాయకం

ఆర్ఆర్‌పేట, ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భగవద్గీత పారాయణ భక్తిముక్తి ప్రదాయకమని శ్రీస్వస్వరూపానంద స్వామిజీ (శ్రీనివాసమంగాపురం) పేర్కొన్నారు. ఆర్ఆర్‌పేటలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామిజీ గురువారం భగవద్గీత 16వ అధ్యాయం ప్రవచనం చేశారు. తొలుత పోకూరి వైష్ణవి అన్నమయ్య కీర్తనలు గానం చేశారు. నాట్యాచారిణి అలగిరి నాగమణి ఆధ్వర్యంలో ప్రదర్శించిన మోహిని భస్మాసుర నృత్య రూపకం అలరించింది. మోహినిగా విజయాంజలి, భస్మాసురుడిగా నాగమణి, శివపార్వతులుగా భార్గవి, పూజిత నారదుడిగా తేజ, సూత్రధారులుగా సంపత్, అమూల్య, మౌనిక పాత్రోచితంగా అభినయం ప్రదర్శించారు. ఆలయ ఇవో భూపతిరాజు కిషోర్‌కుమార్, ఛైర్మన్ శలా మాణిక్యాలరావు, ధర్మకర్తలు ఈసందర్భంగా కళాకారులను సత్కరించారు.


మోహిని భస్మాసుర నృత్యరూపకం


శ్రీస్వస్వరూపానంద స్వామిజీ

సంక్షేమ పథకాలు అమలు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: పేదప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. వెంకటాపురం, పోణంగిలో నిర్వహించిన జన్మభూమి మాఊరుకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల కుటుంబాలకు చంద్రన్న బీమా భరోసానిస్తోందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. పోణంగి వంతెన నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గ్రామాన్ని ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామన్నారు. పోణంగిలో సామాజిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరు హైమావతి, జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో మురళీగంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రతీఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని స్థానిక ఎస్‌పీడీబీటీ ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు జి.సూర్యనారాయణ చెప్పారు. నగరంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ సహజ వనరులను సంరక్షించుకోవాలని, పచ్చదనం, పరిశుభ్రత ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కె. రత్నంరాజు, అధ్యాపకులు ఆర్‌వీఎస్ఎన్ మూర్తి, డి.అంబేడ్కర్, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

'అప్రతిష్ఠపాల్జేయడానికి కుట్ర'

ఏలూరు అగ్నిమాపక కేంద్ర ప్రాంతం, న్యూస్‌టుడే: హిందూ ధర్మాన్ని అప్రతిష్ఠ పాల్జేయడానికి కొందరు స్వార్థపరులు కుట్ర చేస్తున్నారని.. నగర బ్రాహ్మణ ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు దుర్గాప్రసాద్, అగ్నైజింగ్ కార్యదర్శి వెంకటరమణ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ దుర్గగుడిలో ఇటీవల క్షుద్రపూజలు జరిగాయని వచ్చిన వార్తల్లో నిజానిజాలు పక్కన పెడితే దేవస్థాన పాలకవర్గం, కార్యనిర్వహణాధికారిణి మధ్య నెలకొన్న విబేధాల కారణంగానే ఇటువంటి వివాదాలకు తెరతీస్తున్నారన్నారు.



ఏలూరు

విజయలక్ష్మి విమ్మాక్స్1	హలో
విజయలక్ష్మి విమ్మాక్స్2	ఇన్సిడియస్
అంబిక లిటిల్	టైగర్
అంబిక డీలక్స్	అడ్వెంచర్
అంబికామినీ	జువాంజీ
సత్యనారాయణ మినీ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసీఏ
(మిడిల్ క్లాస్ అబ్బాయ్)	
సాయిబాలాజీ	2 కంట్రీస్
బాలాజీ	ఖాకి
క్రాంతి	మరణ శాసనం

వైభవంగా సంక్రాంతి సంబరాలు

ఏలూరు సాంస్కృతిక న్యూస్‌టుడే: బావిశెట్టివారిపేటలోని కోదండరామాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం, భాషా సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో జన్మభూమి సంక్రాంతి సంబరాలు గురువారం నిర్వహించారు. నాట్యాచార్య గండికోట రాజేష్ శిష్యులు నిర్వహించిన కూచిపూడి నృత్యాలు కళాకారుల జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. జన్మభూమి జానపద కళాబృందాల సమన్వయకర్త ఎల్ఆర్. కృష్ణబాబు, కార్పొరేటర్ గాడి నాగమణి తదితరులు ప్రసంగించారు. సమాచారశాఖ ఏడీ వి. భాస్కర నరసింహం, సిబ్బంది కార్యక్రమాలు పర్యవేక్షించారు.


గండికోట శిష్యబృందం నృత్యాలు

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



చీపురుగూడెంలో బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

చెంబుకు శవయాత్ర

బహిరంగ మలవిసర్జన ఆపాలని అవగాహన

చీపురుగూడెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: బహిరంగ మల విసర్జన ఆపాలని.. బహిరంగ మల విసర్జనతో అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అవగాహన కల్పిస్తూ నల్లజర్ల మండలం చీపురుగూడెంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బహిరంగ మలవిసర్జన అనారోగ్యకరమని, మరుగుదొడ్లు వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో యాత్ర నిర్వహించిన తర్వాత చెంబును సమాధి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సర్పంచి చెల్లు సత్యసాయివరలక్ష్మి, నాయకులు రావూరి వెంకటరమణ, కూసంపూడి వెంకటేశ్వర రావు, చెల్లు వీరవెంకట్రావు, తహశీల్దార్ పి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జన నిర్మూలించాలని కోరుతూ గురువారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని శ్రీగౌతమి జూనియర్ కళాశాల, కొండవీటి డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గోపాలపురం ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయడం ద్వారా కలిగే అనర్థాల గురించి తెలిపే ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

మద్దులగూడెం (ద్వారకాతిరుమల), న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం మద్దులగూడెంలో కోడిపందేల స్థావరంపై ఎస్సై ఐ.వీర్రాజు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం దాడి చేశారు. ఈసందర్భంగా ఇద్దరిని అరెస్టు చేసి, రూ.350 నగదు, ఒక కోడి పుంజు, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్ల మండలం జగన్నాథపురం గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.10,800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు అనంతపల్లి ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు.

గ్యాస్ సమాచారం

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని పద్మశ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ నుంచి శుక్రవారం యాదవోలు, సంగాయగూడెం, చిన్నాయగూడెం, గాంధీనగరం, యర్నగూడెం, త్యాజంపూడి, కృష్ణంపాలెం, సుబ్బరాయపురం, ధుమంతునిగూడెం, కొత్తగూడెం, రామన్నపాలెం, నందిగూడెం, రేగులగుంట, బుచ్చంపేట, కరగపాడు, బుచ్చయ్యపాలెం గ్రామాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తారు.



గోపాలపురం, న్యూస్‌టుడే

నాలుగు సార్లు విన్న దానికంటే ఒకసారి చూడటం ద్వారా గుర్తు పెట్టుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. విద్యా బోధనలో ఇది అత్యంత కీలకమైంది. ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధించడంతో పాటు పాఠ్యాంశాలను దృశ్యాల్లో చూపించడం ద్వారా విద్యార్థులకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది. అందుకే ప్రభుత్వం డిజిటల్ బోధన వైపు దృష్టి సారించి దృశ్యరూప బోధనను ప్రారంభించింది. ప్రభుత్వ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలల్లో దృశ్యరూప బోధనకు శ్రీకారం చుట్టింది. విద్యార్థులు డిజిటల్ తరగతులపై ఆసక్తి చూపుతున్నారు. పాఠాలను సులభంగా అర్థం చేసుకుంటున్నారు.

దృశ్యరూపం.. ఆసక్తికరం

- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు కొత్త శోభ
- డిజిటల్ తరగతులపై విద్యార్థుల మక్కువ

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ఏర్పాటుచేస్తోంది. ఇందులో భాగంగా గోపాల పురం మండల పరిధిలోని నాలుగు ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులను అమలు చేస్తోంది. గోపాలపురం, చిట్యాల, కొవ్వూరుపాడు, రాజంపాలెం పాఠశాలల్లో దృశ్యరూప బోధన విధానాన్ని ఏర్పాటుచేసింది. ఆయా పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు గణితం, సామాన్య, సాంఘిక శాస్త్ర పాఠాలను దృశ్య రూపంలో బోధిస్తున్నారు.

బోధనలో తేడా

డిజిటల్ తరగతుల బోధన గతంలో బోధనకు భిన్నంగా సాగుతోంది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో సాధారణ పద్ధతిలోనే బోధన సాగేది. భౌతిక, రసాయన, జీవశాస్త్ర పాఠాలకు సంబంధించి బోర్డుపై బొమ్మలు వేస్తూ వివరించేవారు. అలా చేయడం ద్వారా తెలివైన విద్యార్థులకు తొందరగా అర్థమయ్యేది. వెనుకబడిన విద్యార్థులకు మాత్రం అర్థమవడానికి ఎక్కువ సమయం పట్టేది. డిజిటల్ తరగతులు అందుబాటులోకి రావడం ద్వారా కష్టతరమైన పాఠాలు సైతం సులువుగా అర్థం చేసుకుంటున్నారు. పాఠ్యాంశాలు దృశ్యరూపంలో ఉండటంతో విద్యార్థులు తెరపై కనిపించే బొమ్మలపై ఆసక్తి పెరిగి తొందరగా నేర్చుకుంటున్నారు.


డిజిటల్ తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయిని

సులువుగా అర్థమవుతున్నాయి



దృశ్య రూపంలో చెబుతున్న పాఠాలు మాకు సులువుగా అర్థమవుతున్నాయి. బొమ్మలు తెరపై చూడటం వల్ల మరచిపోయే పరిస్థితి లేదు. ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించి విద్యాబోధన చేస్తున్నారు.

-కె.మోహన్, 8వ తరగతి విద్యార్థి, కొవ్వూరుపాడు

ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం



ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు తెరపై ప్రత్యక్షంగా కనిపిస్తున్నందున తెలికంగా సులభంగా అర్థమవుతున్నాయి. తద్వారా పాఠాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. తెరపై కనిపించే దృశ్యలు మదిలో నిలిచిపోతున్నాయి.

- సీహెచ్ ఉమామాహేశ్వరి, విద్యార్థిని, గోపాలపురం

సులభంగా అర్థం చేసుకుంటున్నారు



డిజిటల్ తరగతుల్లో బోధన చేయడం ద్వారా వెనుకబడిన విద్యార్థులు సైతం మెరుగుపడుతున్నారు. వారు పాఠాలను సులభంగా అర్థం చేసుకుంటున్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠాలు అర్థమయ్యేలా బోధిస్తున్నాం.

-ఆర్.షాలిని, సైన్సు ఉపాధ్యాయురాలు, గోపాలపురం

విద్యార్థులకు ఎంతో ఉపయోగం



డిజిటల్ తరగతులతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రత్యేక సమయంలో తరగతులు సాగుతున్నాయి. ప్రతి ఒక విద్యార్థికి పాఠాలు అర్థమయ్యేందుకు దృశ్యరూప బోధన బాగా ఉపయోగపడుతుంది. విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

-ఎల్.కె.అన్నపూర్ణ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు, కొవ్వూరుపాడు


కూరగాయలతో దాత కనపర్తి ప్రసాద్


కూరగాయలతో దాత దానవల్లి వెంకటరామయ్య

నిత్యాన్నదాన పథకానికి మూడు టన్నుల కూరగాయలు అందజేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి దాతలు గురువారం మూడు టన్నుల కూరగాయలు అందజేశారు. గుంటూరు ఉండవల్లి కూడలిలోని శ్రీలక్ష్మీ బాలాజీ స్వీట్స్ అండ్ బేకరీ యజమాని కనపర్తి ప్రసాద్ రెండు టన్నుల కూరగాయలను, హనుమాన్ జంక్షన్‌కు చెందిన దానవల్లి వెంకటరామయ్య టన్ను కూరగాయలను విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా దాతను ఈఓ వేండ్ర త్రినాథరావు ప్రత్యేకంగా అభినందించారు.

కల్యాణ మండపం నాణ్యత ప్రమాణాల పరిశీలన

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శేషాచల కొండపై మాధవ కల్యాణ మండప సముదాయాన్ని విజయవాడ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు పాండురంగారావు బృందం గురువారం సందర్శించింది. మండపం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అక్కడక్కడ గాలి బీటలు ఉన్నాయని, నిర్వహణ లోపంతో గోడల జాయింట్ల మధ్య గ్యాప్ ఏర్పడిందని బృంద సభ్యులు తెలిపారు. పరిష్కార మార్గాలను సూచించారు. ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు, ఈఈ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్సు మేళా వాయిదా

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్ల ఏకేఆర్‌జీ కళాశాలలో కళాశాల ఛైర్మన్ చావా రామకృష్ణారావు, ఏలూరు ఆర్టీవో సహకారంతో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహించాల్సిన డ్రైవింగ్ లైసెన్సు మేళా వాయిదా పడినట్లు మానవత సంస్థ మండలాధ్యక్షుడు కామిని వెంకటదుర్గా ప్రసాద్ తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాలతో వాయిదా వేసినట్లు తెలిపారు.

ఘనంగా చినవేంకన్న గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల చినవేంకన్న గ్రామోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ధనుర్మాసం సందర్భంగా పద్మావతి, ఆండాళ్ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి తొళక్కం వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మ వార్లను ఆలయ పండితులు, అర్చకులు హారతులిచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఉత్సవం సాగింది. భక్తులు కర్పూరహారతులతో నీరాజనాలు పలికి ప్రత్యేక పూజలు చేశారు.

దేవరపల్లిలో ఇంటింటికీ తెదేపా

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని స్థానిక నాయకులు గురువారం రాత్రి ప్రారంభించారు. అయిదురోజుల పాటు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తామని మండల తెదేపా మాజీ అధ్యక్షుడు సుంకర దుర్గారావు తెలిపారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటామని అన్నారు. తెదేపా నాయకులు గద్దే సుబ్రమణ్యం, జ్యేష్ఠ వెంకటేశ్వరరావు, తంగెళ్ల మునేశ్వరరావు, తంగెళ్ల గంగరాజు, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా

దేవరపల్లి

రామ్‌నాథ్	ఒక్క క్షణం
శ్రీత్రినాథ్	మిడిల్‌క్లాస్ అబ్బాయి

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	మిడిల్‌క్లాస్ అబ్బాయి
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	అమెజాన్ అడ్వెంజర్స్
శ్రీపద్మజ	ఇది మా ప్రేమకథ
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హాలో
లక్ష్మీనారాయణస్క్రీన్స్2	ఇన్‌సూడియస్

గోపాలపురం

నేడు రెండు గ్రామాల్లో సభలు

త్యాజంపూడి, చిన్నాయగూడెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం త్యాజంపూడి, చిన్నాయ గూడెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు గ్రామ సభలు నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. తహశీల్దారు ఆధ్వర్యంలోని బృంద అధికారులు త్యాజంపూడిలో, ఎంపీడీవో ఆధ్వర్యంలోని బృంద అధికారులు చిన్నాయగూడెంలో పాల్గొంటారు.

అభివృద్ధి, సంక్షేమమే తెదేపా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

చీపురుగూడెం, శింగరాజుపాలెం (నల్లజర్ల), న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే తెదేపా ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నల్లజర్ల మండలం చీపురుగూడెం, శింగరాజుపాలెం గ్రామాలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచి చెల్లు సత్యసాయివరలక్ష్మి, నాయకులు రావూరి వెంకటరమణ, కూసంపూడి వెంకటేశ్వరరావు, చెల్లు వీర వెంకట్రావు, తహశీల్దార్ పి.పద్మావతి, శింగరాజుపాలెంలో జడ్పీటీసీ సభ్యురాలు కొఠారు అనంతలక్ష్మి, సర్పంచి కొఠారు గాంధీ తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న సంక్రాంతి కానుక అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

తెదేపా హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: తెదేపా హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అన్నారు. ద్వారకాతిరుమల మండలం రాజుపాలెం, ద్వారకాతిరుమల, కొమ్మర గ్రామాల్లో గురువారం జన్మభూమి మాఊరు సభలు నిర్వహించారు. కార్యక్రమాలకు ఎంపీపీ ప్రసాద్‌తోపాటు జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గులు, వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా సొమ్ములు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేసి ముఖ్య అతిథుల చేతుల మీదుగా చీరలు, సారె అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలే తమ సమస్యలుగా భావించి తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీరమణి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, డీవీఎస్ చౌదరి, మొగతడకల శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు మల్లిపెద్ది ధనలక్ష్మి, మానికల వెంకటలక్ష్మి, డొక్కా వెంకటేష్, ఎంపీడీఓ కె.వాణి, తహశీల్దారు సుజాత, ఎస్సై ఐ.వీర్రాజు, ఏఓ కె.కమల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న బీమా మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ప్రసాద్

మూడోరోజు జన్మభూమి గ్రామసభలు

వాదాలకుంట, సంజీవపురం, సగ్గొండ (గోపాలపురం): జన్మభూమి మాఊరు కార్యక్రమం మండలంలోని వాదాలకుంట, సంజీవపురం, సగ్గొండ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గురువారం జరిగింది. కార్యక్రమంలో ముందుగా విద్యార్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. వాదాలకుంటలో తహశీల్దారు ఎన్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి సభలో సర్పంచి కె.విద్యాసాగర్, ఎంపీపీ గద్దె అరుణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు మరియమ్మ పాల్గొన్నారు. ఆక్రమణకు గురైన ఊర చెరువును సర్వే చేసి ఆక్రమణలను తొలగించలని కోరుతూ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే రజకపేటలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇప్పించాలని రజకులు అధికారులను కోరారు. 90 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పత్రాలను అందించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సగ్గొండలో ఎంపీడీఓ కృష్ణప్రసాద్ అధ్వర్యంలో అధికారుల బృందం నిర్వహించిన సభలో సర్పంచి మల్లిపూడి రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ మేణ్ణి రత్నాజీ చౌదరి ఏడుగురికి రేషన్ కార్డులు, 14 మందికి పింఛన్లు, 47 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. గ్రామస్థులు విద్యుత్తు, ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సంజీవపురంలో ఈఓపీఆర్‌డీ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన సభలో సర్పంచి కోర్సం వెంకటలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు ఈలి మోహినిపద్మజరాణి, ఎంపీటీసీ సభ్యులు గురజాల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, తెదేపా సీనియర్ నాయకులు నున్న వెంకట మోహన్ రావు, ఉండవల్లి సుభాస్‌చంద్రబోస్, ఈలి శరత్‌బాబు, రాంబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు మేణ్ణి సుధాకర్, శేఖర్ పాల్గొన్నారు. మూడు గ్రామాల్లో మొత్తం 97 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

తెదేపా, వైకాపా వర్గాల మధ్య వాగ్వాదం

యాదవోలు, యర్నగూడెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: దేవరపల్లి మండలం యాదవోలులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో తెదేపా, వైకాపా వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామంలో అభివృద్ధి జరగలేదని వైకాపా వారు, ఎంతో అభివృద్ధి చేశామని తెదేపా వారు వాగ్వాదానికి దిగారు. ఘర్షణ వాతావరణం కనిపించడంతో పోలీసులు జోక్యం చేసుకుని సర్దుబాటు చేశారు. గ్రామసభకు జనం అధికసంఖ్యలో తరలివచ్చారు. ఎంపీపీ శ్రీకాకొళపు వెంకటనరసింహారావు మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తెదేపా ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, తెదేపా నాయకులు సూరి శివచంద్రరావు, అనిశెట్టి ప్రభాకరరావు, ఉపసర్పంచి అనిశెట్టి సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు. యర్నగూడెంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో జడ్పీటీసీ సభ్యురాలు కొయ్యలమూడి సుధారాణి, తహశీల్దారు వై.రవికుమార్, సర్పంచి గుమ్మడి ప్రసాదరావు, సహకార సంఘం అధ్యక్షుడు గద్దే వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు.


యాదవోలులో ఇరువర్గాల వాగ్వాదం


కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

దాడులను నిరసిస్తూ ప్రదర్శన

గౌరీపట్నం (దేవరపల్లి), న్యూస్‌టుడే: మహారాష్ట్రలో దళితులపై జరిగిన దాడులను నిరసిస్తూ అంబేడ్కర్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దేవరపల్లి మండలం గౌరీపట్నంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి సంఘ నాయకుడు కుండా వినాయకవిజయ్ తదితరులు పాల్గొన్నారు.

అవశేషాలు లేకుండా పొగాకు పండించాలి

సంగాయగూడెం (దేవరపల్లి), న్యూస్‌టుడే: పురుగుమందుల అవశేషాలు లేకుండా పొగాకు పండించిన రైతులకు ప్రోత్సాహకాలు ఇస్తామని ఐటీసీ అధికారి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. దేవరపల్లి మండలం సంగాయగూడెంలో గురువారం నిర్వహించిన పొగాకు రైతు సదస్సులో ఆయన మాట్లాడుతూ పురుగు మందుల అవశేషాలతో పొగాకు పరిశ్రమకు పెనుముప్పు ఉందన్నారు. ఈవిషయాన్ని రైతులు గ్రహించి అవశేషాలు లేకుండా చూడాలని కోరారు. దేవరపల్లి వేలం కేంద్ర నిర్వహణాధికారి ఎం.హనుమంతు రావు మాట్లాడుతూ అవశేషాల కారణంగా పొగాకుకు గిరాకీ లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. రైతు నాయకుడు కరుటూరి శ్రీనివాస్, పి.ఎస్.ఎస్. సంస్థ అధికారి సీతారామరాజు, పొగాకు బోర్డు క్షేత్రాధికారి ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మండలంలో పేకాట, కోడిపందేలు, గుండాటలు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ద్వారకాతిరుమల ఎస్సై ఐ.వీర్రాజు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సెక్షన్ 30 పోలీస్ యాక్టు, 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అరెస్టు చేస్తామన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. గత మూడు నెలల్లో పేకాట, కోడిపందేలకు సంబంధించి 34 కేసులు నమోదు చేసి 165 మందిని అరెస్టు చేశామన్నారు. రూ.2 లక్షల నగదు స్వాధీనం చేసుకుని కోర్టుకు అప్పగించామన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని తమశాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, వాలీబాల్ తదితర సంప్రదాయ క్రీడలను నిర్వహిస్తామని తెలిపారు. యువత చెడుదోవ పట్టకుండా ఇలాంటి సంప్రదాయ క్రీడల్లో పాల్గొనేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.


ఎస్సై ఐ.వీర్రాజు

చెరకు సాగుపై రైతుల మొగ్గు

దేవరపల్లి, న్యూస్‌టుడే: చెరకు సాగుపై మెట్ట రైతులు మొగ్గు చూపుతున్నారు. గతంలో చాలా ఎక్కువ విస్తీర్ణంలో చెరకు పంట సాగయ్యే మెట్ట ప్రాంతంలో ప్రతికూల పరిస్థితులతో గత కొన్నేళ్లుగా సాగు కుదించుకుపోయింది. సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, పరిశ్రమలు సహకరించకపోవడం, చెరకు నరికేందుకు కూలీల కొరత తదితర సమస్యల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లిపోయారు. చెరకు సాగు విస్తీర్ణం బాగా క్షీణించిన నేపథ్యంలో చెరకు పరిశ్రమల యాజమాన్యాలు రాయితీలు ప్రకటిస్తున్నాయి. చెరకును నేరుగా విత్తడం కాకుండా ట్రేలలో పెంచిన నారును నాటే విధానం అమలులోకి రావడంతో చెరకు సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.


యర్నగూడెంలో కొత్తగా సాగుచేసిన చెరకుతోట

మొండి బకాయిదారులకు ప్రత్యేక మేళా

దేవరపల్లి, న్యూస్‌టుడే: రుణాలు తీసుకుని చెల్లించకుండా ఉండిపోయిన మొండి బకాయిదారులకు ఈనెల 8, 9, 10 తేదీల్లో ప్రత్యేక మేళాను తమ బ్రాంచి వద్ద నిర్వహిస్తామని దేవరపల్లిలోని ఎస్‌బీఐ చీఫ్ మేనేజరు ఎస్.శివాజీ తెలిపారు. మొండి బకాయిలకు వడ్డీ రాయితీతో పాటు అసలులో కూడా రాయితీ ఇస్తామన్నారు. మేళాలో ముందుగా చెల్లించేందుకు వచ్చిన వారికి ప్రత్యేక రాయితీ ఇస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని మొండిబకాయిదారులు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొవ్వూరు

పోచవరంలో బ్రెయిలీ జయంతి

పోచవరం(తాళ్లపూడి)న్యూస్‌టుడే: మండలంలోని పోచవరం ప్రాథమికోన్నత పాఠశాలలో లూయిబ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బ్రెయిలీ చేసిన కృషిని వివరించారు. అంధులు చదివేందుకు, రాసేందుకు లిపిని ఆయన కనిపెట్టారని ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాబాయమ్మ, శ్రీను,. భద్రాచలంలు పాల్గొన్నారు.

పట్టణ కబుర్లు

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే : గోష్పదక్షేత్రం : క్షేత్రంలోని షిరిడీసాయినాథుడు, దగ్గువారి వీధి సాయిబాబా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయాలను దర్శించుకున్నారు. **క్రిస్టియన్‌పేట :** వీధుల్లో సేకరించిన చెత్తాచెదారాలను వెంటనే తొలగించడం లేదని, వీధి కూడళ్లలో పోగులుగా పోసి వదిలివేయడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు.

రంగవల్లులకు.. ఆహ్వానము



ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906

ఫలించిన ప్రయోగం


- కళకళలాడుతున్న శివారు భూములు
- రైతన్న మోములో ఆనందం

వేగేశ్వరపురం(తాళ్లపూడి)న్యూస్‌టుడే

సాగునీటి వృథాను అరికట్టి శివారు భూములకు అందించేలా చేసిన ఆధునికీకరణ పనులు సత్ఫలితాలనిచ్చాయి. నీటి వృథాను అరికట్టేలా రివిట్‌మెంట్‌ను వేశారు. వృథాలేకుండా ఖరీఫ్‌లో సాగునీరు అందింది. రైతుంతా సకాలంలో నాట్లు వేశారు దీంతో దిగుబడులు ఆశాజనంగా వచ్చాయి. అన్నదాతల మోములో ఆనందం వెల్లివిరిసింది. క్రమక్రమంగా తగ్గుతూ వచ్చిన ఆయకట్టు పెరిగింది.

పథకం పేరు:వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం
పథకం నిర్మాణం :1976
ఆధునికీకరణకు ముందు విస్తీర్ణం: 3134ఎకరాలు
పనులు చేసిన తర్వాత విస్తీర్ణం(ప్రస్తుతం): 3700
ఏయే గ్రామాలకు : వేగేశ్వరపురం, కుక్కునూరు, తాళ్లపూడి, బల్లిపాడు, తిరుగుడుమెట్ట, పెద్దేవం
అదనపు పైపులైన్ల ఏర్పాటుతో : మరో మూడు గ్రామాలకు సాగునీరు
ఆధునికీకరణ వ్యయం : రూ. 8. 33కోట్లు
చేసిన పనులు: ప్రధాన కాల్వ రివిట్‌మెంట్, యంత్రాల బిగింపు
ప్రస్తుత పరిస్థితి: పచ్చదనంతో కళకళలాడుతున్న పైర్లు
అదనపు పనులు: ప్రధాన కాల్వకు ఇరువైపులా రహదారి నిర్మాణం, తాగునీరు తెచ్చుకునేలా రేవుల ఏర్పాటు

తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం పంపులకు 30ఏళ్లు అవ్వడంతో సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆధునికీకరణ పనులు చేశారు. అయితే రబీపంటకు విరామం ప్రకటించిన రైతులు ఆరుతడి పంటలు వేశారు. పంట బాగానే పండింది. పూర్తిస్థాయిలో పనులు చేయడంతో ప్రస్తుతం ఖరీఫ్ పంట ఆశాజనకంగా పండింది. ఎకరానికి 35బస్తాల నుంచి 45బస్తాల దిగుబడి వచ్చిందని రైతులు చెబుతున్నారు. రాత్రి సమయాల్లో సాగునీరు కోసం పడే ఇబ్బందులు తప్పాయని రైతులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పథకం నుంచి నీరు విడుదలవుతున్న దృశ్యం



నాట్లు వేస్తున్న కూలీలు

ఏంచేశారంటే..

కొత్తగా మోటారుపంపులను బిగించారు. నీరు వచ్చే పైపులను వేశారు. నీరు వృథా అరికట్టేలా ఏపీఎస్ఐడీసీ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. నీరు వేగంగా శివారు ప్రాంతాలకు వెళ్లేలా గోడల మాదిరిలా రివిట్‌మెంట్‌ను నిర్మించారు. గట్టు పటిష్ఠంగా ఉండేలా ఏర్పాటు చేశారు. కాల్వలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు సాగునీరు భూములకు అందుతోంది. అడుగుభాగంలో కూడా ఇనుము, కంకర, సిమెంట్‌తో పటిష్ఠంగా నిర్మించారు. శివారుభూములకు సాగునీరు కొరత లేదని రైతులు వివరిస్తున్నారు. ప్రధాన కాల్వ నుంచి ఉపకాల్వల ద్వారా పంటభూములకు సాగునీరు అందుతోంది. ప్రధాన కాల్వకు ఇరువైపులా రహదారిని ఏర్పాటు చేశారు. ఈదారి గుండా 12టన్నుల పంటను ఇంటికి తెచ్చుకునే వీలు ఉంది. ఆయా గ్రామాల ప్రజలు తాగునీరు తెచ్చుకునేలా రేవులను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లోని మురుగునీరు వెళ్లేలా డ్రెయిన్ల పనులు చేశారు.

ఉపకాల్వల ఉద్ధరణకు ప్రతిపాదనలు

ప్రధాన కాల్వ ఆధునికీకరణ వల్ల ఆయకట్టు పెరిగింది. ఇంకా ఆయకట్టును పెంచేలా ఉపకాల్వలకు పనులు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. మరో రూ. 3. 50కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఈపనులు పూర్తయితే నీరు వృథా ఉండదు. అదనంగా మరో 1000 ఎకరాలు పెరిగే అవకాశం ఉంది.

సక్రమంగా సాగునీరు



ఆధునికీకరణ పనులు చేసిన తర్వాత సక్రమంగా సాగునీరు అందుతోంది. శివారుభూములకు నీరు వస్తోంది. సాగునీరు కోసం ఇబ్బందులు లేకుండా ఉన్నాం. ఖరీఫ్‌లో ఎకరానికి 35నుంచి 40బస్తాల దిగుబడి వచ్చింది. **-శ్రీనివాసు, రైతు**

ఇబ్బందులు తీరాయ్



సాగునీటి ఇబ్బందులు తీరాయి. మెరకప్రాంతాలు, శివారుభూములకు సాగునీరు వస్తోంది. పంటలు బాగా పండాయి.

-అంబటి వీరబాబు, రైతు

ఆయకట్టు పెరిగింది



పనులు చేయడంతో సక్రమంగా నీరు అందుతోంది. కొత్త మోటార్లను ఏర్పాటు చేశాం. ఉపకాల్వలకు పనులు చేయడం వల్ల మరో 1000 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. ప్రతిపాదనలను పంపాం.

-కైగాల రాంబాబు, వేగేశ్వరపురం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రక్తదానంతో ప్రాణప్రదాతలవ్వాలి

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే : ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో అందించే రక్తం సంజీవనిగా మారుతుందని కొవ్వూరు ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వి. సుబ్బారావు పేర్కొన్నారు. జిల్లా వైద్యవిధాన పరిషత్తు (ఏలూరు), అవంతి సంస్థ, కళాశాల సంయుక్తాధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ 2006 ఏడాది నుంచి ప్రతి ఏటా విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారుతున్నారన్నారు. అమూల్యమైన రక్తాన్ని వెలకట్టలేమని, యువ చైతన్యంతోనే రక్తదాన సంకల్పం సాకారమవుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించాలన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి రక్త నిల్వ కేంద్ర వైద్యాధికారి జి. శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేసే యువతను ప్రోత్సహించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. గతేడాది 3,200 మంది నుంచి వివిధ శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి అందించామన్నారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది 71 యూనిట్ల రక్తాన్ని దానం చేశారన్నారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



సామూహిక విష్ణుపారాయణ చేస్తున్న పండితులు

విష్ణు పారాయణతో విశేష ఫలాలు

పాత ఊరు (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : ధనుర్మాస వ్రత క్రతువులో తిరుప్పావై పాశుర పఠనం, విష్ణు సహస్ర నామ పారాయణ చేయడం వల్ల విశేష ఫలాలు ఉంటాయని పండితులు ఉపన్యసించారు. ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకుని గోదావరితీరాన కోదండ రామాలయంలో గురువారం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ చేశారు. పారాయణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సహస్ర నామార్చన నిర్వహించి పారాయణ కొనసాగించారు. పండితులు ఇనగంటి ఉమారామారావు ఉపన్యసిస్తూ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వూరులో 84సార్లు పారాయణ ప్రక్రియ పూర్తయిందన్నారు. ధనుర్మాసంలో ధనస్సు ధరించిన శ్రీరామచంద్రమూర్తి ఆరాధనతో సకల శుభాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు, తుట్టగుంట భైరవమూర్తి, పమ్మి రవిబాబు, కోడూరి విజయ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

బాపూజీ నగర్ (కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత నిచ్చి సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఎం. పుష్పలత పేర్కొన్నారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక చైతన్య పాఠశాల విద్యార్థులు సైకిల్ ర్యాలీని గురువారం నిర్వహించారు. స్థానిక పాఠశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, విజయ్‌విహార్ మీదుగా పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పుష్పలత మాట్లాడుతూ మానవుడికి చర, స్థిర ఆస్తులు ఎన్ని ఉన్నా సంపూర్ణ ఆరోగ్యం లేకపోతే ఆనంద జీవనాన్ని సాగించలేరన్నారు. ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయామానికి కనీసం అరగంట కేటాయించాలన్నారు. మొక్కల పెంపకానికి శ్రద్ధ చూపి, వాతావరణ కాలుష్యాన్ని రూపుమాపేందుకు నడుంబిగించాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా ఆలోచన సాగాలన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఎస్ఎస్ఎన్. మూర్తి, ఉపాధ్యాయులు పీవీఎస్. రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

సినిమా

కొవ్వూరు	
గాయత్రి	**ఒక్క క్షణం**
అనన్య	**ఎంసీఏ**
చాగల్లు	
వెంకటకృష్ణ	**ఏంజెల్**
వెంకట్రామ	**రాజా ది గ్రేట్**

కొవ్వూరు

లేవండి!
మేల్కొండి! గమ్యం
చేరే వరకు
విశ్రమించకండి.
- స్వామి వివేకానంద

పరిశుభ్రతలోనే ఆరోగ్య రహస్యం

వేగేశ్వరపురం(తాళ్లపూడి)న్యూస్‌టుడే: పరిశుభ్రతలోనే ఆరోగ్యం రహస్యం దాగి ఉందని, ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎన్‌ఎస్‌ఎస్ అధికారి వీరస్వామి తెలిపారు. మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలో గౌరీపట్నం సెంట్‌మేరీస్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. మొక్కల వద్ద శుభ్రం చేసి నీళ్లు పోశారు.



అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి

■ మంత్రి కె.ఎస్.జవహర్ ■ 7, 8, 9 వార్డులలో జన్మభూమి సభలు

మసీదువీధి, విజయవిహార్ కూడలి, పాతపేట (కొవ్వూరుపట్టణం), న్యూస్‌టుడే : ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి పారదర్శక పాలన కొనసాగిస్తున్నారని ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ పేర్కొన్నారు. అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 7, 8, 9 వార్డులలో సభలను గురువారం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యాచరణ అమలు ప్రాధాన్యతను వివరించి స్వచ్ఛత-శుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పురపాలకోన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ పట్టణ సాకారంపై ప్రదర్శనిచ్చారు. 7వ వార్డు సభకు కౌన్సిలర్ సూరపనేని సత్యవతి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జవహర్ జన్మభూమి సంకల్ప ప్రతిజ్ఞను అధికారులు, నాయకులు, ప్రజలతో చేయించారు. అనంతరం మాట్లాడుతూ అపార వనరులను సద్వినియోగం చేసుకుని నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా తీర్చిద్దేందుకు జన్మభూమి కార్యక్రమాలు మార్గదర్శకంగా మారతాయన్నారు. ఛైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్-2018 పురస్కారాన్ని సాధించాలన్న సంకల్పంతో ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తున్నామన్నారు. కేంద్ర బృందాన్ని మెప్పించే రీతిలో స్వచ్ఛ ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. వైస్‌ఛైర్మన్ దుద్దుపూడి రాజారమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పర్యావరణ సంకల్పానికి అనుగుణంగా మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. మాజీ ఛైర్మన్ సూరపనేని చిన్ని, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి మాట్లాడగా కమిషనర్ టి.నాగేంద్రకుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. 8, 9 వార్డుల్లో సభలకు కౌన్సిలర్లు పరిమెళ్ల వరలక్ష్మి, మారిశెట్టి రాజు అధ్యక్షత వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు, అన్నప్రాశనలు, పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించారు. వార్డు కమిటీల సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి జవహర్

సారా రహిత సమాజ స్థాపనకు కృషి

పెద్దేవం, రావూరుపాడు, చిక్కాల, కలవలపల్లి(తాళ్లపూడి, చాగల్లు) న్యూస్‌టుడే: మండలంలోని పెద్దేవం గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. స్థానికులు పలు సమస్యలను అధికారులకు విన్నవించారు. గ్రామస్థులు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని, జన్మభూమి కమిటీసభ్యులు అడ్డుతగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్నా పింఛన్ రావడం లేదన్నారు. రుణమాఫీ సొమ్ము బ్యాంకుఖాతాలో జమకాలేదని తెలియజేశారు. రేషన్‌కార్డులు రాలేదని వివరించారు. కొద్దిసేపు గందరగోళ పరిస్థితి చోటుచేసుకుంది. అనంతరం కార్యక్రమం సజావుగానే సాగింది. లబ్ధిదారులకు పింఛన్,రేషన్, రుణాల పత్రాలను అందజేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. సాయంత్రం మంత్రి జవహర్ విచ్చేశారు. లబ్ధిదారులకు పింఛన్, రేషన్ తదితర వాటిని ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సర్పంచి లక్ష్మీకాంతం, కార్యక్రమ నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి రేఖారాణి, జేడీఏ గౌషియాబేగం, ఎంపీపీ అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మంగాభవాని, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

చాగల్లు మండలంలో

మండలంలోని చిక్కాల, కలవలపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మంత్రి జవహర్ విచ్చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సారారహిత సమాజం స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మణి, అనంతలక్ష్మి, వైస్‌ఎంపీపీ రామ్మూర్తి, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈడీ వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ వేగిచిన్న, తెదేపా మండల అధ్యక్షుడు బొడ్డురాజు తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహకారం మరువరానిది

తాళ్లపూడి, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన సహకారం, ప్రాధాన్యత మరువరానిదని మంత్రి జవహర్ పేర్కొన్నారు. తాళ్లపూడిలో ఈనెల 8న నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. పలు శాఖల అధికారుల సమన్వయంతో జరుగుతున్న పనులను చూశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈప్రాంతంలో రూ.800కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. మరో రూ.150కోట్లతో పనులు చేస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు ఇచ్చామన్నారు. ఈప్రాంతం అంతా సుభిక్షంగా ఉందన్నారు. సొసైటీ అధ్యక్షుడు సుబ్బారాయచౌదరి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారు వెంకట్రావు, ఆర్డీవో సత్యనారాయణరావు, ఏడీఏ రామ్మోహనరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.


తాళ్లపూడిలో విద్యార్థులు, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది ప్రదర్శన

ఆత్మగౌరవ దీక్ష

తాళ్లపూడి, న్యూస్‌టుడే: తాళ్లపూడి మండలంలో ఆత్మగౌరవ దీక్షను గురువారం నిర్వహించారు. ఆయా పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో జ్యోతిర్మయి మాట్లాడుతూ పూర్తిగా బహిరంగ మలవిసర్జన అరికట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలన్నారు. గ్రామంలో ర్యాలీలు నిర్వహించారు. ఆయా ప్రధాన కూడళ్ల వద్ద మానవహారం చేశారు. ఈకార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దోమతెరల పంపిణీ

పంగిడి(కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత నిచ్చి వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలని సర్పంచ్ పొట్రు సుజాత పేర్కొన్నారు. మండలంలోని పంగిడి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు దోమతెరలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ అవార్డు పొందిన గ్రామంలో మలేరియా వంటి రోగాల వ్యాప్తిని కూడా పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ఎం.రామ్‌గోపాల్ శ్రీధర్, స్మార్ట్ విలేజ్ పార్టనర్ పీకే.రంగారావు, ఉపసర్పంచ్ తోట దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.


కొత్తగా సాగుచేసిన చెరకుతోట

చెరకు సాగుపై రైతుల మొగ్గు

దేవరపల్లి, న్యూస్‌టుడే: చెరకు సాగుపై మెట్ట రైతులు మొగ్గు చూపుతున్నారు. గతంలో చాలా ఎక్కువ విస్తీర్ణంలో చెరకు పంట సాగయ్యే మెట్ట ప్రాంతంలో ప్రతికూల పరిస్థితులతో గత కొన్నేళ్లుగా సాగు కుదించుకుపోయింది. సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, పరిశ్రమలు సహకరించకపోవడం, చెరకు నరికేందుకు కూలీల కొరత తదితర సమస్యల నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లిపోయారు. చెరకు సాగు విస్తీర్ణం బాగా క్షీణించిన నేపథ్యంలో చెరకు పరిశ్రమల యాజమాన్యాలు రాయితీలు ప్రకటిస్తున్నాయి. చెరకును నేరుగా విత్తడం కాకుండా ట్రేలలో పెంచిన నారును నాటే విధానం అమలులోకి రావడంతో చెరకు సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.

సౌరపంపులతో విద్యుత్తు ఆదా : సీఎండీ దొర

పోచవరం, రాగోలపల్లి, తుపాకుల గూడెం(తాళ్లపూడి) న్యూస్‌టుడే: విద్యుత్తును ఆదా చేసే దిశగా సౌరపంపులను రాయితీపై ఇస్తున్నామని విశాఖపట్నం విద్యుత్తు సీఎండీ హెచ్‌వై దొర తెలిపారు. తాళ్లపూడి మండలంలోని పోచవరం పరిధిలో సౌర పంపులను ఆయన గురువారం పరిశీలించారు. పంపుల పనితీరు, నీరు విడుదల తదితర అంశాలు పరిశీలించారు. ఆయా రైతులతో ఆయన మాట్లాడారు. ఐదు జిల్లాల పరిధిలో ఈపీడీసీఎల్ ద్వారా ఎన్టీఆర్ జలసిరి కింద 4వేల సౌర పంపులు ఇచ్చామన్నారు. 2400పంపులకు నిధులను విడుదల చేశామన్నారు. ఇంకా 196 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఒక్కో పంపునకు రూ.3.05లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీంట్లో రూ.55వేలు రైతు, ప్రభుత్వం, 30 శాతం ఈపీడీసీఎల్ చెల్లిస్తుందన్నారు. పాతమోటార్లను తీసి కొత్త మోటార్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాత మోటార్ల వల్ల విద్యుత్తు వాడకం పెరుగుతుందన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన చేశామని, కొత్తవాటిని అమర్చడం వల్ల 40శాతం విద్యుత్తు ఆదా అవుతుందన్నారు. మోటారు మార్పిడికి రూ.35వేలు చెల్లించాలన్నారు. జిల్లాలో 10వేల లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 1200మంది రైతులు ముందుకు వచ్చారని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ సత్యనారాయణరెడ్డి, డీఈ తిలక్, ఏడీఈ కృష్ణనాయక్, డైరెక్టరు శేషుకుమార్, ఏఈ మల్లేశ్వరరావు, సబ్‌ఇంజనీరు శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న సీఎండీ దొర

దొమ్మేరు, చిడిపి గ్రామాల్లో స్వచ్ఛ సంకల్ప ప్రతిజ్ఞ

దొమ్మేరు(కొవ్వూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రజల్లో సంతృప్తి స్థాయిని 50శాతంకు పైగా తీసుకురావాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని ఎంపీడీవో ఏ. రాము పేర్కొన్నారు. మండలంలోని దొమ్మేరు, చిడిపి గ్రామాల్లో మూడవ రోజు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాము ముందుగా అధికారులు, ప్రజా ప్రతినిధులతో, ప్రజలతో స్వచ్ఛ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అభినందనీయమన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛ భారత్‌ను సమర్థవంతంగా నిర్వహించి ప్రతి పల్లె ప్రగతి పథంలో పయనించేలా అందరూ కృషి చేయాలన్నారు. అదే విధంగా వివాహాల సందర్భంగా ఎస్సీలకు రూ.40వేలు, బీసీలకు రూ.30వేలు, మైనార్టీ ముస్లిం, క్రైస్తవ సోదరులకు రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని అందించి ఆ కుటుంబాల్లో మరింత ఆనందాన్ని ప్రభుత్వం నింపుతోందన్నారు. ఎంపీపీ వాడవల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు గారపాటి శ్రీదేవి, ఉపసర్పంచ్ వట్టికూటి తాతాజి, సొసైటీ అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, నాయకులు ముదునూరి నాగరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



నరసాపురం

అన్న సమారాధన

అరుంధతీపేట (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ రహదారిలోని పాండురంగస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని వివేకానంద వృద్ధాశ్రమంలో సార్వ గ్రామానికి చెందిన కడలి కుటుంబరావు ఆర్థిక సహాయంతో అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొపనాతి బుష్యేంద్రరావు, అవనిగడ్డ కృపారావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం మొగల్తూరులో శుక్రవారం పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు ప్రభుత్వ యంత్రాంగం, పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన ప్రారంభించనున్న సమగ్ర రక్షిత మంచినీటి పథకం వద్ద, ప్రదర్శనగా వెళ్లనున్న రహదారులను శుభ్రపరిచి ముగ్గు, బ్లీచింగ్ చల్లే కార్యక్రమాలను పంచాయతీ సిబ్బంది చేపట్టారు. మొగల్తూరులో నూతనంగా ఏర్పాటు చేసిన సమగ్ర రక్షిత మంచినీటి పథకం వద్ద ఫిల్టర్ బెడ్ నెలకొల్పారు. ప్రజలకు అవసరమైన నీటిని శుద్ధిచేసి సరఫరా చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మొగల్తూరు, రామన్నపాలెం, శేరేపాలెం, కొత్తపాలెం గ్రామాల్లోని సుమారు 50 వేల మంది ప్రజలకు శుద్ధి జలాలు సరఫరా చేయాల్సి ఉంది. దీనికి అనుగుణంగా ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్ నెలకొల్పారు. దీని నుంచి గంటకు 1.25 లక్షల లీటర్ల శుద్ధి జరుగుతుంది. ప్రజల సరిపడా నీటిని సరఫరా చేసేందుకు వీలుంటుంది.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం నరసాపురంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు గురువారం పరిశీలించారు. రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన మల వ్యర్థ శుద్ధి ప్లాంటును మంత్రి లోకేష్ ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈసందర్భంగా పట్టణ వీధుల్లో భారీ ప్రదర్శన ఉంటుందని, తెదేపా శ్రేణులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

యువనేత పర్యటనను విజయవంతం చేయాలి

మొగల్తూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గానికి తొలిసారిగా రానున్న తెదేపా యువనేత, మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని శాసనసభ్యుడు బండారు మాధవనాయుడు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. శుక్రవారం ఉదయం మొగల్తూరులో మంత్రి లోకేష్ ప్రారంభించనున్న సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని గురువారం ఆయన పరిశీలించారు. లోకేష్ పర్యటన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం మొగల్తూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆయా వర్గాలతో మాట్లాడారు. మంత్రి పాలకొల్లు నుంచి సాయంత్రం 3 గంటలకు నరసాపురం వస్తారని, అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం వాహనాల్లో ప్రదర్శనగా మొగల్తూరు చేరుకుంటారన్నారు. స్థానిక రామాలయం కూడలి నుంచి కోటరోడ్డు మీదుగా సమగ్ర రక్షిత మంచినీటి పథకం వద్దకు చేరుకుంటారన్నారు. ఆ పథకాన్ని ప్రారంభించిన తర్వాత గాంధీబొమ్మ కూడలికి చేరుకుని అక్కడ నిర్వహించే జన్మభూమి మావూరు సభలో పాల్గొంటారని మాధవనాయుడు తెలిపారు. ఎమ్మెల్యే ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ డీఈలు బీవీ గిరి, ఆర్.నరసరాజు, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామరాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



మంత్రి లోకేష్ ప్రారంభించనున్న రక్షిత మంచినీటి పథకం

జన్మభూమితో ప్రజలకు మేలు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వంలో ప్రజలు పనులకోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగే వారని, ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాల ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వస్తున్నారని ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. జన్మభూమి కార్యక్రమాలతో ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. పట్టణంలోని 9, 10, 11, 12, 14 వార్డులలో గురువారం జన్మభూమి సభలు నిర్వహించారు. తొమ్మిది, 14వ వార్డుల్లో జరిగిన జన్మభూమి సభలకు ఎమ్మెల్యే మాధవనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రెండు వార్డుల్లో రూ.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేశామన్నారు. పురపాలక ఛైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రజలదేనన్నారు. గృహ వ్యర్థాలను పొడి, తడి చెత్తగా వేర్వేరు సంచుల్లో అందించాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో పురపాలక వైస్‌ఛైర్మన్ పొన్నాల నాగబాబు, కమిషనర్ వెంకటరమణ, ప్రత్యేకాధికారి వెంకట్రావు, డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ పొత్తూరి రామరాజు, కౌన్సిలర్లు అధికారి అనంతరామారావు, సాయినాథ్ ప్రసాద్, తుమ్మలపల్లి వెంకటరమణ, పెమ్మాడ శ్రీదేవి, భూసారపు రాఘవమ్మ, తెదేపా పట్టణ అధ్యక్షుడు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురం నార్త్, సీతారాంపురం సౌత్, రాజుగారితోట, మల్లవరం లంక (నరసాపురం గ్రామీణ), న్యూస్‌టుడే: గ్రామాల్లో మిగిలి ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే జన్మభూమి కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఎంపీపీ వాతాడి కనకరాజు అన్నారు. మండలంలోని సీతారాం పురం సౌత్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సర్పంచి అడబాల అయ్యప్పనాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నదే తెదేపా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, బుర్రకథ దళం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీతారాంపురం నార్త్ పంచాయతీ వద్ద సర్పంచి చినమిల్లి భుజంగవేణి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీ బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.కన్నమనాయుడు, తహశీల్దారు సూర్యనారాయణరెడ్డి, రాజుగారితోట సర్పంచి కొండా యాకోబు, మల్లవరం పెదలంక సర్పంచి గొట్టుముక్కల మురళీధర్, ఎంపీటీసీ సభ్యుడు దండుబోయిన వెంకటరత్నంప్రసాద్, మాదాసు నర్సింహరావు, వెలుగు ఏపీఎం సీహెచ్ రాజేష్, స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల కోశాధికారి కొండవీటి త్రినాథ్, జిల్లా తెదేపా కార్యదర్శి వాతాడి ఉమా మహేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షుడు కొట్టు నర్సింమూర్తి, మండల తెదేపా ఎస్సీ విభాగం అధ్యక్షుడు రేవు ప్రభుదాసు, సీసీలు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు బాండ్లు అందజేస్తున్న సర్పంచి, ఎంపీడీఓ

వియర్ ఛానల్ నిర్మాణం పూర్తిచేయాలి

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు నుంచి మోడి గ్రామం మీదుగా పేరుపాలెంసౌత్ వరకు చేపట్టిన వియర్ ఛానల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని మోడిలో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభలో భాజపా, జనసేన నాయకులు అధికారులకు వినతిపత్రం అందించారు. ముత్యాలపల్లిలో సర్పంచి కొపనాతి పల్లయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పలువురు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి సంకు మురళీకృష్ణ, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దారు ఎస్. హరినాద్, కొల్లాటి బాలకృష్ణ, శివాలయం ఛైర్మన్ కొల్లాటి పెంటయ్య, దొంగ శ్రీను, తెలుగు యువత మండల శాఖ అధ్యక్షుడు నాగిడి రాంబాబు, వాటాల శ్రీను, దొంగ శ్రీపడుకొండలు, కొల్లాటి మూలాస్వామి, మాజీ సర్పంచి కర్రి వీరాస్వామి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి జన్మభూమి గ్రామసభలు వాయిదా

మొగల్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని కేపీపాలెం సౌత్, కేపీపాలెంనార్తు గ్రామాల్లో శుక్రవారం జరగాల్సిన గ్రామసభలను వాయిదా వేశామని ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ గ్రామాల్లో ఈ నెల 8న సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నరసాపురం	
కనకదుర్గ	ఎంసీఏ
అన్నపూర్ణ	----------
రాజరాజేశ్వరి	హలో
మొగల్తూరు	
శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకిమినీ	2కంట్రీస్




ముక్కు సూర్యదీప్తి, కొప్పర్రు



వై.సువర్ణ మాధురి, తూర్పుతాళ్లు

ప్రసన్న, పేరుపాలెం



లక్ష్మి, నరసాపురం



పోలిశెట్టి దుర్గాభవాని, కొప్పర్రు





ఝాన్సీ, కేపీ పాలెం



కె.కీర్తన, మొగల్తూరు

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం


దుప్పట్లు పంపిణీ చేస్తున్న సత్యనారాయణరావు

నరసాపురం పట్టణం, నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే: వైఎన్ కళాశాల సామాజిక సేవా విభాగం ఆధ్వర్యంలో 22వ వార్డు కొత్త కాలనీలోని అగ్ని ప్రమాద బాధితులకు గురువారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.వెయ్యి నగదు, నూతన వస్త్రాలు, దుప్పట్లను 14 కుటుంబాలకు అందజేశారు. ఈసందర్భంగా కళాశాల కార్యదర్శి డాక్టరు చినమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ మహిళలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి యర్రమిల్లి గోపాలకృష్ణమూర్తి, బీఈడీ కళాశాల కరస్పాడెంట్ పోలిశెట్టి రఘురామారావు, పాలకవర్గ సభ్యులు వైడీఎన్ మణి, ప్రిన్సిపల్ ఏఆర్ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కర్ణ వెంకటేశ్వరరావు, సామాజిక సేవా విభాగం సమన్వయకర్త బీఎన్ఎస్వీ ప్రసాద్, కేసీఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకాలనీ (నరసాపురం పురపాలకం), న్యూస్‌టుడే: పట్టణంలోని 22వ వార్డులో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు న్యూలైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు, వంట సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని బాధితులకు సరకులు అందజేశారు. న్యూలైఫ్ మినిస్ట్రీస్ సంస్థ సేవా కార్యక్రమాలను అభినందించారు.

ఖాళీస్థలాలను కోడిపందేల బరులకు ఇస్తే చర్యలు


ఖాళీస్థలాలను పరిశీలిస్తున్న పట్టణ ఎస్సై చంద్రశేఖర్, తహశీల్దార్ సూర్యనారాయణరెడ్డి

లాకుపేట (నరసాపురం పట్టణం), న్యూస్‌టుడే: కోడిపందేల బరుల నిర్వహణకు పట్టణ పరిధిలోని ఖాళీస్థలాలను ఇచ్చే యజమానులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై కె.చంద్రశేఖర్ హెచ్చరించారు. కోడిపందేల నిర్వహణను అడ్డుకునేందుకు ప్రభుత్వం నియమించిన సంయుక్త కార్యాచరణ సమితిలో సభ్యులైన పట్టణ ఎస్సై చంద్రశేఖర్, తహశీల్దార్ జి.సూర్యనారాయణరెడ్డి గురువారం పట్టణంలోని పలు ఖాళీస్థలాలను పరిశీలించారు. కోడిపందేలు నిర్వహణ జరగవచ్చనే అనుమానం ఉన్న స్థలాల యజమానులకు తాఖీదులు అందజేశారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మరాజుపాలెం (నిడదవోలు), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ సెంట్రల్ అధ్యక్షుడు కూచిపూడి వీరవెంకట రామారావు అన్నారు. తిమ్మరాజుపాలెంలో నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా విభాగం ద్వారా.. రోటరీ సెంట్రల్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వేమగిరి పరమహంస యోగానంద నేత్ర వైద్యాలయం సహకారంతో ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. శిబిరాన్ని రోటరీ సెంట్రల్ మాజీ అధ్యక్షుడు పాతూరి నాగేశ్వరరావులు ప్రారంభించారు. బండి వేణుగోపాలకృష్ణ ఆర్థిక సాయంతో కళ్లజోళ్లను అందించారు. శిబిరంలో 200 మందికి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. అంతకు ముందు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో శ్రమదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అయినపర్తి మురళీకృష్ణ, క్లబ్ కార్యదర్శి వీడీ గంగాధరరావు, కోశాధికారి చింతల కిషోర్, అసిస్టెంట్ గవర్నర్ ముళ్లపూడి వెంకట్రావు, జిల్లా కార్యదర్శి గాలి రాఘవయ్య, ప్రత్తిపాటి త్రిమూర్తులు, నీరుకొండ సుబ్రహ్మణ్యం, బీఎన్‌వీ ప్రసాద్, మద్దుకూరి రామకృష్ణ, అధ్యాపకులు కె.వేణులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు



ఉంగ్రాజవరంలో ప్రచారం నిర్వహిస్తున్న పోలీసులు

ఉంగ్రాజవరం,న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ ముసుగులో కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్సై కె.గంగాధరరావు హెచ్చరించారు. ఉంగ్రాజవరంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రచారం చేశారు.

సమాచారం ఇవ్వాలి..

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించే వ్యక్తులపై సమాచారం అందించాలని ఇరగవరం తహశీల్దార్ జి.మమ్మీ కోరారు. పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ. మండల పరిషత్తు అధికారులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. చట్టవిరుద్ధంగా ఎవరైనా కోడి పందేలు నిర్వహించడం, ప్రోత్సహించడం చేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. గుండాట, పేకాట జూదాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గ్రామాల్లో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ సుబ్బారావు, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, ఉప తహశీల్దార్ కేఎస్ఆర్ శాస్త్రి, ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు, ఇరగవరం ఎస్సై జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోడిపందేలు నిర్వహించవచ్చనే సమాచారమున్న తూర్పువిప్పర్రు, కంతేరు, కొత్తపాడు, అయినపర్రు, కె.ఇల్లిందలపర్రు, సూరంపూడి ప్రాంతాల్లో అధికారుల బృందం పర్యటించి.. స్థలాల యాజమానులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

ఆర్టీసీ సమాచారం

పైడిపర్రు (తణుకు), న్యూస్‌టుడే: తణుకు నుంచి దూర ప్రాంతాలకు శుక్రవారం వెళ్లే ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్ ఖాళీల వివరాలు గురువారం రాత్రి 8 గంటల వరకు ఇలా ఉన్నాయి.

బస్సు వివరం- బయలుదేరు	సమయం-	ఖాళీలు.
తణుకు- బీహెచ్ఈఎల్ (సూపర్ లగ్జరీ)-	రా.8.30-	13
తణుకు- బీహెచ్ఈఎల్ (ఇంద్ర)-	రా. 9.00-	23
కాకినాడ- బీహెచ్ఈఎల్ (ఇంద్ర)-	రా. 10.15-	8
కాకినాడు- బీహెచ్ఈఎల్ (వెన్నెల స్లీపర్)-	రా.11.00-	13
తణుకు- విశాఖపట్నం (డీలక్స్ సర్వీస్)-	రా. 9.00-	21
తణుకు- భద్రాచలం (ఎక్స్‌ప్రెస్ సర్వీస్)-	రా.8.30-	8
తణుకు- సింధనూరు (సూపర్ లగ్జరీ)-	మ.2.15-	5.
తణుకు- బీహెచ్ఈఎల్ (సూపర్ లగ్జరీ)-	రా. 9.15-	12
తణుకు- బీహెచ్ఈఎల్ (ఇంద్ర)-	రా. 11.15-	12
తణుకు- విశాఖట్నం (సూపర్ లగ్జరీ)-	ఉ. 9.30-	11
తణుకు- బీహెచ్ఈఎల్ (గరుడ ఏసీ)-	రా.9.50-	12.
తణుకు బీహెచ్ఈఎల్ (వెన్నెల స్లీపర్)-	రా. 11.00-	9
కాకినాడ- బెంగళూరు (వోల్వో ఏసీ)-	రా. 7.00-	17

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఇరగవరం, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా జయంతి సందర్భంగా రేలంగిలో సత్యసాయి సేవాసమాజం ఆధ్వర్యంలో గ్రామంలో సాయిబాబా ఊరేగింపు గురువారం నిర్వహించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అధికర సంఖ్యలో సాయి సమాజం భక్తులు పాల్గొన్నారు..

పేరుకున్న తూడు..
ముందుకెళ్లని నీరు..!



కాలువకు అడ్డుగా పెరిగిన తూడు

పెరవలి,న్యూస్‌టుడే :

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి..ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ప్రచారం చేస్తున్నారు..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా పంట కాలువలు అధ్వానంగా ఉన్నాయి. నరసాపురం డివిజన్‌లో నిడదవోలు-నరసాపురం మెయిన్ కాలువకు 6 లాకులు 69 ఉప కాలువలు ఉన్నాయి. నిడదవోలు నియోజకవర్గంలో ప్రస్తుతం రైతులు వరి నారుమళ్లువేసి..దమ్ము పనులు చేస్తున్నారు. సాగునీరు అందక శివారు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెరవలి, ఇరగవరం మండలాల్లోని రైతులకు నిడదవోలు..నరసాపురం కాలువ నుంచి ఉపకాలువ సాగు నీరందిస్తుంది. పెరవలి, కాపవరం గ్రామాల మీదుగా ఇది వెళ్తుంది. స్థానికులు చెత్త వేస్తుండడంతో నీరు పారని దుస్థితి నెలకొంది. గ్రామ పంచాయతీలే కాలువ నిర్వహణ బాధ్యతలు చూడాలని నీటి పారుదల అధికారులు స్పష్టం చేస్తున్నారు.

✺ బ్యాంకు కాలువ నుంచి మరో ఉపకాలువ 1200 ఎకరాలకు సాగునీరందిస్తుంది. ఖండవల్లిలో ఈ కాలువలో చెత్త మేట వేసి ఉంది. ఈ ప్రాంతంలో కాలువకు సిమెంట్ రేవు కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రేవు సైతం కనిపించకుండా చెత్తా చెదారం కప్పేసింది. దీంతో దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

✺ బ్యాంకు కాలువ నుంచి పిట్టలవేమవరం కాలువ మీదుగా మల్లేశ్వరం వద్ద ప్రారంభమైన పుట్టగోడు కాలువ అన్నవరప్పాడు శివారు వద్ద నక్కలకాలువలో కలుస్తుంది. పొలాల్లోని మిగులు జలాలను దీనిలోకి వదులుతారు. అన్నవరప్పాడు గ్రామం మధ్య నుంచి కాలువ వెళ్తుంది. స్థానికంగా ఉండే మురుగునీరు అంతా దీనిలోనే కలుస్తుంది.

✺ నరసాపురం మెయిన్ కాలువ నుంచి సాగునీరు అందించే గరప కాలువ కొత్తపల్లిఅగ్రహారం, నల్లాకులవారిపాలెం, కాపవరం ఆయుకట్టుపై నుంచి వెళుతుంది. ఇది మూడువేల ఎకరాలకు సాగునీరందిస్తుంది.



కాలువలో వ్యర్థాలు

గ్రామాల మధ్య నుంచి కాలువ ప్రవహిస్తుండటంతో..

కాలువలు గ్రామాల మధ్యలో నుంచి వెళ్తుండడంతో స్థానికంగా ఉండే చెత్తచెదారం అంతా వీటిల్లో పడేస్తున్నారు. దీంతో నీరు ముందుకెళ్లని పరిస్థితి ఏర్పడింది. దీనిని తొలగించడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు.

శుభ్రం చేస్తున్నాం



సాగునీరందకపోవటంతో స్వచ్ఛందంగా కాలువలను శుభ్రం చేసుకుంటున్నాం. కానూరు అగ్రహారం గ్రామంలోని పంటబోదెలకు నీరందక అవస్థలు పడుతున్నాం. ఖండవల్లిలోని రాజులబోదె చెత్త చెదారంతో నిండిపోయింది. దీనిని తవ్వించి రైతులకు సాగునీరందించేలా చర్యలు తీసుకోవాలి.

-చెల్లపిల్ల శ్రీరామచంద్రమూర్తి, రైతు

వ్యర్థాలు తొలగించాలి



కాలువలో వ్యర్థాలు వేస్తున్నారు. వీటిని తొలగిస్తేనే నీరు ముందుకెళ్తుంది. కాలువల్లోని రేవులు కూడా అధ్వానంగా మారాయి. ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై అధికారులు వెంటనే స్పందించాలి. **-రాంబాబు, ఖండవల్లి**

సమస్య పరిష్కరించాలి



కాలువ దుర్గంధ భరితంగా మారింది. ప్రజారోగ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి. పంచాయతీలు, అధికారులు సమన్వయంగా వ్యవహరించి, సమస్యను పరిష్కరించాలి.

-కాపక వెంకటేశ్వరరావు, కాకరపర్రు

పరిశీలించి చర్యలు చేపడతాం

కాలువలను పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం.

- వెంకటనారాయణ,డీఈ, నీటిపారుదలశాఖ

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

రావిమెట్ల, గోపవరం, సూరాపురం, రామ్‌నగర్, గణేష్‌చౌక్‌కూడలి (నిడదవోలు), న్యూస్‌టుడే: జన్మభూమి ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని మున్సిపల్ ఛైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని 5, 6, 8, 9వ వార్డుల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎం.మోహనరావు, మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, పట్టణ తెదేపా అధ్యక్షుడు గూడపాటి వెంకట్రావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పేరూరి సాయిబాబా, కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, కౌన్సిలర్లు కారింకి నాగేశ్వరరావు, కేదారిశెట్టి సునీత, గుడ్ల నాంగాల్యాదేవి, సుంకవల్లి శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు. నిడదవోలు మండలంలోని రావిమెట్ల, గోపవరం, సూరాపురం గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురికి నూతన రేషన్‌కార్డులు అందించారు. మండల ప్రత్యేకాధికారి సూర్యభగవాన్, ఎంపీడీవో ఎ.ఆంజనేయులు, తహశీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఈవోఆర్డీ లక్ష్మీకాంతం, సర్పంచులు రాంగోను కోటసత్యవతి, పంచదార దుర్గాప్రసాద్, కారింకి దొరయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ కృష్ణమూర్తి

ఉంగ్రాజవరం మండలంలో..

పాలంగి,కె.సావరం(ఉంగ్రాజవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా జన్మభూమి సదస్సులు ఉపయోగపడతాయని ఎంపీపీ తొర్లపాటి సర్వేశ్వరరావు అన్నారు. పాలంగి,కె.సావరం గ్రామాల్లో జన్మభూమి మాఊరు సదస్సులను గురువారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు కోమట్లపల్లి వెంకటసుబ్బారావు,సర్పంచి ఊబలంక దానమ్మ, జన్మభూమి కమిటీ మండలశాఖ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, ప్రత్యేకాధికారి ఎం.రామారావు,ఎంపీడీవో బి.వీరాస్వామి,తహశీల్దార్ ఈది జాన్‌రాజు పాల్గొన్నారు.

సౌరపంపులతో విద్యుత్తు ఆదా

పోచవరం, రాగోలపల్లి, తుపాకులగూడెం(తాళ్లపూడి) న్యూస్‌టుడే: విద్యుత్తును ఆదాచేసే దిశగా సౌరపంపులను రాయితీపై ఇస్తున్నామని విశాఖపట్నం విద్యుత్తు సీఎండీ హెచ్‌వై దొర తెలిపారు. తాళ్లపూడి మండలంలోని పోచవరం పరిధిలో సౌర పంపులను ఆయన గురువారం పరిశీలించారు. పంపుల పనితీరు, నీరు విడుదల తదితర అంశాలు పరిశీలించారు. ఆయా రైతులతో ఆయన మాట్లాడారు. ఐదు జిల్లాల పరిధిలో ఈపీడీసీఎల్ ద్వారా ఎన్టీఆర్ జలసిరి కింద 4వేల సౌరపంపులు ఇచ్చామన్నారు. 2400పంపులకు నిధులను విడుదల చేశామన్నారు. ఇంకా 196 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఒక్కో పంపునకు రూ.3.05లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీంట్లో రూ.55 వేలు రైతు, ప్రభుత్వం, 30 శాతం ఈపీడీసీఎల్ చెల్లిస్తుందన్నారు. పాతమోటార్లను తీసి కొత్త మోటార్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



నిడదవోలు

శ్రీగణపతి	ఒక్కక్షణం (ఉ॥ 11, సా॥ 6)
శ్రీగణపతి	హలో (మ॥ 2. రా॥ 9)
రాధాకృష్ణ	ఎంసీఏ

తణుకు

వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	జుమంజీ
నరేంద్ర	అమెజాన్ ఎడ్వెంచర్
మినీ నరేంద్ర	మోహినిపిశాచి-2
ప్రత్యూష	ఏంసీఏ
ప్రత్యూష మినీ	రాజాది గ్రేట్
ప్రత్యూష డిజిటల్	శ్రీ చిలుకూరి బాలాజీస్వామి
లక్ష్మి	ఒక్కక్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

నిడదవోలు

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

పాలంగి(ఉండ్రాజవరం),న్యూస్‌టుడే: మండలంలోని పాలంగిలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం వల్ల రెండు వాటాల తాటాకిల్లు దగ్ధమైంది. బాధితులను వైకాపా నాయకుడు నందిగం భాస్కరరామయ్య,రైతువిభాగం జిల్లా అధ్యక్షుడు బూరుగుపల్లి సుబ్బారావు తదితరులు గురువారం పరామర్శించారు. రూ 5 వేల నగదు,బియ్యం పంపిణీ చేశారు.

'చెత్త'గించరే..!

నిధులు వ్యయం.. ఫలితం శూన్యం

నిడదవోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధనకు ఘనవ్యర్థాల నుంచి సంపద తయారీ కేంద్రాలు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీనిని 2016లో ప్రారంభించారు. కానీ ఇంత వరకు ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో అమల్లోకి రాలేదు. గ్రామాల్లో సేకరించిన చెత్తను వేరు చేసి సంపద తయారీ కేంద్రాలకు తీసుకొచ్చేందుకు సిబ్బంది కొరత ఒక వైపు, వాహనాల కొరత మరో వైపు వేధిస్తున్నాయి. దీంతో ఏడాదిన్నర కిందట నిర్మించిన నిడదవోలు మండలం సమిశ్రగూడెం, ఉండ్రాజవరం, పెరవలి మండలంలోని కానూరు, అజ్జరం గ్రామాల్లో ఘనవ్యర్థాల నుంచి సంపద కేంద్రాల షెడ్లు నిరుపయోగంగా ఉన్నాయి.



బీటలు బారిన కేంద్రం

ప్రారంభం కాని పనులు

గ్రామం: పందలపర్రు
నిధులు: రూ. 5లక్షలు
జనాభా: 3200
సేకరించాల్సిన చెత్త: రెండున్నర టన్నులు
ప్రస్తుత పరిస్థితి : కేంద్రం ఏర్పాటుకు స్థల సమస్య ఏర్పడింది. చివరకు పురుషోత్తపల్లి నుంచి పందలపర్రు వెళ్లే రహదారి సమీప ప్రాంతాన్ని కేటాయించారు. ఇక్కడ ఉన్న మురుగు కాలువను సగం వరకు షట్రుతో పూడ్చి వేశారు. పెండ్యాల కాలువ ఆయకట్టు పరిధిలోని విజ్జేశ్వరం, పురుషోత్తపల్లి గ్రామాల పంటచేల నుంచి వచ్చే మురుగునీరు పారే అవకాశం ఉండదు. వర్షాకాలంలో మురుగునీరు సక్రమంగా పారక పంటచేలు నీట మునిగే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. దీనిని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



పందలపర్రులో..

నాణ్యత..మూణ్నాళ్ల ముచ్చట

గ్రామం: సమిశ్రగూడెం
నిధులు : రూ. 7.85 లక్షలు (ఉపాధి హామీ నుంచి)
పంచాయతీ కేటాయించింది: రూ. 70వేలు
జనాభా: 8015
సేకరించాల్సిన చెత్త: నిత్యం 8 టన్నులు
ప్రస్తుత పరిస్థితి: చెత్త సేకరణ కుండీలు ఏర్పాటు చేయలేదు గట్టి అట్టలు, ప్లాస్టిక్ సామగ్రి, పాత దుస్తులు, వాటర్‌బాటిల్స్, పాత బ్యాగులు, పాత చెప్పులు, ఇనుప వస్తువులు, ఎలక్ట్రికల్ వస్తువులు వంటివి వేరు వేసేందుకు కుండీలు కట్టి ఖానాలు ఏర్పాటు చేశారు. ఘనవ్యర్థాల నుంచి సంపద తయారీ చేసేందుకు షెడ్డును ఏర్పాటు చేసి 12 వరకు ఖానాలు నిర్మించారు. ఇవి శిథిలావస్థకు చేరుకుని నిరుపయోగంగా ఉన్నాయి.



సమిశ్రగూడెం : ఘన వ్యర్థాల నుంచి సంపద తయారీ కేంద్రం

ఎప్పటికి పూర్తవుతుందో..?

గ్రామం: గోపవరం
నిధులు: రూ. 5లక్షలు
జనాభా: 2612
సేకరించాల్సిన చెత్త: నిత్యం 2 టన్నులు
ప్రస్తుత పరిస్థితి: గ్రామంలో సేకరించిన చెత్తను రహదారుల పక్కనే వేస్తున్నారు. ప్రజలు దుర్వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాతగోపవరంలో ఎంపీపీ పాఠశాల-2 పక్కనే దీని నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. రూఫ్‌లెవెల్ వరకు పూర్తి చేశారు. మిగిలిన పనులు చేయడానికి కూడా ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది.



నిర్మాణంలో ఉన్న సంపద తయారీ కేంద్రం

మందగమనం ...

గ్రామం : డి. ముప్పవరం
నిధులు : రూ. 5లక్షలు
జనాభా : 2899
సేకరించాల్సిన చెత్త : 2 టన్నులు
ప్రస్తుత పరిస్థితి : కంపోస్టుయార్డుకు స్థలాన్ని కేటాయించారు. స్థలం ఉన్నా పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు పూర్తి కావడానికి చాలా సమయం పడుతుంది.



రహదారి పక్కనే చెత్త

రంగవల్లులకు..

ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు
96186 78906





వి. జ్యోత్స్న
కాకరపర్రు,
పెరవలి



డి.లీల , తిమ్మరాజుపాలెం

సంక్షిప్త సమాచారం

నిడదవోలు, న్యూస్‌టుడే

నిడదవోలు, న్యూస్‌టుడే: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నిడదవోలు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వీవీ రామారావు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించారు.

రావిమెట్ల: బ్రెయిలీ జయంతి వేడుకలను నిడదవోలు మండలం రావిమెట్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా అంధ విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఎంపీడీవో ఎ. ఆంజనేయులు, మండల విద్యాశాఖాధికారి పీవీ పాపారావు, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయుడు ఆర్. లక్ష్మణరావు, సర్పంచి రాంగోను కోటసత్యవతి, సూర్యారావు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్: ఈ నెల 7న నందిన సుబ్బారావు, లీలావతి కల్యాణ మండపంలో ఉచిత ధ్యాన శిక్షణ-జ్ఞానబోధ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంఎ ప్రసాద్ తెలిపారు.

తిమ్మరాజుపాలెం: ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ఈనెల 5న హెచ్‌ఐవీ హెపటైటిస్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అయిన పర్తి మురళీకృష్ణ తెలిపారు.

నిడదవోలు: ఈనెల 5న 12, 14, 24వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి. కృష్ణమోహన్ తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

డి.ముప్పవరం (నిడదవోలు), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని నిడదవోలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యురాలు పి. సరళ అన్నారు. నిడదవోలు మండలం డి. ముప్పవరంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు బృందాలుగా ఏర్పడి బహిరంగ మలవిసర్జన వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు ఎం. స్వాతిశ్రీ, కె. రాజేష్, పీఎల్‌ఎన్‌వీ ప్రసాద్, ఎన్. సుజాత, బి. సుమలత, ఎ. కోటేశ్వరరావు, ఎం. నాగమణిలు పాల్గొన్నారు.

వడ్లూరు(ఉండ్రాజవరం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానోపాధ్యాయిని సత్యవాణి అన్నారు. మండలంలోని వడ్లూరు ఉన్నతపాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై గ్రామంలో అవగాహన ప్రదర్శన చేశారు.

రక్తదానంతో ప్రాణప్రదాతలవ్వాలి

కొవ్వూరుపట్టణం, న్యూస్‌టుడే : ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో అందించే రక్తం సంజీవనిగా మారుతుందని కొవ్వూరు ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. వి. సుబ్బారావు పేర్కొన్నారు. జిల్లా వైద్యవిధాన పరిషత్తు (ఏలూరు), అవంతి సంస్థ, కళాశాల సంయుక్తాధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ 2006 ఏడాది నుంచి ప్రతి ఏటా విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారుతున్నారన్నారు. అమూల్యమైన రక్తాన్ని వెలకట్టలేమని, యువ చైతన్యంతోనే రక్తదాన సంకల్పం సాకారమవుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించాలన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి రక్త నిల్వ కేంద్ర వైద్యాధికారి జి. శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా రక్తదానం చేసే యువతను ప్రోత్సహించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. గతేడాది 3,200 మంది నుంచి వివిధ శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి అందించామన్నారు. కళాశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది 71 యూనిట్ల రక్తాన్ని దానం చేశారన్నారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదుకోవడం కర్తవ్యంగా భావించాలి

షావుకారుపేట (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: వృద్ధులను ఆదుకోవడం ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పురపాలక ఫ్లోర్‌లీడర్ యడ్ల తాతాజి పేర్కొన్నారు. గ్రామీణ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక హోమియో ఆసుపత్రిలో పదిమంది వృద్ధకళాకారులకు రూ.500 చొప్పున పింఛన్లను ఆయన అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొలుకులూరి జయప్రకాశ్‌నారాయణ, రామకృష్ణ ఆనందరాజు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల అమలుకు జన్మభూమి

కాపవరం (పాలకొల్లు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని స్థానిక శాసనమండలి సభ్యుడు అంగర రామమోహన్ అన్నారు. మండలంలోని కాపవరంలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర, సంయుక్త కలెక్టర్ కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా అంగర మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజాసంక్షేమమే జయంగా పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషిచేస్తున్నారని అన్నారు. జేసీ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందని అర్హులు జన్మభూమిలో పాల్గొన్న అధికారులకు దరఖాస్తులు చేసుకుని పథకాలను అందుకోవాలని అన్నారు. సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగంచేసుకుని ఉపాధి పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి అంగర అనిత, ఎంపీటీసీ సభ్యురాలు పాలా విజయకుమారి, రాష్ట్ర కల్లుగీత సంఘ డైరెక్టర్ మేడిశెట్టి సత్యనారాయణ, తహశీల్దారు దాసి రాజు, కట్టా రామకృష్ణ, అంగర వరప్రసాద్, పాలపర్తి రామారావు, గూడూరి రామకృష్ణ, వార్డు, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు బాండ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

★ వెలివెల పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో సర్పంచి వీరవల్లి రమాదేవి, ఎంపీడీవో ఎ.వి.అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు దొమ్మేటి ఏసుదాసు, కండిబోయిన నాగేశ్వరరావు, కోట రాంబాబు, వీరవల్లి శివ, కెల్ల సింహాచలం, విత్తనాల రామారావు పాల్గొన్నారు.

★ దిగమర్రులో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో సర్పంచి పెచ్చెట్టి నరసింహస్వామి, మండల విద్యాశాఖాధికారి ముదునూరి రంగరాజు, ఉప సర్పంచి తమ్మినీడి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, రాపాక డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

లజపతిరాయ్‌పేట (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: సద్గురు నాన్నగారి జ్ఞాపకార్థం ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఆశ్రం ఆసుపత్రి నేతృత్వంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు సత్యనారాయణ, దర్శి శ్రీనివాసరావు గుప్త గురువారం తెలిపారు. గుండె, మూత్రసంబంధ వ్యాధులు, ఎముకలు, నరాలు, మెదడు, వెన్నుపూస, శరీరంపై కణతులు, కడుపులో గడ్డలు, పేగుజారుట, కంటిశుక్లాలు, చెవి-ముక్కు-గొంతు సంబంధిత వ్యాధులకు నిర్ధరణ పరీక్షలు చేస్తారన్నారు. గోకరాజు లైలా గంగరాజు సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందజేస్తారన్నారు.





ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో మూడోరోజు బుధవారం ఆరోగ్యం - పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యుడు కె.శ్రీరామమూర్తి, పురపాలక స్వచ్ఛభారత్ విభాగ నిర్వాహకురాలు శ్రీవిద్య, మణికంఠ, ఎన్.ఎస్.ఎస్ విభాగాల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామనారాయణలు, సీడీడీసీ కార్యదర్శి డాక్టర్ బి.వి.రాఘవయ్య పాల్గొన్నారు.

సినిమా


పాలకొల్లు


అడబాల థియేటర్స్ స్క్రీన్1	**ఎంసిఎ**
అడబాల థియేటర్స్ స్క్రీన్ 2	**అమెజాన్ అడ్వంచర్స్**
గీతా అన్నపూర్ణ	**హలో**
మారుతి	**ఒక్క క్షణం**
శ్రీనివాస డీలక్స్	**2 కంట్రీస్**
శ్రీనివాస మినీ	**ఆక్సిజన్**
శ్రీనివాస డిజిటల్	**అదిరింది**
రంజని	**సారథి**

ప్రణాళికతో చదివితే సత్ఫలితాలు

యలమంచిలి, న్యూస్‌టుడే: పదో తరగతిలో మంచి మార్కులు రావాలంటే ప్రణాళికతో చదువు కొనసాగించాలని జడ్పీటీసీ సభ్యుడు బోణం నాని అన్నారు. యలమంచిలి ఉన్నతపాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నమూనా ప్రశ్నావళితో కూడిన పుస్తకాలను గురువారం పంపిణీచేశారు. ఉపాధ్యాయుడు డి.వి.శాస్త్రి ఆర్థికసాయంతో వీటిని సమకూర్చారు. అధ్యక్షత వహించిన సర్పంచి వెలిచేటి నరసింహవర్మ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను నిలబెడుతూ లక్ష్యంవైపు దూసుకెళ్లేలా విద్యార్థులు కష్టపడాలని సూచించారు. కాజ తూర్పు సర్పంచి సత్తినీడి రాజా, ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్.చిట్టిబాబు, యూటీఎఫ్ నాయకులు మంచెం వెంకటేశ్వరరావు, పోలిశెట్టి క్రాంతి, మాణిక్యాలరావు, అడబాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.











స్వాగతం - సుస్వాగతం













శ్రీ నారా లోకేష్ గారు
రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు ఐటీ శాఖామాత్యులు

డా॥ నిమ్మల రామానాయుడు గారు
M.A., M.Phil., Ph.D.
శాసనసభ్యులు, పాలకొల్లు

జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా నేడు పాలకొల్లు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్న యువ నాయకులు, రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ గార్కి స్వాగత శుభాకాంక్షలతో...

పాలకొల్లు మండల గ్రామ పంచాయతీలు

A.V. అప్పారావు, M.P.D.O., పాలకొల్లు మండలం మరియు సిబ్బంది	**G. మల్లిఖార్జునరావు** DLPO, నరసాపురం

ఆగర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	దగ్గులూరు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	అగర్తిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
దిగమర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	అరట్లకట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	గవరపేట గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
బల్లిపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	గోరింటాడ గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	భగ్గేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
కాపవరం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	చందపర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
చింతపర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	లంకలకోడేరు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
తిల్లపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	పాలమూరు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	ఉల్లంపర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
పెదమామిడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	వడ్లవానిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	పూలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
వాలమర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	శివదేవుని చిక్కాల గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	వరిధనం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది
సగంచెరువు గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	వెలివెల గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది	వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం, సెక్రటరీ & సిబ్బంది

ఈనాడు, పాలకొల్లు 91776 66034

పోలవరం

ఇద్దరు వ్యక్తులకు జైలు

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: ఇటీవల జీలుగుమిల్లిలో నిర్వహించిన పోలీసు తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు ఐదు రోజుల జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై పలగాని చెన్నారావు గురువారం తెలిపారు. జంగారెడ్డిగూడెం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎంవీఎస్ ప్రభాకర్ శిక్ష ఖరారు చేసినట్లు వివరించారు.

ఇసుక ట్రాక్టరు పట్టివేత

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సూర్యభగవాన్ గురువారం తెలిపారు. గంగవరం గ్రామానికి చెందిన కండెల్లి శామ్యేల్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానిక వీఆర్వో పొన్నా శివరామకృష్ణరమేష్ ఇచ్చిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు చెప్పారు.

అక్కాచెల్లెళ్లు.. ఆటల్లో దిట్టలు

❖ ఆ ముగ్గురూ క్రీడల్లో ఛాంపియన్లు ❖ తండ్రి లేకున్నా ప్రతిభతో పతకాలు ❖ జోనల్, రాష్ట్ర స్థాయిల్లో రాణింపు



లాంగ్ జంప్‌లో శిక్షణ పొందుతున్న సుమలత

ఆ ముగ్గురూ అక్కాచెల్లెళ్లు. తండ్రి చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోయారు. తల్లి కూలి పనులతో జీవనం సాగిస్తూ పిల్లలను చదివిస్తున్నారు. వారి కుటుంబంలో వెనుకా, ముందూ కూడా చదువుకున్న వారు లేరు. అలాంటి కుటుంబలో పుట్టిన ఆ ముగ్గురూ మొక్కవోని దీక్షతో విద్యాభ్యాసం చేస్తున్నారు. చదువుతో పాటూ క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభతో రాణిస్తున్నారు.


బహుమతులు అందుకుంటున్న అనిత, శైలజ

బూసరాజుపల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే

ప్రభుత్వం నిర్వహించే జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి పోటీల్లో ముగ్గురూ ఛాంపియన్‌షిప్‌లను సాధించి గుర్తింపు తెచ్చుకున్నారు. క్రీడా ప్రతిభతో ఉజ్వల భవితకు లక్ష్యాలను నిర్దేశించుకుని మరిముందుకు సాగుతున్నారు. వారే బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి ఏపీ గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలలో చదువుతున్న తెల్లం సుమలత, శైలజ, అనిత. వారిపై స్ఫూర్తిదాయకమైన కథనం.


సాధించిన పతకాలు, జ్ఞాపికలతో శైలజ, అనిత, సుమలత

చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి..

జీలుగుమిల్లి మండలంలోని పాతచీమలవారిగూడెం గ్రామానికి చెందిన తెల్లం కన్నారావు, కుమారిలకు ముగ్గురూ ఆడపిల్లలు. తల్లిదండ్రులిద్దరూ వ్యవసాయ పనులు చేసుకుంటూ పిల్లలను చదివించే వారు. కన్నారావు ఆరేళ్ల కిందట అనారోగ్యంతో చనిపోయారు. ఎలాంటి చదువుకోని కుమారి కూలి పనులు చేసుకుంటూనే పిల్లల చదువును కొనసాగిస్తున్నారు. పెద్దకుమార్తె **సుమలత** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ చదువుతోంది. రెండో కుమార్తె **శైలజ** 9వ తరగతి, మూడో కుమార్తె **అనిత** 5వ తరగతి చదువుతోంది. వీరు ముగ్గరు కూడా ప్రాథమిక విద్య నుంచి స్థానిక బూసరాజుపల్లి గురుకుల పాఠశాలలోనే చదువుతూ ఉత్తమ ప్రతిభను చూపుతున్నారు.

మూడుసార్లు విజేత

సుమలత ఈ విద్యా సంవత్సరం ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో నిర్వహించిన గిరిజన గురుకుల క్రీడా పోటీల్లో అండర్-19 విభాగం 100, 200 మీటర్లు, రిలే పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్‌ల్లో ప్రథమస్థానంలో నిలిచి వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ సాధించింది.

✺ చింతూరులో జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో కూడా ఈమె ప్రథమంగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. గత విద్యాసంవత్సరం కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద నిర్వహించిన జిల్లా, రాష్ట్రస్థాయి గిరిజన క్రీడా పోటీల్లో కూడా ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. అన్ని స్థాయి పోటీల్లోనూ పతకాలను సొంతం చేసుకుంది. క్రీడా ప్రతిభతో వ్యాయామోపాధ్యాయురాలిని అవుతానని పేర్కొంది.

ఐపీఎస్ అవుతా

శైలజ ఈ విద్యా సంవత్సరం యర్రగొండపాలెంలో జరిగిన రాష్ట్ర స్థాయి గురుకుల క్రీడా పోటీల్లో అండర్-17 విభాగం నుంచి 100, 200 మీటర్ల పరుగుపందెం, ఖోఖోలో ప్రథమస్థానంలో నిలిచింది. రిలేలో ద్వితీయస్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను సాధించింది.

✺ చింతూరులో జరిగిన జోనల్‌స్థాయి పోటీల్లో 100, 200 మీటర్ల పరుగుపందెం, రిలే, ఖోఖోలో ప్రథమంగా నిలిచి ద్వితీయ ఛాంపియన్‌షిప్‌ను అందుకుంది.

✺ గత విద్యాసంవత్సరంలో కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద జరిగిన జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పతకాలను సాధించింది. విద్య, క్రీడా ప్రతిభతో ఐపీఎస్‌ను అవుతానని ఆమె చెప్పింది.

లాంగ్‌జంప్‌లో...

చింతూరులో జరిగిన జోనల్‌స్థాయి క్రీడాపోటీల్లో **అనిత** అండర్-14 విభాగం నుంచి 100, 200, 50 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం సాధించింది. లాంగ్‌జంప్‌లో ద్వితీయంగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను చేజిక్కించుకుంది. ఎన్నో పతకాలను అందుకుంది. తాను ఏమి కావాల్లో ఇంకా నిర్ణయించుకోలేదని, ఉత్తమ భవితను సాధిస్తానని తెలిపింది.

రాష్ట్ర క్రీడా పాఠశాలకు సిఫార్సు చేస్తాం

ముగ్గురు అక్కాచెల్లెళ్లు మా పాఠశాల, కళాశాలకు మంచి గుర్తింపును తీసుకువస్తున్నారు. క్రీడల్లో మంచి ప్రావీణ్యం చూపుతున్నారు. నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు ప్రోత్సహిస్తున్నాం. వారిని రాష్ట్ర క్రీడా పాఠశాలలో చేర్పించేందుకు సిఫార్సు చేస్తాం.

-రాజేశ్వరశర్మ, ప్రిన్సిపల్

నేడు ఉచిత వైద్య శిబిరం

రాజవరం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: రాజవరం పంచాయతీ మంగపతిదేవిపాలెంలోని సన్‌షైన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ నారా కేశవరావు గురువారం తెలిపారు. జంగారెడ్డిగూడెం అరుంధతి ధర్మప్రచార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరంలో ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్యులు పాల్గొని పరీక్షలు చేస్తారని చెప్పారు.

యర్రంపేటలో వైకాపా రచ్చబండ

యర్రంపేట (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: యర్రంపేటలో వైకాపా రచ్చబండ కార్యక్రమం గురువారం రాత్రి నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షుడు తెల్లం బాలరాజు స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిరుమలాపురం సొసైటీ అధ్యక్షుడు దాసరి విష్ణు, ఎంపీటీసీ సభ్యురాలు యెగ్గిన వెంకటలక్ష్మి, పార్టీ మండల కన్వీనరు గొడ్డటి నాగేశ్వరరావు, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు చింతలపూడి కిశోర్, చవాకుల సూరిబాబు, ఉస్సే బాబూరావు పాల్గొన్నారు.

'ఆత్మగౌరవ దీక్ష' ప్రదర్శన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా బుట్టాయగూడెంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం ప్రదర్శన చేశారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలు, గ్రామాల్లోని వీధులను శుభ్రంగా ఉంచడంపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. ప్రిన్సిపల్ పి.సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. బూసరాజుపల్లిలో ఏపీ గిరిజన గురుకుల బాలికల కళాశాల, కేఆర్‌పురంలో గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఆత్మగౌరవ దీక్ష ప్రదర్శన చేశారు.

విద్యార్థుల సేవాభావం అభినందనీయం

తాటియాకులగూడెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: విద్యార్థుల సేవాభావం అభినందనీయమని జడ్పీటీసీ సభ్యుడు బాసిన రాజబాబు అన్నారు. జీలుగుమిల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవా శిబిరాన్ని గురువారం తాటియాకులగూడెంలో ఆయన ప్రారంభించారు. విద్యార్థులు గ్రామంలో చెత్తాచెదారం తొలగించి స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.సుధాకర్, సర్పంచి వనమా రమణ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డీఈ ప్రసన్నకుమార్, పంచాయతీ కార్యదర్శి దేవప్రియుడు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై చెన్నారావు

దర్భగూడెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ పేరుతో కోడి పందేలు నిర్వహించడం చట్టవిరుద్ధమని జీలుగుమిల్లి ఎస్సై పలగాని చెన్నారావు హెచ్చరించారు. దర్భగూడెంలో గురువారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండలంలో కోడిపందేలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. పండుగ రోజుల్లో గ్రామాల్లో ఆటల పోటీలు, మహిళలకు ముగ్గుల పోటీలు, కుర్చీలాట వంటివి ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీడీవో విప్పర్తి అన్నపాలీన, తహశీల్దార్ ఎం.రాజేశ్వరరావు, ఏఎస్సై పాపయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బంధంచర్ల (టి.నరసాపురం), న్యూస్‌టుడే: కోడిపందేలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని తహశీల్దార్ ఎన్.నాగరాజు, ఎస్సై వి.రాంబాబు హెచ్చరించారు. బంధంచర్లలో కోడిపందేల నిర్వహణపై అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో భాగంగా కోడిపందేలు నిర్వహించే, ఆడేవారిపై చర్యలు చేపడతామని తెలిపారు. సర్పంచి తానింకి కుమారి, ఉపసర్పంచి వాసిరెడ్డి రామ్మోహనరావు పాల్గొన్నారు.

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలో కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహశీల్దారు పి. రవికుమార్ హెచ్చరించారు. మండల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో కోడి పందేలు నిర్వహించేందుకు పందేల రాయుళ్లు చర్యలు ప్రారంభిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు పందేలు, జూదం ఆడటానికి అనుమతులు లేవని చెప్పారు.

జనమైత్రి సదస్సులతో అవగాహన


కుక్కునూరు సీఐ చిరంజీవి

కుక్కునూరు, న్యూస్‌టుడే: సంప్రదాయం ముసుగులో కోడిపందేలు జరగకుండా నియంత్రించేందుకు జనమైత్రి సదస్సులు నిర్వహిస్తున్నట్లు కుక్కునూరు సీఐ చిరంజీవి తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహిస్తారని, తనతో పాటు ఎస్సై, తహశీల్దార్లు పాల్గొంటారని చెప్పారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని పందేల నిర్వహణకు పెద్దఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. కోడిపందేలు, పేకాట వంటి జూదాలు జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో వీలులేదని అన్నారు. పోలీసు హెచ్చరికలను పాటించని వారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: దిప్పకాయలపాడులోని రాజు చెరువులో ఇసుకను తవ్వుతుండగా మట్టి మీద పడి గాయపడ్డ వ్యక్తి మరణించినట్లు ఎస్సై సూర్యభగవాన్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... అంకాలగూడెం గ్రామానికి చెందిన పలివెల రాంబాబు బుధవారం పని నిమిత్తం వెళ్లి చెరువులో మట్టి అడుగున ఉన్న ఇసుకను తవ్వుతుండగా పైన ఉన్న మట్టి పెళ్లలు విరిగిపడి తీవ్రగాయాలు పాలయ్యాడు. అతనిని మొదట కొయ్యలగూడెం ఆసుపత్రికి అనంతరం విజయవాడకు తరలించారు. అక్కడ బుధవారం రాత్రి రాంబాబు మరణించాడని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

సినిమా

పోలవరం

గంగాభవాని	ఎంసీఏ

కొయ్యలగూడెం

మహాలక్ష్మి	ఎంసీఏ
శ్రీ రామదుర్గ	ఒక్కక్షణం
దుర్గామహాల్	ఒక్కక్షణం

చింతలపూడి

శ్రీరత్న	ఎంసీఏ
శ్రీరత్నమినీ	హలో
శ్రీ శారద	ఒక్కక్షణం
శ్రీ గౌరీ	2 కంట్రీస్

జంగారెడ్డిగూడెం

లక్ష్మీ	హలో
సౌభాగ్య	జ్యా మంబి 3డి
సౌభాగ్య మినీ	2 కంట్రీస్
శ్రీరాజరాజేశ్వరి	ఎంసీఏ
శ్రీపద్మ	ఒక్కక్షణం

పోలవరం


బోడిగూడెంలో రంగవల్లులను తీర్చిదిద్దుతున్న బాలికలు

అభివృద్ధే తెదేపా ప్రభుత్వ ధ్యేయం

ములగలంపల్లి, స్వర్ణవారిగూడెం, దర్భగూడెం (జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: అభివృద్ధే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు అన్నారు. ములగలంపల్లిలో రూ.20 లక్షలతో స్త్రీశక్తి భవనం, రూ.6.50 లక్షలతో దోబీఘాటు నిర్మాణాలకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం స్వర్ణవారిగూడెంలో తహశీల్దార్ రాజశేఖరరావు, దర్భగూడెంలో ఎంపీడీవో అన్నపాలీన అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో తెదేపా పారదర్శకమైన పాలన సాగిస్తుందని అన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బాసిన రాజబాబు, వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్‌కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం, జిల్లా పార్టీ సభ్యుడు బాలరాజు, సర్పంచులు ఎస్.సుబ్బారావు, ఎం.శ్రీనుకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.శేషమ్మ, సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఆర్డీవో మోహన్‌కుమార్, ప్రత్యేక అధికారి షాజానాయక్ పాల్గొన్నారు.

❖ దర్భగూడెంలో శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు సమక్షంలో ఎంపీడీవో అన్నపాలీనపై ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు నిరసన తెలియజేశారు. జడ్పీటీసీ సభ్యుడు బాసిన రాజబాబు, వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్‌కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం ఎంపీడీవో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. జన్మభూమి సభల ఆహ్వానం కూడా తమకు పంపలేదని అన్నారు. అనంతరం వారంతా సభను బహిష్కరించి వెళ్లిపోయారు. కాగా ఎంపీడీవో అన్నపాలీన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు, మండల పార్టీ నాయకులకు కార్యాలయ అధికారులతో సమాచారం అందించామని తెలిపారు.

అచ్చియ్యపాలెం, నిమ్మలగూడెం (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మోహన్‌కుమార్ కోరారు. నిమ్మలగూడెంలో నిర్వహించిన గ్రామసభలో 59 మంది విద్యార్థులకు రూ.70,800 ఉపకార వేతనాలు, ఇద్దరికి చంద్రన్న బీమా పథకం మంజూరు పత్రాలను ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి మోహనరావు, తెదేపా మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, సర్పంచి కుర్ల మాధవి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు. అచ్చియ్యపాలెం గ్రామసభలో 81 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులు, 11 మందికి చంద్రన్న బీమా మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఎంపీడీవో ప్రసాద్, సర్పంచి కుంజా గౌరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రవ్వా రామలక్ష్మి, వెలుగు మండల ఏపీఎం ఎ.రామారావు పాల్గొన్నారు.

చేగొండపల్లి, కొరుటూరు (పోలవరం), న్యూస్‌టుడే: కొత్తచేగొండపల్లి పునరావాస కాలనీలో తహశీల్దారు సీహెచ్ రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. గ్రామసభను బహిష్కరించాలని నిర్వాసితులు భావించారు. తహశీల్దారు వారికి నచ్చజెప్పడంతో వారు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పునరావాస ప్యాకేజీ విషయంలో జరిగిన అన్యాయాలను వివరిస్తూ 90 మంది దరఖాస్తులు అందజేసినట్లు తహశీల్దారు చెప్పారు. సర్పంచి మడకం పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

❖ కొరుటూరులో పునరావాస ప్యాకేజీ విషయంలో అధికారులు తమకు అన్యాయం చేశారని, కనీసం రహదారుల మరమ్మతులు చేయడం లేదని గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎస్టీల్లో బోయ, వాల్మీకులను చేర్చడాన్ని నిరసిస్తూ ఎంపీడీవో ఎస్.నిర్మలాజ్యోతికి వినతిపత్రం అందజేశారు. సర్పంచి శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

బోడిగూడెం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఏఎంసీ ఛైర్మన్ పారేపల్లి రామారావు పేర్కొన్నారు. బోడిగూడెంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినపర్తి చందనతో కలిసి కొత్త పింఛన్లదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలో కొత్తగా 42 రేషన్ కార్డులు, 40 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తహశీల్దారు ఎ.కృష్ణజ్యోతి తెలిపారు. పావుగంటలో పాసు పుస్తకం కార్యక్రమం కింద 10 మందికి పాసుపుస్తకాలను అందజేశారు. సర్పంచి శుక్లబోయిన వెంకటసత్యనారాయణ, ఉప సర్పంచి గర్రే వీరభద్రం, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా రవి, ఏకుల గడ్డియ్య తదితరులు పాల్గొన్నారు.

కేతవరం, బంధంచర్ల (టి.నరసాపురం), న్యూస్‌టుడే: మండలంలో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి అన్నారు. కేతవరం, బంధంచర్లలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం గురువారం జరిగింది. ఇటీవల సుమారు 300 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ భూములను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు మాట్లాడుతూ జన్మభూమిలో ప్రజల నుంచి వచ్చిన వినతులను రెండు నెలల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపాధి కూలీలకు గునపాలు అందించారు. ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, తహశీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.

నేడు శాసనసభ్యుడి పర్యటన

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల, పోలవరం పంచాయతీ కార్యాలయాల వద్ద శుక్రవారం జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు పాల్గొంటారని తెదేపా మండల అధ్యక్షుడు పాపోలు గణపతిరత్తయ్య తెలిపారు.

కన్నాపురం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: అచ్యుతాపురం, కన్నాపురంలో జన్మభూమి గ్రామసభలు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం.రాజు తెలిపారు. ఉదయం పది గంటలకు అచ్యుతాపురంలో ఎంపీడీవో, కన్నాపురంలో తహశీల్దారు ఆధ్వర్యంలో సభలు జరుగుతాయని చెప్పారు.


ఎంపీడీవోపై నిరసన తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

బోడిగూడెం (కొయ్యలగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతిని పురస్కరించుకుని బాలబాలికలకు ముగ్గుల పోటీలతో పాటు కర్ర బిళ్ల, ఖోఖో, కబడ్డీ వంటి పోటీలను ఏర్పాటు చేస్తున్నారు. బోడిగూడెంలో జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు రంగవల్లుల పోటీలో గురువారం ఉత్సాహంగా పాల్గొన్నారు. సీహెచ్.దుర్గాప్రసన్న, డి.అనూష, ఎ.గాయత్రి, కె.వెంకటలక్ష్మి విజేతలుగా నిలిచారని ప్రధానోపాధ్యాయుడు మడిచర్ల శ్రీనివాస్ తెలిపారు.

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరుపై అవగాహన ప్రదర్శన కొయ్యలగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం చేశారు. ప్రదర్శనను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎస్కే ఆలీముద్దీన్ ప్రారంభించారు. జన్మభూమి సమన్వయకర్త ఎన్.శ్రీహరికృష్ణ, గ్రంథపాలకులు కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. బయ్యనగూడెంలోని మండల పరిషత్తు ప్రాథమిక (ప్రత్యేక) పాఠశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణేశ్వరరావు, మంగతాయారు, రమణ, సాయిసుధ పాల్గొన్నారు.

గవరవరం (కొయ్యలగూడెం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ పేర్కొన్నారు. దిప్పకాయలపాడులో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఎంసీ అధ్యక్షులు పారేపల్లి రామారావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఎంపీపీ అయినపర్తి చందనతో కలిసి కొత్త రేషన్ కార్డులను, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. సర్పంచి గొడ్డాటి రాణి, ఉప సర్పంచి యనమదల ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు చవల శేషారత్నం, ఎంపీడీవో ఎం.రాజు పాల్గొన్నారు.

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఉప్పేరులో జన్మభూమి గ్రామసభ అనంతరం ఆత్మగౌరవ దీక్ష పేరుతో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. విచిత్రం ఏమిటంటే మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయనీ, బిల్లులు రాలేదని ఓ వైపు లబ్ధిదారులు గ్రామసభల్లో గగ్గోలు పెడుతున్నా, వాటిని పెడచెవిన పెట్టి యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో దుర్గాప్రసాద్, వైద్యాధికారి సత్యం, వెలుగు ఏపీఎం విల్సన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పేరులో చెంబుకు శవయాత్ర జరుపుతున్న అధికారులు, స్థానికులు


పి.జయశ్రీ, జీలుగుమిల్లి


మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న పోశమ్మ

ఉత్తమ ఉపాధ్యాయినికి పురస్కారం

వేలేరుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని భూదేవిపేట కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు వి.పోశమ్మ సావిత్రిబాయి పూలే అవార్డును అందుకున్నారు. బుధవారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పోశమ్మకు రూ.5 వేలు నగదుతో పాటు ట్యాబ్, జ్ఞాపిక అందజేసి శాలువాతో సత్కరించినట్లు పాఠశాల నిర్వహణాధికారిణి అరుణజ్యోతి గురువారం తెలిపారు. పోశమ్మను ఉపాధ్యాయులు అభినందించారు.

పుట్టిన గడ్డకు సహాయం చేయాలి

ఎల్ఎన్‌డీపేట (పోలవరం), న్యూస్‌టుడే: ఆసుపత్రుల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తే రోగులకు ఉపశమనం కలుగుతుందని ప్రవాసాంధ్రుడు, ఎల్ఎన్‌డీపేటకు బొమ్మా కృష్ణమూర్తి అన్నారు. ఎల్ఎన్‌డీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాటేందుకు పలు రకాల పండ్లు, పూల మొక్కలను వైద్యాధికారి బి.రవితేజకు గురువారం అందజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహాయం అందజేస్తానన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొమ్మా బాపిరాజు, ఆరోగ్య విస్తరణాధికారి ఎల్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


మొక్కలు అందజేస్తున్న ప్రవాసాంధ్రుడు కృష్ణమూర్తి

పురుగు మందులను తక్కువగా వాడాలి

వెంకటాపురం (టి.నరసాపురం), న్యూస్‌టుడే: పొగాకు సాగులో పురుగు మందులను తక్కువగా వాడాలని జంగారెడ్డిగూడెం పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి ఆర్.రమేష్ సూచించారు. వెంకటాపురంలో పొగాకు సాగులో మెలకువలు గురించి గురువారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. పొగాకుపై పురుగు మందుల అవశేషాలు తెలుసుకోవటానికి యంత్రం అందుబాటులోకి రానుందని చెప్పారు. దీని వల్ల ఏ తెగులుకు, ఏఏ పురుగులకు ఏ మందులు ఎంత మోతాదులో రైతులు వినియోగించారో తెలుస్తుందని అన్నారు. ఐటీసీ మేనేజర్ ప్రశాంత్‌జోషి మాట్లాడుతూ క్యూరింగ్, గ్రేడింగ్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో జీపీఐ ప్రతినిధి గౌరీశంకర్, పీఎస్ఎస్ ప్రతినిధి నాగేంద్ర, రైతు సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి రమేష్

సంక్రాంతి సంబరాలపై సమావేశం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం గ్రామదేవత శ్రీ చింతాలమ్మవారి ఆలయం వద్ద గ్రామస్థులు గురువారం సమావేశమై సంక్రాంతి సంబరాల విషయంపై చర్చించారు. విరాళాలతో సంబరాలు నిర్వహించాలని, హుండీ ఆదాయాన్ని వినియోగించకూడదని నిర్ణయించారు. ఆలయ వస్తువులు ఉన్న గది తాళాలు కేవలం కమిటీ వద్దే ఉండాలని, ఇతరుల వద్ద ఎందుకు ఉంచుతున్నారని కొందరు నాయకులు ప్రశ్నించారు. వస్తువులు అన్నీ ఉన్నాయో లేదో చూద్దామని, ఆ గది తలుపులు తెరవాలని కొందరు పట్టుపట్టారు. సంక్రాంతి వెళ్లిన తర్వాత చూద్దామని కొందరు నాయకులు నచ్చజెప్పారు.

రక్తదానం

పెంటపాడు, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం కలగంపూడికి చెందిన పి.చల్లాలమ్మ కాలికి దెబ్బ తగలడంతో శస్త్రచికిత్స చేయడానికి 'ఒ' పాజిటివ్ గ్రూపు రక్తం అవసరం కాగా.. కోరుమిల్లి యువసేవ సంఘ కార్యదర్శి ముప్పిడి శ్రీనును సంప్రదించారు. సంఘ సభ్యుడు చిలకా రవికుమార్ గురువారం తణుకు బుద్ధాల నరసింహమూర్తి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు.


తాడేపల్లిగూడెం

పురపాలక సహాయ కమిషనర్ సస్పెన్షన్

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం సహాయ కమిషనర్ సంగీతరావును సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ కార్యదర్శి కరికాల వలవన్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. సంగీతరావు కృష్ణాజిల్లా పెడన పురపాలకంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అనధికార లే అవుట్లను అనుమతించటంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు.

ఈనాడు.. మిత్రోడు

కస్పాపెంటపాడు, పరిమెళ్ల (పెంటపాడు), న్యూస్‌టుడే:



సమస్య: కస్పాపెంటపాడు తాగునీటి చెరువులో గుర్రపుడెక్క, తూడు అలుముకుని నీరు కలుషితమవుతోంది.

- రాజు, కస్పాపెంటపాడు

సమాధానం: చెరువులో తూడును వెంటనే తొలగిస్తాం. **- బుజ్జమ్మ, గ్రామకార్యదర్శి, కస్పాపెంటపాడు**



సమస్య: పరిమెళ్లలో పాత తంతి తపాలా కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఏర్పాటుచేసిన సింగిల్ ఫేజ్ పరివర్తకం ఫ్యూజ్‌కు రక్షణ పెట్టె లేకపోవడంతో చిన్నపిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.

- సత్యనారాయణ, పరిమెళ్ల

సమాధానం: వెంటనే రక్షణబాక్సును ఏర్పాటుచేస్తాం.

- చిట్టిబాబు, విద్యుత్తు ఏఈ

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

తాడేపల్లిగూడెం పట్టణం	85019 82978
నందిబొమ్మ కూడలి	95531 61261
తాడేపల్లిగూడెం గ్రామీణ	90109 63543
పెంటపాడు	94924 38522

లోటు బడ్జెట్‌లోనూ ప్రజాసంక్షేమానికే ప్రాధాన్యం

జడ్పీ అధ్యక్షుడు బాపిరాజు

జగన్నాథపురం, దండగర్ర, మెట్టఉప్పరగూడెం, ఆరుళ్ల (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. మండలంలోని జగన్నాథపురం, దండగర్ర, ఆరుళ్ల, మెట్టఉప్పరగూడెం గ్రామాల్లో గురువారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచులు ముత్యాల సత్యనారాయణ, టీవీ.రమణ, గూడవల్లి కనకదుర్గ, కామంచి అబ్బులు అధ్యక్షతన నిర్వహించారు. జగన్నాథపురం సభకు హాజరైన బాపిరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెంబుకు స్వస్తి పలికి ఇంటివద్ద నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్డిని వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా బహిరంగ మలవిసర్జనకు పాల్పడితే రూ.500 జరిమానా విధించాలని, చెప్పినవారికి రూ.250 ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజానీకం కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. గ్రామం నుంచి సింగవరం వెళ్లేందుకు వీలుగా ఎర్రకాలువపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ గన్నమని దొరబాబు మాట్లాడుతూ అవినీతి రహిత పాలనను అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో నిర్మించిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని, చెత్తను సేకరించే ట్రాక్టర్‌ను బాపిరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల



పడమరవిప్పర్రులో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు



చెంబును చూపిస్తూ మాట్లాడుతున్న జడ్పీ అధ్యక్షుడు బాపిరాజు

ప్రత్యేక అధికారి వెంకటరమణ, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయకర్త విజయలక్ష్మి, ఎంపీడీవో రామాంజనేయశర్మ, తహశీల్దార్ పాశం నాగమణి, ఈఓపీఆర్డీ కె.వెంకట్రావు, ఎంఈవో వి.హనుమ, ఎంపీటీసీ సభ్యులు కర్రి భార్గవి, యాదాల కృష్ణవేణి, సొసైటీ అధ్యక్షులు పి.వీరభద్రరావు, ఎన్.వెంకటరత్నం పాల్గొన్నారు.

అలంపురం, ప్రత్తిపాడు, రాచర్ల (పెంటపాడు), న్యూస్‌టుడే: జిల్లాలో పేదలందరికీ 2019 నాటికి ప్రభుత్వం గృహ సౌకర్యం కల్పిస్తుందని జడ్పీ అధ్యక్షుడు ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. అలంపురం, ప్రత్తిపాడు, రాచర్ల గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు సభలకు సర్పంచులు నాతి జ్యోతి, వీర్ల వెంకట పద్మావతి, లొడ్డి లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి సభలు ఆయుధంగా పనిచేస్తాయన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్నబీమా, విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులు పంపిణీ చేశారు. రాచర్లలో ఎన్‌సీసీ అధికారి జె.విశ్వనాథ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లు స్వచ్ఛభారత్‌పై అవగాహన ప్రదర్శన చేశారు. జన్మభూమి సభల సందర్భంగా పలు పాఠశాలల్లో ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సభ్యుడు కిలపర్తి వెంకట్రావు, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, తెదేపా మండల అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, గూడెం తాలూకా రైస్‌మిల్లర్ల సంఘ అధ్యక్షుడు వీర్ల కృష్ణ, పార్టీ నాయకులు పసల అచ్యుతం, సంపత్‌రావు కృష్ణారావు, దాసరి కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలందరికీ చేరాలని, సమస్యలను సత్వరం పరిష్కరించాలనే ఉద్దేశంతో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 11, 12, 13, 14, 15 వార్డుల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు, రేషన్ కార్డులు.. ఇతర పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పట్టణంలో ప్రజల సౌకర్యం పలు అభివృద్ధి క్యార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలపై ప్రజలు జన్మభూమి సభలో దరఖాస్తులు అందజేస్తున్నారని, వీటిని సత్వరమే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిల్లాడి ప్రసాద్, మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు నేదూరి గంగాధరరావు, శ్రీరాముల విజయలక్ష్మి, చుక్కా కన్నమనాయుడు, డి.కృష్ణ, కిల్లాడి గంగాభవాని, సహాయ కమిషనర్ సంగీతరావు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న పురపాలక అధ్యక్షుడు తదితరులు

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. డీఎస్ చెరువు వద్ద సత్యసాయి సేవామందిరంలో విష్ణు దంత వైద్యశాల భీమవరం సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో 50 మందికి దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక కన్వీనర్ ప్రవా శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్వరరావు, ప్రసాద్, ముత్యాలరావు, త్రినాథరావు, వై.శ్రీను పాల్గొన్నారు. ప్రతి శనివారం విష్ణు కళాశాల వాహనంలో రోగులను ఉచితంగా తీసుకెళ్లి చికిత్స అందిస్తామని వైద్యులు కృష్ణమోహనరెడ్డి తెలిపారు.

మహాపాదయాత్రకు తరలిరండి

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 7, 8, 9 తేదీల్లో పోలవరం ప్రాజెక్టుకు మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. స్థానిక గాంధీ మండపంలో కాంగ్రెస్ అనుబంధ సంఘాల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుర్గారామచంద్రరావు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి జాతీయ ప్రాజెక్టు పోలవరం పట్ల అనుసరిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపర్తి కోదండరాం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖండవల్లి చంద్రరావు, నాయకులు కాకర్ల నాగరాజేష్, బాలాజీ, శ్రీనివాస్, వెజ్జు సత్యనారాయణ, సువ్వాడ అప్పారావు, ఆకుల పవన్ కృష్ణ పాల్గొన్నారు.



గోడపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

దమ్ము ట్రాక్టర్ స్వాధీనం

చినతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గూడెం మండలం మాధవరంలో ఎటువంటి పట్టీలులేకుండా ఆర్అండ్‌బీ రహదారిపై రాకపోకలు సాగిస్తూ రహదారిని ధ్వంసం చేస్తున్న దమ్ము ట్రాక్టర్‌ను సర్పంచి కవులూరి పరిమళ ఆధ్వర్యంలో స్థానికులు పట్టుకుని రెవెన్యూ అధికారులకు గురువారం అప్పగించారు. వారు ఆర్అండ్‌బీ ఏఈ ఎన్వీ సత్యనారాయణకు స్వాధీనపరిచారు. దమ్ము ట్రాక్టర్‌కు ఎటువంటి పట్టీలు వేయకుండా ఎవరైనా రహదారులపై ప్రయాణం సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సత్యనారాయణ హెచ్చరించారు.



పట్టీలు లేని దమ్ము ట్రాక్టర్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

చినతాడేపల్లి (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: కార్యకర్తలు, నాయకులకు తెదేపా కొండంత అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని చినతాడేపల్లి గ్రామానికి చెందిన వీర్ల నాగరాజు, నందమూరి వెంకట కృష్ణ ఇటీవల శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. నాగరాజుకు రూ.20 వేలు, వెంకట కృష్ణకు రూ.15 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు వచ్చాయి. వీటిని మాజీ ఎంపీపీ, గ్రామ సర్పంచి చిటికెన శ్రీనివాసరావు, ఉపసర్పంచి అత్తంటి తాతయ్య బాధితులకు గురువారం పంపిణీ చేశారు.

'మంత్రిపై విచారణ చేపట్టాలి'

రామారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: రాష్ట్ర దేవాదాయ శాఖలో చెప్పలేనంత అవినీతి జరుగుతోందని మాజీ శాసనసభ్యుడు కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళహస్తీశ్వరుడి ఆలయ భూముల విషయంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే దేవాదాయ శాఖ మంత్రిపై విచారణ చేపట్టాలన్నారు. మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన గజల్ శ్రీనివాస్‌ను మంత్రి మాణిక్యాలరావు వెనకేసికొచ్చి స్త్రీలను కించపరిచారన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.నాగు, సాంబయ్య, నిమ్మల నాని, చిటికెన ప్రసాద్, చింతకాయల సత్యనారాయణ, గొర్రెల శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సత్యనారాయణ

కుక్కల బండి వస్తోంది..!

రామారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: పట్టణంలోని పలు వీధుల్లో గ్రామ సింహాలు స్వైరవిహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పలుమార్లు 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన పురపాలక అధికారులు సుమారు 50 కుక్కలను పట్టుకుని వ్యానులో తరలించారు. ఇంకా ఎక్కడైన కుక్కలు ఉన్నాయని సమాచారమిస్తే వాటిని కూడా పట్టుకుంటామని తెలిపారు.



కుక్కలను తరలిస్తున్న దృశ్యం

సినిమా

తాడేపల్లిగూడెం

వెంకట్రామ	ఎంసీఏ
శేషమహల్	ఒక్క క్షణం
రంగమహల్	2 కంట్రీస్
చలపతి	అమెజాన్ అడ్వెంచర్స్
శ్రీపద్మజ	ఇది మా ప్రేమ కథ
లక్ష్మీనారాయణ సినీమేక్స్	హలో
లక్ష్మీనారాయణ స్క్రీన్-2	ఇన్‌సూడియస్

గణపవరం

మహాలక్ష్మి	ఎంసీఏ
కుమారి	ఒక్క క్షణం

తాడేపల్లిగూడెం

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడు తుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



కె.సునీత, కె.సుమలత, తాడేపల్లిగూడెం



సౌజన్యారెడ్డి, పెంటపాడు



ప్రియాంక, ప్రత్తిపాడు, పెంటపాడు మండలం



పి.టి. బేబిరాణి, తాడేపల్లిగూడెం

జి.ఉమ, పాతూరు, తాడేపల్లిగూడెం



చెరకు తోట.. లాభాల పూదోట

✷ విభిన్న పద్ధతులతో అధిక దిగుబడి ✷ సాగులో పూర్వవైభవం తెస్తున్న కడకట్ల రైతు

తాడేపల్లిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

చెరకు వాణిజ్య పంట.. దీన్ని సాగు చేస్తే కాసుల వర్షం కురిపిస్తుందనేది రైతన్నల ధీమా. ఇదంతా గతం. పెట్టుబడులు రెట్టింపవ్వడం, కూలీల కొరత తదితర కారణాలతో రైతులు దీన్ని సాగు చేసేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా సాగు ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో దిగుబడి సాధించి సమయాన్ని ఆదా చేసుకుంటూ ముందుకు సాగుతున్నారో రైతు. మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయనే తాడేపల్లిగూడెం పట్టణంలోని కడకట్లకు చెందిన పూరేటి శివకృష్ణకుమార్.



ట్రాలీ ట్రాక్టర్ నుంచి చెరకు ముక్కలను లారీలోకి నింపుతున్న దృశ్యం

శివకృష్ణకుమార్ తనకున్న 15 ఎకరాల పొలంలో 309 (ఎర్ర విత్తనం) రకం చెరకును సాగు చేశారు. సాధారణంగా రైతులు ఎవరైనా పొలంలో సాళ్ల మధ్య వెడల్పు అడుగులోపు ఉండేలా చెరకు పంటను విత్తుతారు. ఇందుకు నాలుగు టన్నుల వరకు చెరకు విత్తనం అవసరం. దీనికిభిన్నంగా శివకృష్ణకుమార్ నాలుగున్నర అడుగుల వెడల్పులో చెరకు విత్తారు. ఇందుకు 2 టన్నుల విత్తనమే వినియోగించి కొంత వరకు ఖర్చులు తగ్గించుకున్నారు. దీనివల్ల గాలి, వెలుతురు బాగా తగలడంతో ఎక్కువ పిలకలను తొడిగి చెరకు గెడలు ఏపుగా పెరిగాయి. ఎకరాకు రూ.70 వేలు వరకు వెచ్చించారు. ఎకరాకు 46 టన్నుల వరకు దిగుబడి వస్తోంది.

క్రషింగే కీలకం

ప్రస్తుతం పంట అందుబాటులోకి రావటంతో చెరకు నరికే యంత్రంతో క్రషింగ్ చేయిస్తున్నారు. గంటల వ్యవధిలో కర్మాగారానికి తరలిస్తుండటంతో బరువులో ఎటువంటి తేడా ఉండదు. ఇందుకు యంత్రం దగ్గర మూడు ఇన్‌పిల్లర్స్ (ట్రాలీ ట్రాక్టర్లు)ను సిద్ధంగా ఉంచుతున్నారు. అవి యంత్రం క్రషింగ్ చేసిన ముక్కలను ఎప్పటికప్పుడు తీసుకెళ్లి 17 టన్నులు పట్టే లారీల్లో నింపుతున్నాయి. ఇలా రోజుకు యంత్రం వంద టన్నుల చొప్పున రెండెకరాలను క్రషింగ్ చేస్తోంది. ఎకరా పంట క్రషింగ్‌కు రూ.32,200 వరకు ఖర్చు అవుతోంది. ప్రస్తుతం టన్ను ధర రూ.3,200 వరకూ పలుకుతోంది. ఖర్చులు మినహాయించగా.. ఎకరాకు రూ.46 వేలు అన్నదాతకు మిగులుతోంది.



చెరకును క్రషింగ్ చేస్తున్న యంత్రం

యంత్రంతో లాభదాయకమే



చెరకును యంత్రంతో క్రషింగ్ చేయించడం వల్ల రైతుకు శ్రమ, కూలీల కొరత ఉండదు. సొమ్ములు కూడా ఆదా అవుతాయి. యంత్రం చిన్న చిన్న ముక్కలుగా క్రషింగ్ చేసి గంటల వ్యవధిలోనే చక్కెర కర్మాగారానికి తరలించడం వల్ల బరువులో మార్పు ఉండదు. రోజుకు రెండెకరాలను క్రషింగ్ చేయటం వల్ల రైతుకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. మిగిలిన రైతులు కూడా ఇదే విధానాన్ని పాటిస్తే చెరకు పంట లాభధాయికంగా మారుతుంది.

- పూరేటి శివకృష్ణకుమార్, రైతు



దివ్యాంగులకు కేకును తినిపిస్తున్న ఛైర్మన్

అంధుల జీవితాల్లో వెలుగు

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు లూయి బ్రెయిలీ కృషి మరవలేనిదని పురపాలక అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సుబ్బారావుపేటలో గల దివ్యాంగుల పాఠశాలలో బ్రెయిలీ జయింతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బొలిశెట్టి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేకు కోసి దివ్యాంగులకు పంచారు. కార్యక్రమంలో పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ బ్రహ్మాజీ, కౌన్సిలర్ గురుజు సూరిబాబు, బడుగు వెంకటేశ్వరరావు, మంగరాజు, మదాసు ఇందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకను అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

సురక్షిత సమాజ నిర్మాణానికి కృషి

పాతూరు (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: స్వచ్ఛమైన, సురక్షితమైన ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. గురువారం పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన సమాజం కోసం బహిరంగ మలవిసర్జన చేయకుండా ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పట్టణంలో రూ.50 కోట్ల ప్రభుత్వ నిధులతో ప్రధాన రహదారులు నిర్మించి దుమ్ములేని గూడెంగా మార్చామన్నారు. జువ్వలపాలెంలో పైవంతెన నిర్మించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. పట్టణంలో ఇప్పటివరకు 160 మందికి చంద్రన్న బీమా ద్వారా లబ్ధి లభించిందన్నారు. పట్టణంలో ఉన్నతమైన వైద్యం కోసం ట్రామాకేర్ కేంద్రం ఏర్పాటుకు త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ బ్రహ్మాజీ, 12వ వార్డు కౌన్సిలర్ శ్రీరాముల విజయలక్ష్మి, పురపాలక మాజీ అధ్యక్షుడు ఈతకోట తాతాజీ, తెదేపా పట్టణ అధ్యక్షుడు తాటికాయల వీరన్న, భాజపా నాయకులు నరిశే సోమేశ్వరరావు, యెగ్గిన నాగబాబు, పట్టణ సీఐ మూర్తి పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం



వెంకట సాయి దుర్గావంశీ

ప్రత్తిపాడు (పెంటపాడు), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన బొర్రా వెంకటసాయి దుర్గావంశీ ఈనెల ఒకటో తేదీ సాయంత్రం నుంచి కనబడటం లేదని అతని తండ్రి బుల్లేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశామని ఎస్సై వి. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయన కథనం మేరకు. . వంశీ విజిట్ కళాశాలలో పాలిటెక్నిక్ ఈఈఈ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. డిసెంబర్ 31 రాత్రి వంశీ ఆలస్యంగా ఇంటికి రావడంతో తండ్రి బుల్లేష్ గౌడ్ మందలించడంతో ఒకటోతేదీ సాయంత్రం నాలుగింటి వరకు ఇంట్లోనే ఉన్న వంశీ అనంతరం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇంటి వద్ద అతని ఆచూకీ కోసం కుటుంబసభ్యులు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో పెంటపాడు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు.

14 నుంచి ఉప్పరగూడెంలో చెడుగుడు పోటీలు

మెట్టఉప్పరగూడెం (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: గూడెం మండలం ఉప్పరగూడెంలో స్థానిక అంబేడ్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14, 15, 16 తేదీల్లో జిల్లాస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించనున్నారు. విజేతలకు వరుస నగదు బహుమతులుగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ. 6 వేలు, రూ.4 వేలు చొప్పున అందజేస్తామని నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల జట్లు పేర్లు నమోదు చేసుకోవాలని.. ప్రతీ జట్టుకు భోజన వసతి కల్పిస్తామన్నారు. ఇతర వివరాల కోసం చరవాణి నంబర్లు 84649 18742, 83285 34215ను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

కొండయ్య చెరువు (తాడేపల్లిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని కోడే వెంకట్రావు పురపాలకోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొన్నారు. రంగురంగుల రంగవల్లులు వేసేందుకు విద్యార్థినులు పోటీపడ్డారు. ఉత్తమ ముగ్గు వేసిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మం, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతకాయల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ముగ్గు వేస్తున్న విద్యార్థులు

పార్టీ శ్రేణులు తరలిరావాలి

సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం గ్రామీణ), న్యూస్‌టుడే: పంచాయతీ రాజ్, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్‌బాబు శుక్రవారం పాలకొల్లులో నిర్వహించే జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి 16వ నంబరు జాతీయ రహదారి మార్గంలో వెళ్తూ పెంటపాడు మండలం అలంపురం వద్ద కొంతసేపు కార్యకర్తలతో మాట్లాడతారని ఎంపీపీ గన్నమని దొరబాబు గురువారం తెలిపారు. లోకేష్ బాబుకు ఘనంగా స్వాగతం తెలిపేందుకు నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, పార్టీశ్రేణులు ఉదయం 10 గంటలకు అలంపురం తరలిరావాలని కోరారు.

తణుకు

నేడు జన్మభూమి గ్రామ సభలు

ఇరగవరం, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 5న తూర్పువిప్పర్రు, కత్తవపాడు, కంతేరు, ఇరగవరం గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి గురువారం చెప్పారు. ఇరగవరం, తూర్పువిప్పర్రు గ్రామ సభలకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ హాజరవుతారని వివరించారు.

నేడు 104 వైద్య సేవలు అందే ప్రాంతాలు

నరేంద్ర కూడలి (తణుకు), న్యూస్‌టుడే: తణుకు క్లస్టర్ పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో శుక్రవారం చంద్రన్న సంచార వైద్య (104) సేవలు అందించనున్నట్లు కొవ్వూరు డివిజన్ ఉప వైద్య అధికారిణి డాక్టర్ పి.శైలజ తెలిపారు. ఉదయం పెనుమంట్ర మండలం జుత్తిగ, మధ్యాహ్నం నత్తారామేశ్వరం గ్రామాల్లో వైద్య సేవలు అందజేస్తారని వెల్లడించారు.

తణుకు పాతూరు, న్యూస్‌టుడే:



సమస్య: తణుకు మండలం దువ్వ గ్రామంలో జాతీయ రహదారి విభాగి నిపై చెత్త వేస్తుండటంతో అసౌకర్యంగా ఉంటోందని స్థానికుడు కె.నవీన్ తెలిపారు. చెత్త వేయకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారి: నిబంధనల ప్రకారం రహదారి విభాగినిపై చెత్త వేయకూడదు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.

-కె.సుజాత, గ్రామ కార్యదర్శి, దువ్వ



సమస్య: స్థానిక ఎస్సీబీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సెలవు రోజుల్లో ఆకతాయిలు ఆవరణలోకి ప్రవేశించి.. లోపల ఉండే సామగ్రిని పాడుచేస్తున్నారని స్థానికుడు ఎస్.సుధీర్ తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారి: సెలవు రోజుల్లో కళాశాల గేట్లకు తాళాలు వేస్తున్నాం. అయినా కొంతమంది గేట్లు ఎక్కిమరీ లోపలికి ప్రవేశించి.. సామగ్రిని పాడుచేస్తున్నారు. ఇక నుంచి ఇలాంటివి జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటాం.

-బి.రామలక్ష్మి, ప్రిన్సిపల్, ఎస్సీబీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, తణుకు



సమస్య: తణుకు మండలం మండపాక గ్రామం నుంచి వేల్పూరు, గుమ్మంపాడు, రేలంగి వైపు వెళ్లే మార్గంలో కాలువపై ఉన్న వంతెనకు రెయిలింగ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రయాణికుడు ఎం.మదన్ తెలిపారు. రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరారు.

అధికారి: రెయిలింగ్ లేని వంతెనను పరిశీలిస్తాం. ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. -బి.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ, తణుకు



సమస్య: తణుకు పట్టణంలోని శివాలయం వంతెన దిగువన ఉన్న ఓ వీధిలో మురుగు కాలువ పూడికకు గురవడంతో నీరు ముందుకు కదలడం లేదని స్థానికుడు ఎన్.రామారావు తెలిపారు. దోమలు వ్యాప్తిచెందుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారి: మురుగు కాలువలో పూడిక తొలగించేందుకు సిబ్బందిని పంపుతాం. -జి.సాంబశివరావు, పురపాలక కమిషనర్, తణుకు

స్వచ్ఛభారత్‌కు సహకరించాలి

తణుకు, న్యూస్‌టుడే: బహిరంగ మలవిసర్జనను నిర్మూలించి.. స్వచ్ఛభారత్‌కు సహకరించాలని వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఆ కళాశాల నుంచి నరేంద్ర కూడలి వరకు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి.. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.ఆదిశేషు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కె.ఇల్లిందలపర్రు (ఇరగవరం), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ మండలం లోని కె.ఇల్లిందలపర్రులో గురువారం ఆత్మగౌరవ దీక్ష నిర్వహించారు. అందరూ మరుగుదొడ్లు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాల పై ప్రజలను చైతన్యపరుస్తూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి రెడ్డి వరలక్ష్మి, కార్యదర్శి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపారావు పాల్గొన్నారు.



ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

మెరుగైన సేవలు అందించాలి

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని గురువారం పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న మాతాశిశు సంరక్షణ విభాగాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆవరణ మరింత శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ వి.అరుణ, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వజావత్ ఖాన్‌రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



రేలంగిలో సత్య సాయిబాబాను ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా బాబావారి ఊరేగింపు

ఇరగవరం, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా జయంతి సందర్భంగా రేలంగిలో సత్యసాయి సేవాసమాజం ఆధ్వర్యంలో గ్రామంలో సాయిబాబా ఊరేగింపు గురువారం నిర్వహించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో సాయి సమాజం భక్తులు పాల్గొన్నారు..

ఘనంగా అన్న సమారాధన

తణుకు, న్యూస్‌టుడే: ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తోట సూర్యనారాయణ, ఆలయ ఛైర్మన్ గరగ రాంబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పోలవరం మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: పోలవరం మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 7, 8, 9 తేదీల్లో ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అధ్యక్షతన పాదయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొక్కా భాస్కరరావు, దిర్శిపో రామకృష్ణ, చేశెట్టి నాని, పంపన సుబ్బారావు, కడలి రామారావు, నక్కా దశరథుడు, సవిరిగాని బోసు, ఆకుల సాయి తదితరులు పాల్గొన్నారు.



గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

షాదీఖానా పనులను వేగవంతం చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: షాదీఖానా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు అధికారులను ఆదేశించారు. అదనపు భవన నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించి అధికారులు, సంబంధిత గుత్తేదారుడికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.సాంబశివరావు, ఏఈ ఈశ్వర్‌రెడ్డి, జహంగీర్‌బాషా, కౌన్సిలర్లు తణుకు రేవతి, ఉండ్రాజవరపు హేమలత తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల నిర్వాహకులపై సమాచారం ఇవ్వాలి



ఇరగవరం: సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ మమ్మీ

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించే వ్యక్తులపై సమాచారం అందించాలని ఇరగవరం తహశీల్దార్ జి.మమ్మీ కోరారు. పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ, మండల పరిషత్తు అధికారులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. చట్టవిరుద్ధంగా ఎవరైనా కోడి పందేలు నిర్వహించడం, ప్రోత్సహించడం చేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. గుండాట, పేకాట జూదాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గ్రామాల్లో రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ సుబ్బారావు, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి, ఉప తహశీల్దార్ కేవీఎస్ఆర్ శాస్త్రి, ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు, ఇరగవరం ఎస్సై జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోడిపందేలు నిర్వహించవచ్చనే సమాచారమున్న తూర్పువిప్పర్రు, కంతేరు, కొత్తపాడు, అయినపర్రు, కె.ఇల్లిందలపర్రు, సూరంపూడి ప్రాంతాల్లో అధికారుల బృందం పర్యటించి.. స్థలాల యాజమానులకు చట్టాలపై అవగాహన కల్పించారు.

అత్తిలి, న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అత్తిలి ఎస్సై వీఎస్ వీరభద్రరావు హెచ్చరించారు. ఈమేరకు స్థానిక బస్టాండు కూడలిలో ఫ్లెక్సీని ఏర్పాటు చేసి.. మాట్లాడారు. యువత జూదాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్సై డి.ఆదినారాయణ హెచ్చరించారు. ఈమేరకు పట్టణంలో గురువారం బ్యానర్లు ఏర్పాటు చేశారు. పేకాట, గుండాట, అశ్లీల నృత్యాలు వంటివి ఏర్పాట్లు చేస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ముందస్తు చర్యగా 15 మంది ని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎస్సై బిన్ని రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పట్టణ ఎస్సై ఆదినారాయణ

వైకాపా ఆధ్వర్యంలో రచ్చబండ, పల్లెనిద్ర

శివపురం(అత్తిలి), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వైకాపా ఆధ్వర్యంలో గ్రామాల్లో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. గురువారం అత్తిలి మండలం శివపురంలో నిర్వహించిన రచ్చ బండలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

దువ్వ(తణుకు పాతూరు), న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వ గ్రామంలోని మూడో నెంబరు ప్రాథమిక పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని జడ్పీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బులిదొరరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కట్టా సూర్యారావు పాల్గొన్నారు.

సినిమా

తణుకు

వెంకటేశ్వర	హలో
శ్రీచిత్ర	జుమంజీ
నరేంద్ర	అమెజాన్ ఎడ్వెంచర్
మినీ నరేంద్ర	మోహినిపిశాచి-2
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	రాజాదిగ్రేట్
ప్రత్యూష డిజిటల్	శ్రీ చెంచులక్ష్మి బాలాజీ స్టూడియో
లక్ష్మి	ఒక్క క్షణం
లక్ష్మి మినీ	టూ కంట్రీ

అత్తిలి

వెంకట్రామ	ఎంసీఏ
కనకదుర్గ	ఒక్క క్షణం

మీకు వాట్సాప్ ఉందా.. స్పందించండి

దిగువ నంబర్లకు పంపొచ్చు..

తణుకు
96667 62400
99480 12094

అత్తిలి
99592 60206

ఇరగవరం
94937 09678

తణుకు

స్వార్థానికి పరిమితులుండవు కానీ అధికారినికి అవధులుంటాయి.
-హాన్స్ జెమార్గెంటో

నేడు దంత శిబిరం

ఇరగవరం కాలనీ (తణుకు), న్యూస్‌టుడే: యోగా, ధ్యాన మండలి ఆధ్వర్యంలో విష్ణు డెంటల్ కళాశాల సౌజన్యంతో ఈనెల 5న పురపాలక సంఘ పరిధి ఎనిమిదో వార్డు కొండాలమ్మ ఆలయం వద్ద ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ధ్యాన మండలి కార్యదర్శి పెన్మత్స సుబ్బరాజు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే శిబిరాన్ని అందరు వినియోగించుకోవాలన్నారు.

తెదేపా పాలనలోనే గ్రామాల అభివృద్ధి : జడ్పీ చైర్మన్

దువ్వ, తేతలి(తణుకు పాతూరు), న్యూస్‌టుడే: తెదేపా పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. తణుకు మండలం దువ్వలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విభజనతో నష్టపోయిన ఈ రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రచ్చబండ పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గత మూడేళ్లలో రూ.300 కోట్లతో ప్రతీ ఇంటికీ శౌచాలయాలను కట్టించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని వెల్లడించారు. సీలేరు నుంచి జలాలు తీసుకువచ్చి.. రబీకి నీరందిస్తున్నట్లు తెలిపారు. దువ్వ, తేతలి గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో జరిగిందని వెల్లడించారు. నియోజకవర్గంలోని ఇతర గ్రామాల కంటే దువ్వ గ్రామానికి ఎక్కువగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తేతలిలో అనేక కార్యక్రమాలు చేశామన్నారు. అనంతరం అర్హులకు రేషన్ కార్డులు అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి, తణుకు, ఇరగవరం జడ్పీటీసీ సభ్యులు ఆత్మకూరి బులిదొరరాజు, చుక్కా సాయిబాబా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వల్లూరి రామ్మోహన్, కట్టా సూర్యారావు, సర్పంచులు కోట నాగేశ్వరరావు, ధనాల లక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కర్రి గణపతి పాల్గొన్నారు.



సీసీ రహదారి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్ బాపిరాజు, ఎమ్మెల్యే ఆరిమిల్లి తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. జన్మభూమి-మాఊరులో భాగంగా పురపాలక సంఘ పరిధి 9 నుంచి 12 వార్డుల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ నాలుగు వార్డుల్లో రూ.5కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వీటితో పాటు రూ.3 కోట్ల విలువైన పింఛన్లు, ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్, డ్వాక్రా రుణాలు వంటి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. అనంరతం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు డాక్టర్ దొమ్మేటి వెంకటసుధాకర్, నాయుడు లావణ్య, తామరాపు రమణమ్మ, బట్టవిల్లి లక్ష్మి, నోడల్ అధికారి ఎం.పార్థసారథి, ఏఎంసీ ఛైర్మన్ తోట సూర్యనారాయణ, తెదేపా పట్టణ అధ్యక్షుడు కలగర వెంకటకృష్ణ, తాతపూడి మారుతీరావు, కమిషనర్ సాంబశివరావు పాల్గొన్నారు.



ఎస్సీఐఎం ప్రభుత్వ కళాశాల విద్యార్థినుల ప్రదర్శన

పలు కళాశాలల్లో..

తణుకు పాతూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్కేఎస్డీ మహిళా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పట్టణంలోని 7, 8, 9 వార్డుల్లో బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలపై ప్రదర్శన నిర్వహించి, అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ మల్లిన రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఊట గోవిందరాజు, డి.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. ☛ ఎస్సీఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలపై ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, చిత్రలేఖనం, పెయింటింగ్, ఖోఖో, రంగోలి, కేశాలంకరణ, మెహందీ అంశాలలో పోటీలు నిర్వహించారు. శ్రీరామా చంద్రమిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా నేర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.రామలక్ష్మి, జి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ☛ స్థానిక ఎస్ఎన్‌వీటీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బహిరంగ మలవిసర్జన నిర్మూలించాలంటూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎస్‌బీబీ.లక్ష్మీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

దంతుపల్లి, ఈడూరు(అత్తిలి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి- మా ఊరు అని అత్తిలి ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఈడూరు, దంతుపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో సీసీ రహదార్లు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. చంద్రన్న బీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాలకు ఆయా గ్రామ సర్పంచులు అల్లూరి సత్యనారాయణరాజు, కడలి పార్వతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న కానుక, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు వెలగల వెంకటలక్ష్మి, సుబ్బారావు, పోలిశెట్టి చంటి, దాసం బాబ్జి, నల్లూరి చిన్ని, దారాబత్తు కొండ తెదేపా నాయకులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న దువ్వ గ్రామస్థులు

సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలి

తణుకు, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక భవన నిర్మాణ సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న సంక్షేమ చట్టాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. అనంతరం సంఘ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు గండి రామకృష్ణ, నాయకులు కొమ్మన శ్రీనివాసరావు, వెన్నా నాగేశ్వరరావు, నాగిరెడ్డి గోవిందరాజులు, ఇంటి వీరన్న, పంపన సత్యనారాయణ, బొలాడ నాగరాజు, సర్వవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భీమారావు

మహిళా విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే కృషి

కొమరవరం(తణుకు పాతూరు), న్యూస్‌టుడే: మహిళా విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే విశేష కృషిచేశారని జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బులిదొరరాజు పేర్కొన్నారు. యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో తణుకు మండలం కొమరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సావిత్రి బాయ్ పూలే జయంతి వారోత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఎస్.జయప్రభను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో సబ్బితి నరసింహమూర్తి, దువ్వ గ్రామ సర్పంచి ధనాల లక్ష్మి, టీజే జయకుమార్, కె.మాధవి, వి.నిర్మల, మాలతి, బి.రవిప్రసాద్, ఎం.దేవాదత్తం పాల్గొన్నారు.



వై.సుజిత, తణుకు



ఆకేటి మానస, తణుకు



జి.మాధవి, తణుకు



సిరిలత, సజ్జాపురం



జ్యోతి లోకేశ్వరి, తణుకు

ఇద్దరి బైండోవర్

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: సంక్రాంతి నేపథ్యంలో కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూదాలు నిర్వహించకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పాలకోడేరు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనేపథ్యంలో విస్సాకోడేరు గ్రామానికి చెందిన ఇద్దరిని గురువారం బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.

గ్యాస్ సమాచారం



కుముదవల్లి, వేండ్ర, వేండ్రఅగ్రహారం, కొండేపూడి (పాలకోడేరు),న్యూస్‌టుడే: కుముదవల్లి, పాలకోడేరు, వేండ్ర, వేండ్రఅగ్రహారం, కొండేపూడి గ్రామాల్లో ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ ఇవ్వనున్నారు. ముందస్తుగా నమోదు చేసుకున్నవారికి సిలిండర్లు ఇస్తారు.

రంగవల్లులకు.. ఆహ్వానము

ముగ్గులు... మహిళల సృజనకు వేదికలు. ధనుర్మాసం వచ్చిందంటే చాలు ఇంటి ముంగిట వేసే రంగవల్లుల్లో ప్రావీణ్యాన్ని చూపించాలని ప్రతీ ఒక్కరు ఆరాటపడుతుంటారు. అలా మీరు వేసిన ముగ్గును ముద్రణలో చూడాలని అనుకుంటున్నారా..! ఆ అవకాశం మీకు 'ఈనాడు' కల్పిస్తోంది. చేయాల్సిందల్లా.. ఇంటి ఆవరణలో మీరు వేసిన ముగ్గుతోపాటు ఫొటో దిగి.. మీ పేరు, ఊరు, మండలం జతపరిచి వాట్సాప్‌లో కింది ఇచ్చిన నంబరుకు పంపించడమే. ఫొటో ప్రచురణ తుది నిర్ణయం నిర్వాహకులదే.

వాట్సాప్ నంబరు

96186 78906



జె.నిరంజని, ఎస్.వరలక్ష్మి ఆకివీడు మండలం

ఆత్మ గౌరవం.. జరిమానాల పర్వం!

* గ్రామాల్లో ఆగని బహిరంగ మల, మూత్ర విసర్జన
* పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాని వ్యక్తిగత మరుగుదొడ్లు
* ఇదీ ఉండి నియోజకవర్గంలో పరిస్థితి

ఉండి, న్యూస్‌టుడే:

పెదపుల్లేరులో బహిరంగ మల, మూత్ర విసర్జన నిర్మూలనను గ్రామంలో ఏర్పాటు చేసిన కమిటీ పర్యవేక్షిస్తోంది. మూడు నెలల వ్యవధిలో సుమారు 25 మందిని గుర్తించి.. కౌన్సెలింగ్ చేశారు. మరో ఏడుగురికి రూ.500 చొప్పున జరిమానా విధించారు. ఈపరిణామాలతో కొంత వరకు సత్ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం నిఘా కమిటీ ప్రతినిధులు రహదారుల వెంబడి కాపలా కాస్తూనే ఉన్నారు.

నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగినట్లు గతేడాది అధికారికంగా ప్రకటించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ మండలాలను ఎంపిక చేసి, అవార్డులు కూడా అందజేశారు. అయితే బహిరంగ మల విసర్జనను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఇంకా అన్నీ చోట్ల ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. స్వచ్ఛ పశ్చిమగోదావరి పేరిట గత డిసెంబర్ 28 నుంచి ఈనెల 26 వరకు ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రా మిషన్ శ్రీకారం చుట్టింది. ఈనెల రెండు నుంచి జరుగుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఈ అంశంపైనే ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఉప్పులూరులో గురువారం జరిగిన సభలోనూ నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ ఇదే అంశంపై ప్రస్తావించారు. మార్చి నాటికి బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రాను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉండి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 78,128 కుటుంబాల్లో 2,74,175 మంది ప్రజలు నివశిస్తున్నారు. గత రెండేళ్ల కాలంలో 20వేల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. మిగిలిన కుటుంబాలకు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కొత్తగా వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఏర్పాటు చేయాల్సి ఉంటుందనేది వారు ఇచ్చే వివరణ. కాగా కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లలో సుమారు 25 శాతం నేటికీ వినియోగంలోకి రాలేదనేది అనధికార సమాచారం. ఇందుకు కొన్నింటి నిర్మాణాలు వివిధ స్థాయిలో ఉండటం ఒక కారణమైతే .. పుల్లలు, పిడకలు తదితర సామగ్రి నిల్వ కోసం మరికొన్నింటిని వినియోగిస్తుండటం మరో అంశంగా ఉంది. నిరక్షరాస్యుల్లో కొందరు మరుగుదొడ్ల వినియోగానికి ఆసక్తి చూపకపోవటంతో కొన్నిచోట్ల బహిరంగ మల, మూత్ర విసర్జన ఆగటం లేదు. ఈనేపథ్యంలో ఆత్మగౌరవ దీక్ష పేరిట గ్రామాల్లో ప్రదర్శనలు, గోడ, కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే సమయంలో పట్టుబడిన వ్యక్తికి రూ.500 చొప్పున జరిమానా విధిస్తామనే హెచ్చరిక బోర్డులు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నారు.



వాండ్రంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక ఫ్లెక్సీ



బహిరంగ మలమూత్ర విసర్జనతో వచ్చే అనారోగ్య సమస్యలు సూచిస్తూ ఉణుదుర్రు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బ్యానర్

ప్రజల్లో అవగాహన

మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. నూరుశాతం నిర్మాణాలు పూర్తయ్యాయి. చాలా కాలం నుంచి నలుగుతున్న సమస్య కావడంతో ఇప్పటికే కొంతమార్పు తీసుకొచ్చాం. సంపూర్ణ ఫలితం తీసుకొచ్చేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలి.

-బీవీగిరి, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ, భీమవరం

27 నుంచి పెదపుల్లేరు సత్తెమ్మ జాతర మహోత్సవాలు

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: పెదపుల్లేరులోని సత్తెమ్మ అమ్మవారి 53వ జాతర మహోత్సవాలు ఈనెల 27 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆయన మాట్లాడారు. ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకూ జరుగుతాయని చెప్పారు.



అమ్మవారి జాతర గోడ పత్రం

నవరత్నాలతో రాష్ట్రాభివృద్ధి

ఆనందపురం (కాళ్ల), న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్ ప్రకటించిన నవరత్నాలతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందనుందని వైకాపా ఉండి నియోజకవర్గ కన్వీనరు పీవీఎల్ నరసింహరాజు అన్నారు. మండలంలోని ఆనందపురంలో ఆపార్టీ ఆధ్వర్యంలో నవరత్నాలు, రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ తెదేపా పాలనలో రాష్ట్రంలో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో ఆకలి బాధలు ఉండవన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనరు వీరరాఘవులు, గులిపల్లి అచ్చారావు, కొలుకులూరి సుబ్బరాజు పాల్గొన్నారు.



ఆనందపురంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న నరసింహరాజు

అక్రమ నిర్మాణాల పరిశీలన

ఆకివీడు, న్యూస్‌టుడే: కొల్లేరు ఐదో కాంటూరు అభయారణ్యం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అందిన ఫిర్యాదు మేరకు వన్యప్రాణి విభాగం అధికారులు ఆకివీడు సిద్ధాపురం రోడ్డులోని కాంటూరు ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌ఓ పి.సత్యనారాయణ మాట్లాడుతూ సిద్ధాపురం వంతెన సమీపంలో ఐస్ పరిశ్రమ విస్తరణలో భాగంగా కాంటూరులో నిర్మాణాలు చేపడుతున్నట్లు ఏలూరు ఎఫ్‌డీవోకు ఫిర్యాదు అందిందన్నారు. ఆయన ఆదేశం మేరకు పరిశీలనకు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే జిరాయితీ భూములకు సంబంధించి వాటి యజమానుల వద్ద ఉన్న పత్రాలను పరిశీలించామన్నారు. జియో ట్యాగింగ్ ద్వారా కాంటూరు పరిధిని పరిశీలించి.. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు. ఎఫ్ఎస్ఓ శ్రీనివాసబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



కాంటూరు పరిధిలో నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎఫ్ఆర్‌ఓ సత్యనారాయణ, సిబ్బంది

ఘనంగా యూత్ క్రిస్మస్ వేడుకలు

చినకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: చినకాపవరంలోని ఆర్‌సీఎం చర్చిలో బాలఏసు యూత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి యూత్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గులు, ఆటలు, పాటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు బాల, బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేక పార్థనలు చేసి వాక్యసందేశం వినిపించారు. ప్రేమవిందును ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వరకు కొనసాగిన వేడుకల్లో తెదేపా సీనియర్ నాయకుడు మరివాడ వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు నాతిరెడ్డి ఆదిలక్ష్మి, అంబటి రమేష్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వడ్డి రాజ్యలక్ష్మి, మరివాడ శ్రీనివాసరావు, నాతిరెడ్డి అన్నవరం, జవ్వాది నాగరాజు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాలికల నృత్య ప్రదర్శన

స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడును బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచి గొంట్లా గణపతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని.. చెంబుకు స్వస్థిపలకాలని కోరుతూ గ్రామంలో విద్యార్థులు గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఎన్.ఠాగూర్, కొండలు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ మండల అధ్యక్షుడిగా పేతురు

ఆకివీడు, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిషియన్ కౌన్సిల్(ఏఐసీసీ) మండల అధ్యక్షుడిగా డి.పేతురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాదివాడ బెయేర్షెబా క్రీస్తు ప్రార్థనా మందిరంలో గురువారం నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఏఐసీసీ ఏపీ వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పాస్టర్ ఎం.డేవిడ్ లివింగ్‌స్టన్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా రెవరెండ్ కె.ఏసురత్నం, ఉపాధ్యక్షుడిగా బి.ఏబేలు, కార్యదర్శి కె.జేమ్స్, కోశాధికారి డేని, కార్యదర్శి కె.ప్రేమ్‌కుమార్‌తో పాటు నలుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆకివీడు

విజయ	ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)
విజయమినీ	హలో!
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	మిస్టర్ కార్తీక్

భీమవరం

విజయలక్ష్మి	ఆక్సిజన్
మహాలక్ష్మి	జుమాంజీ
పద్మాలయఎ/సి	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
శ్రీపద్మాలయమినీ	హలో
కిషోర్	ఒక్క క్షణం
కిషోర్‌మినీ	టైగర్ జిందాహై
అన్నపూర్ణ	2 కంట్రీస్

అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

ఉండి, న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో కోడిపందేలు, పేకాట, గుండాట, మద్యం అక్రమ విక్రయాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ వై. దుర్గాకిశోర్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా జూదాలు జరుగుతుంటే సమాచారాన్ని సంబంధిత గ్రామ సర్పంచి, అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు.

ఉండి

వేలకొద్ది నీతులు బోధించే బదులు ఒక్క మంచి పని చేసి చూపించడంమేలు
- గాంధీజీ



నిబంధనలు అతిక్రమించి..

ఫోకస్

ప్రమాదాన్ని ఆహ్వానించి!



మినీ లారీ ట్రక్కులో కూలీలు



గడ్డిపై కూర్చొని ప్రయాణం

ఆకివీడు, న్యూస్‌టుడే: నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా కొందరికి కనువిప్పు కలగడం లేదు. ప్రయాణించే వారికి గాల్లో తేలినట్టున్నా.. చూసే వారికి మాత్రం గుండె జారిన్నట్టనిపిస్తోంది. ఆకివీడు జాతీయ రహదారిపై నిత్యం ఈ తరహా ప్రయాణాలు జరుగుతూనే ఉన్నాయి. నిబంధనలు అతిక్రమించి వాహనచోదకులు ఇలా లారీ క్యాబిన్ పైన, కూలింగ్ ట్రేలపై, ట్రక్కులో ఇలా ఎక్కడబడితే అక్కడ ప్రయాణికులను కూర్చోబెట్టుకుని అతివేగంగా వెళుతున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఏదైనా జరిగాక విచారించడం కన్నా ముందస్తు చర్యలు తీసుకుంటే మేలని పలువురు పేర్కొంటున్నారు.



లారీపై గాఢ నిద్రలో కార్మికులు



ట్రక్కు క్యాబిన్‌పై ప్రమాదకరంగా ఇలా..

చంద్రన్న కానుకల పంపిణీ



లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేస్తున్న డీసీ ఛైర్మన్ ఏడుకొండలు

పెదకాపవరం (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని అన్నీ గ్రామాల్లో సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ కొనసాగుతోంది. పెదకాపవరంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు పాల్గొని లబ్ధిదారులకు సరకులు అందజేశారు. అలాగే పెదకాపవరం, చినకాపవరం, గుమ్ములూరు, అప్పారావుపేట, తరటావ, కోళ్లపర్రు తదితర గ్రామాల్లో కానుకల పంపిణీ తీరును తహశీల్దారు నాగార్జునరెడ్డి పరిశీలించారు. లంబాడి ఆంజనేయులు, జడ్డు శ్రీనివాసరావు, మురళి తదితరులున్నారు.

ఆర్థిక సాయం అందజేత

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడపకు చెందిన ఎం. వెంకటదుర్గాప్రసాద్ 2015లో విశాఖపట్నం బీచ్‌లో స్నానం చేస్తుండగా కెరటాలు బలంగా తాకడంతో మెడనరాలు దెబ్బతిని అనారోగ్యానికి గురయ్యాడు. అనంతరం మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న జనసేన సేవాదళ్ జిల్లా ఇన్‌ఛార్జి మారిశెట్టి పవన్‌బాలాజీ ఆధ్వర్యంలో బాధితుడి కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సాయం గురువారం అందజేశారు. కార్యక్రమంలో జనసేన మహిళా నాయకురాలు గవర లక్ష్మి, సేవాదళ్ సభ్యులు జిమ్ అనిల్, జక్క నరేష్, నాని, దిలీప్, గోవింద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి జరిగే గ్రామాలు

మోగల్లు, గరగపర్రు (పాలకోడేరు), న్యూస్‌టుడే: మోగల్లు, గరగపర్రు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి. వెంకటరత్నం తెలిపారు.

ఆనందపురం, ఎల్.ఎన్.పురం (కాళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని ఆనందపురం గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు 'జన్మభూమి-మా ఊరు' సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎల్. ఎన్. పురం గ్రామంలో నిర్వహిస్తామని వెల్లడించారు.

బ్రెయిలీ జయంతి వేడుకలు



బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది

కోపల్లె (కాళ్ల), న్యూస్‌టుడే: బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని కోపల్లె మండల పరిషత్తు పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రాజేంద్రబాబు, ఉపాధ్యాయుడు వెంకినాయుడు, ఫిజియోథెరపిస్టు టి. బాలశ్రీనివాస్, ఐఈఆర్టీలు శ్రీనివాస్, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు



పాందువ్వలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ పాందువ్వ శ్రీను, ఎమ్మెల్యే శివరామరాజు

పాందువ్వ (ఉండి), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణరాజు (పాందువ్వ శ్రీను) అన్నారు. పాందువ్వలో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో రెండో రక్షిత నీటి పథకం, ఎస్సీకాలనీతో పాటు మిగిలిన చోట్ల సీసీ రహదారుల నిర్మాణం పూర్తిచేయగలిగితే నూరుశాతం మౌలిక వసతుల కల్పన జరిగినట్లేనని చెప్పారు. ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి అజీజ్, ఎంపీపీ దలియా లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కరిమెరక వెంకటసత్యతులసీ, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ నాగరాజు, సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఉప్పులూరు (ఉండి), న్యూస్‌టుడే: ఆత్మగౌరవం నిలబెట్టుకునేందుకు ప్రతీఒక్కరు కృషిచేయాలని జన్మభూమి మాఊరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉప్పులూరులో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ఎమ్మెల్యే శివరామరాజుతో కలిసి పాల్గొని మాట్లాడారు. బహిరంగ మలమూత్ర విసర్జనతో కలిగే నష్టాలను వివరించారు. సర్పంచి జయతిరుమల ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆక్వా సాగుతో పంటకాలువల నీరు కాలుష్యం బారినపడి వరి సాగు చేయలేకపోతున్నామని, జన్మభూమి కమిటీల పెత్తనంతో సంక్షేమ పథకాల కేటాయింపులో న్యాయం జరగడంలేదని కొందరు ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు. ఈ సమయంలో కొంతసేపు ఘర్షణ జరిగింది. రాజకీయాలకు ఇది వేదిక కాదని, అభివృద్ధికి కలిసి రావాలని ఎమ్మెల్యే శివరామరాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆత్మగౌరవ దీక్ష ప్రదర్శన నిర్వహించారు.



ఉపకార వేతనాల చెక్కును అందజేస్తున్న నాయకులు

కోరుకొల్లు, మైప (పాలకోడేరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇంకా 50లక్షల మంది మరుగుదొడ్లు ఉపయోగించాల్సి ఉందని ఏపీ సర్వశిక్షా అభియాన్ డైరెక్టర్ శ్రీనివాసు చెప్పారు. పాలకోడేరు మండలం మైప, కోరుకొల్లు గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాలుగు లక్షల మంది విద్యార్థులను 67వేల గ్రూపులుగా విభజించి, బహిరంగ మలవిసర్జన వల్ల తలెత్తే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అన్నీ జిల్లాల కన్నా పశ్చిమలోనే ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారన్నారు. అనంతరం మైపలో నిర్వహించిన చెంబుకు శవయాత్రలో శ్రీనివాసు, ఎమ్మెల్యే శివరామరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, సర్పంచులు గాదిరాజు అన్నపూర్ణ, ఎస్. సావిత్రి, ఉపసర్పంచి గాదిరాజు శ్రీనివాసరాజు, ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

బొండాడ, బొండాడపేట (కాళ్ల), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించేందుకు జన్మభూమి కార్యక్రమం దోహదపడుతోందని శాసనసభ్యుడు శివరామరాజు పేర్కొన్నారు. మండలంలోని బొండాడ, బొండాడపేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో చేపట్టబోయే సంక్షేమ పథకాలను ఆయా గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, జడ్పీటీసీ సభ్యురాలు బర్రె శ్రీవెంకటరమణ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు పాల్గొన్నారు.

తరటావ, కోళ్లపర్రు (ఆకివీడు గ్రామీణ), న్యూస్‌టుడే: ప్రధాన, అంతర్గత రహదారులు, తాగునీరు, విద్యుత్తు, ఇళ్లస్థలాల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని తరటావ, కోళ్లపర్రు పంచాయతీ కార్యాలయాల వద్ద గురువారం నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' గ్రామ సభల్లో ఆయా గ్రామ ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. విద్యార్థులకు ఉపకారవేతనాలు, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరావు (రత్నం), ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్, డీసీ ఛైర్మన్ తోట ఏడుకొండలు, జడ్పీటీసీ సభ్యురాలు మన్నె లలితాదేవి, ఎంపీపీ నౌకట్ల రామారావు, మర్రివాడ వెంకట్రావు, సర్పంచులు డేగల రామోహన్‌రావు, ఎం. ప్రభాకర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు చీర్ల వెంకటేశ్వరావు, ఎం. నాగేశ్వరావు, గొడవర్తి సుబ్బారావు, కేశిరెడ్డి వెంకటేశ్వరావు అధికారులు పాల్గొన్నారు.

